**జాతకాలు - జీవితాలు**

## గురుగ్రహ అనుకూలత

క్రిష్ణాపురం అనే గ్రామం ఒక మహాపట్టణానికి చాలా దగ్గరగా ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. క్రిష్ణాపురం గ్రామంలో నరసింహులు, సీతారావమ్మ అనే వృద్ధదంపతులు ఉన్నారు. తరతరాలుగా వస్తున్నటువంటి భూమిని సాగుచేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. పొలాలు మంచి పొలాలు కావడంతో ఆర్థికంగా అంతోఇంతో వెనుకోసకోవడమే కానీ ఆర్థికంగా నష్టపోయింది లేదు. ఉన్న ఇద్దరు ఆడపిల్లలకు పెళ్ళి చేశాడు. కొడుకు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు, అతనికి ఇంకా పెళ్ళికాలేదు. ఇదిలా ఉండగా ఒకరోజు పిడుగులాంటి వార్త రాష్ట్రమంతా గుప్పుమంది. కేంద్రప్రభుత్వానికి చెందినటువంటి ఒక పెద్దసంస్థ ఆ మహాపట్టణానికి రాబోతుందని, టైర్ల ఫ్యాక్టరీ కూడా అక్కడికి రాబోతుందని తెలిసింది. ఇక మంత్రులు, ముఖ్యమంత్రులు రావడం శంఖుస్థాపన కార్యక్రమాలు చేయడం, పేపర్లలో, మీడియాలో ఆ పట్టణం గురించి గొప్పగా చెప్పడం, ప్రచారం చేయడం, అసలు ప్రపంచపటంలోనే ఇదికూడా ఒక గొప్ప పట్టణమని, ఇలాంటి ఉద్యోగాలనిచ్చేటువంటి ఫ్యాక్టరీలు రావడం, స్వాగతించవలసిన విషయమని కనీసం ఎంత తక్కువగా అనుకున్నా రెండు లక్షల ఉద్యోగాల వాటికి వస్తాయని, పరోక్షంగా మరొక లక్షమంది బ్రతుకుతారని, ఆసియా ఖండంలోనే ఇది మొదటిస్థానంలోనే నిలిచే పట్టణమని వార్తలు పుంఖాలుపుంఖాలుగా రావడం, చుట్టుప్రక్కల గ్రామాలకు విపరీతంగా గిరాకీ ఏర్పడడం, రియల్ ఎస్టేట్ అన్ని హద్దులని దాటి పైకి వెళ్ళిపోవడం, అంతకుముందు పదిలక్షలు ఉన్న ఎకరం, ఐదుకోట్ల వరకు పోవడం. ఐదుకోట్లు పెట్టి కొందామనుకున్నా అక్కడ కూడా పోటీ ఏర్పడడం, జరుగుతుంది. అందరూ రియల్ ఎస్టేట్ ఫేవర్‌లో ఉన్నారు. అదే గ్రామంలో రామక్రిష్ణయ్య, ఆయన భార్య కృష్ణకుమారి దైవాన్ని నమ్ముకుని కాలాన్ని వెళ్ళదీస్తున్నారు. పిల్లలకు పెళ్ళిళ్ళు చేశారు, బాధ్యతలు తీరిపోయాయి. క్రిష్ణా, రామ అనుకుంటూ ఉన్న రెండెకరాల పొలాన్ని సాగు చేసుకుంటూ, సంతృప్తిగా ఉన్నారు. రామక్రిష్ణయ్య, ఆయన భార్య పేరుమీద పిల్లలు విదేశాలు వెళ్ళి సంపాదించిన ధనాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేశారు. ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ సొమ్ము సుమారుగా నాలుగు కోట్లు ఉంటుంది. రామక్రిష్ణయ్య, ఆయన భార్య కృష్ణకుమారి పేరుమీద డిపాజిట్లు ఉన్నాయి. రామక్రిష్ణయ్య కెనడాలో ఉన్న పిల్లలతో మాట్లాడాడు. ఇక్కడ రియల్ ఎస్టేట్ గురించి, పొలాల ధర గురించి, ఇక్కడి పరిస్థితుల గురించి వివరంగా చెప్పాడు. ఈ నాలుగు కోట్లు ఎఫ్.డి.లో నుండి తీసేసి, ఒక ఎకరం పొలం కొందామని రామక్రిష్ణయ్య అనకున్నాడు, అదే విషయం పిల్లలకు చెప్పాడు. వాళ్ళు మేము మరో నాలుగు కోట్లు పంపిస్తాము ఇంకో ఎకరం పొలం కూడా కొనమని తండ్రికి సలహా ఇచ్చాడు. ఉత్సాహంగా రామక్రిష్ణయ్య పొలాలను పరిశీలించాడు, రెండు ఎకరాల పొలాన్ని ఎనిమిది కోట్లకు కొందామని నిశ్చయించుకున్నాడు. దానికి తగినట్లుగానే ఎక్కడ కొనాలో నిర్ణయించుకున్నాడు. ఈ రామక్రిష్ణయ్య ఏ చిన్న పని చేయాలన్నా, పెద్ద పని చేయాలన్నా సిద్ధాంతి గారికి చెప్పనిదే చేయడు. ఇదిలా ఉండగా నరసింహ్మయ్య పద్నాలుగు ఎకరాల భూమిని అమ్మడానికి సిద్ధపడ్డాడు. ఇంట్లో భార్య అమ్మడానికి వీలులేదని అడ్డుపడింది. అలా మూడు రోజులు దివారాత్రులు ఘర్షణపడ్డారు. అమ్మితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి, సినిమా హాలు కట్టుకోవచ్చు, రైస్‌మిల్ కట్టుకోవచ్చని తన మనసులో ఉన్న భావాలను చెప్పాడు. భార్య సీతారావమ్మ బాగా నోరుగల మనిషి. విదేశాలలో ఉన్న కొడుకుతో మాట్లాడి, పొలం అమ్మవద్దని నరసింహ్మయ్యకు పిల్లలతో చెప్పించింది. నువ్వు పొలం అమ్మావంటే నేను బావిలో దూకి చస్తానని గట్టి వార్నింగ్ ఇచ్చింది. నరసింహ్మయ్య ఒకవారం పాటు భార్యను బ్రతిమిలాడుకుని, కాళ్ళుగడ్డాలు పట్టుకుని ఒక్క ఎకరం అమ్మడానికి ఒప్పుకునేలా చేశాడు. పద్నాలుగు ఎకరాల భూమిలో ఒక ఎకరాన్ని నరసింహ్మయ్య అమ్మేశాడు. నాలుగు కోట్లు వచ్చాయి. ఖరీదైన కారు కొన్నాడు, భార్యకు బంగారు ఆభరణాలు చేయించాడు. కోటి రూపాయలు పెట్టి ఇల్లు కట్టలని నిశ్చయించుకున్నాడు. రామక్రిష్ణయ్య సిద్ధాంతిగారిని కలిసి విషయాలన్నీ వివరంగా చెప్పాడు. ఇలా ఉన్న ఎఫ్.డి.లో ఉన్న నాలుగు కోట్లతో, పిల్లలు పంపించే నాలుగుకోట్లతో రెండు ఎకరాలు కొనుగోలు చేయాలన్న తన నిర్ణయాన్ని సిద్ధాంతిగారికి చెప్పాడు. సిద్ధాంతి గారు అంతా విని, ఈ ఎనిమిది కోట్లతో బంగారం కొనుగోలు చేయి, జీవితంలో బాగుపడ్తావు, మంచిస్థితికి వెళ్తావు, గురుగ్రహం బంగారానికి కారణం. నీకు నడుస్తున్నది గురుమహర్ధశ అందుకని బంగారం కొనుగోలు చేయమని సిద్ధాంతి గారు సలహా ఇచ్చారు. పొలం కొనుగోలు చేయడం వల్ల ఉపయోగం లేదని బంగారానికి భవిష్యత్తు బాగుంది. ఉన్న రెండెకరాలు కూడా అమ్మేసి, బంగారం కొనుగోలు చేయమని గట్టిగానే చెప్పారు. రామక్రిష్ణయ్య భార్యతో సిద్ధాంతిగారు చెప్పిన విషయాన్ని చెప్పాడు. భార్య క్రిష్ణకుమారి సిద్ధాంతిగారు చెప్పినట్లే చేద్దాము, ఆయన మాట కాదని మనం ఇంతవరకు ఏ పనిచేయలేదు, ఆయన దయవల్ల మనం బాగానే ఉన్నాము అని ధైర్యాన్ని, సలహాను ఇచ్చింది భార్య. రామక్రిష్ణయ్య గుండెను దిట్టం చేసుకుని రెండెకరాల పొలాన్ని ఎనిమిది కోట్లకు అమ్మేశాడు. పిల్లలు పంపిన నాలుగు కోట్లతో పొలం అమ్మిని డబ్బు ఎనిమిది కోట్లతో బంగారం కొనుగోలు చేశాడు. వాటిని బ్యాంక్ లాకర్లలో ఉంచాడు. ఇక రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా ఉండడం, రాష్ట్రం మొత్తంలో ఉన్నటువంటి రియల్ ఎస్టేట్ బ్రోకర్స్, క్రిష్ణాపురం పరిసర పల్లెటూరి ప్రాంతాలలో చక్కర్లు కొడుతున్నారు. ఇదిలా ఉండగా ఒకరోజు పొద్దునపూట ఒక పిడుగులాంటి వార్త వచ్చిపడింది. కేంద్రప్రభుత్వ సంస్థ టైర్ల ఫ్యాక్టరీ రెండింటిని ఉత్తరప్రదేశ్‌లో పెట్టాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా అధికారపార్టీ ఓట్లకోసం, నిరుద్యోగులను ఆకర్షించడం కోసం, అక్కడ అధికారం నిలుపుకోవడానికి ఈ రెండు ఫ్యాక్టరీలను మార్చాలని ప్రధానమంత్రి నిర్ణయించారు. దానికి తగినట్లుగా కేంద్రమంత్రి ప్రకటన చేశారు. రాష్ట్రం మొత్తం గగ్గోలు, ప్రతిపక్షాల విమర్శలు, రాస్తారోకోలు, రైలురోకోలు ఇవన్నీ జరిగాయి. అక్కడ ఉన్న భూముల ధర ఎకరం ఐదులక్షలకు పడిపోయింది, ఆ ఒక్క ఎకరం అమ్ముకున్నటువంటి నరసింహ్మయ్య లబోదిబోమని మొత్తుకున్నాడు. భార్య సీతారావమ్మ నోట్ల పచ్చివెలక్కాయ పడింది. నీ వల్ల సర్వనాశనమయ్యామని భార్యను ఇష్టం వచ్చినట్లుగా తిట్టాడు. సీతారావమ్మ కూడా ఏమీ మాట్లాడలేదు. అమెరికాలో ఉన్న పిల్లలు షాకయ్యారు, బుద్ధితక్కువ సలహా ఇచ్చినందుకు. రామక్రిష్ణయ్య కొనుగోలు చేసినటువంటి బంగారం పదిగ్రాములు యాభైవేలకు పెరిగింది. రామక్రిష్ణయ్య పదిగ్రాములు పదిహేను వేలు ఉన్నప్పుడు కొన్నాడు. ఇప్పుడు అది యాభైవేలు అయ్యింది. ఇది తిరుగులేనటువంటి గురుగ్రహ ప్రభావం. అబివృద్ధికి, సువర్ణానికి, జీవితంలో రాణించడానికి, గౌరవానికి, ఆర్థికస్థితి, పరువుప్రతిష్టలకు, ఆచారవ్యవహారాలకు, సాంప్రదాయసనాతన కర్మలకు, గౌరవస్థానానికి ఆర్థికస్థితికి అద్భుతమైనటువంటి ఆలోచనలకు, మేధస్సుకి ఈ మహానుభావుడు దేవతలకు గురువైన బృహస్పతే కారణం. ఏది ఏమైనా సిద్ధాంతి గారి సలహా మరోసారి రామక్రిష్ణయ్యకి, అతని కుటుంబానికి మేలు చేసింది.

కొందరు మనుషులు నోరుజారుతుంటారు, జవాబు ఇచ్చి వారిస్థాయికి మనం పడిపోకూడదు. మౌనమే వారికి చెప్ప దెబ్బ అవుతుంది.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## వాస్తుశాస్త్రం

మానవ జీవితంలో వాస్తుశాస్త్రం ఆచరణీయమైన పరిజ్ఞానంగా కలిసిపోయింది. కృతయుగం నుండి కలియుగం వరకు అన్ని యుగాలలోనూ ఈ శాస్త్రం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కొంతమంది మాత్రమే ఈ వాస్తుశాస్త్రం ప్రయోజనాలను పొందారు. ఇప్పుడు అందరికీ అందుబాటులో వాస్తుశాస్త్రం ఉపయోగపడుతుంది. వాస్తుశాస్త్రం యొక్క ప్రధానమైన ఉద్దేశ్యం సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన జీవనం కొరకు గృహం నిర్మించుకోవడానికి ఈ శాస్త్రం ఉద్దేశింపబడినది. తూర్పుదిక్కున వాస్తు శాస్త్రం ప్రకారం అన్నిరకాలుగా బాగున్నది. వాస్తుదోషం లేని ఇల్లు కట్టుకుంటే అది కొందరికి మాత్రమే కలిసివస్తుంది. ఉత్తర ముఖంగా ఇల్లు కట్టుకుంటే వాస్తుప్రకారం ఏ రకమైనటువంటి లోపం లేకున్నా కొంతమందికి కలిసివస్తుంది, కొంతమందికి కలిసిరాదు. దక్షిణముఖంగా ఇల్లు కట్టుకుంటే కొంతమంది ఇబ్బందిపడతారు, మరికొంతమంది విశేషమైన అష్టైశ్వర్యాలను, అధికారాన్ని, అత్యున్నతమైన విద్యను పేరుప్రతిష్ఠలను సంపాదించుకోగలుగుతారు. అదేవిధంగా పడమటదిక్కున వాస్తుదోషం లేకుండా ఇల్లు కట్టుకుంటే కొంతమందికి బాగా కలిసివస్తుంది. కొంతమంది సర్వం కోల్పోతారు. వాస్తు బాగా ఉన్నటువంటి పరిస్థితిలో కొంతమందికి కలిసిరావడం, కొంతమందికి కలిసిరాకపోవడానికి కారణం ఏమిటి ? వాస్తుప్రకారం కట్టినటువంటి ఇల్లు ఏ దిక్కున ఉన్నా యజమాని జాతకానికి అది సరిపోవాలి. అప్పుడు వాస్తుశాస్త్రం యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యం కార్యరూపం దాలుస్తుంది. ప్రధానంగా ఏ దిక్కున ఇల్లు కట్టుకున్నా, ఏ రకమైనటువంటి వీధిపోట్లు ఉన్నా, ఏ దిక్కులోనైనా హెచ్చుతగ్గులు ఉంటే వాస్తుశాస్త్ర సంబంధమైనటువంటి దుష్ఫలితాలు వర్తించవు. ప్రధానంగా జాతకం బాగుండాలి. ఆ జాతకానికి ఆ ఇంటి వాస్తుకి, దిక్కుకి సరిపోతే అదృష్టవంతమైన రోజులు, అనుకూలమైన రోజులు సంప్రాప్తిస్తాయి. అన్నివిధాలుగా అభివృద్ధి సాధించగలుగుతారు. ఏది ఏమైనా ప్రధానమైన విషయం ఏమిటంటే జాతకానికి, వాస్తుకి పొంతన సరిపోవాలి. గ్రహగతులు, వాస్తు స్థితిగతులు ఒకే నాణానికి ఇరువైపుల వంటివి. వీటిని పరిగణలోకి తీసుకోకుండా చేసే పనులు అంతగా కలిసిరావు. పడమర నైఋతి వీధిపోటు తప్ప మిగిలిన అన్నిరకాల వీధిపోట్లు కలిసివస్తాయి. ఈశాన్యంలో ఈశ్వరుడు ఉంటాడని, ఈశాన్య దిక్కుకి ఈశ్వరుడు అధిపతి అని కొంతమంది చెబుతుంటారు. దిక్పాలకుల్లో ఒక్కడైనటువంటి ఈశాన్యుడు వేరు, పరమేశ్వరుడు వేరు. పరమేశ్వరుడు సమస్త లోకాలు అధిపతి. ఆయన సంకల్పంతోనే సమస్త లోకాలకు సంచరిస్తుంటాయి. మహాదేవుణ్ణి ఈశాన్య దిక్కుకి పరిమితం చేయడం ధర్మశాస్త్రరీత్యా ఆక్షేపణీయమైనది. ఏదిఏమైనా మీ జాతకం ప్రకారం, లగ్నం ప్రకారం, మీకు నడుస్తున్న దశ ప్రకారం వాస్తుశాస్త్రం మీకు ఉపయోగపడుతుంది.

జాతకాలు – జీవితాలు

## రవి నీచస్థితిలో ఉంటే ఇచ్చే ఫలితాలు

జమీందారు గారి అబ్బాయి దిలీప్‌రాజు వ్యసనపరుడు. స్త్రీ వ్యామోహం బాగా ఎక్కువ. రాజేంద్ర అతని కుడిభుజం. ఇద్దరు కలిసి చెయ్యనటువంటి పాపిష్టి పనులు లేవు. వాళ్ళకు లేని అలవాట్లు లేవు. ఎన్ని తప్పులు చేసినా రక్షించుకోవడానికి డబ్బులు అనే కవచం వాళ్ళకు ఉంది. వాళ్ళ ఆస్తి ఎంత ఉందో వాళ్ళకే తెలియదు. ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో, ఊళ్ళలో ఈ దిలీప్‌రాజు జమీందారు కుటుంబాన్ని దేవుళ్ళుగా భావిస్తారు. పట్టణాలలో సినిమాహాల్స్, షాపింగ్ కాంప్లెక్స్, బంగారం అమ్మే షాపులు రకరకాల మిల్స్, పెట్రోలు దగ్గరి నుండి గ్యాస్ సిలిండర్ వరకు అనేక రకాల వ్యాపారాలు, డిస్ట్రిబ్యూషన్స్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయి. ఆ జమిందారి మొత్తానికి ఏకైక వారసుడు దిలీప్‌రాజు. వాళ్ళ కాలేజీలో చదువుతున్న మాధురి అనే అమ్మాయి ఎంతో అందంగా ఉంటుంది. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది. వాళ్ళ నాన్న సుందర్‌రావు గారు పత్రికా విలేకరి. మంచి సర్క్యులేషన్ పేపర్‌కి పత్రికా విలేకరి. మాధురిని లొంగదీసుకోవడానికి దిలీప్‌రాజు అనేకరకాల ప్రయత్నాలు చేశాడు. ఏవీ ఫలించలేవు. ఒకరోజు ముఖాముఖి కలిసి నేను నిన్ను ప్రేమిస్తున్నాను, నువ్వు నాకు కావాలి అని అడిగాడు. నామీద నీకు అంత ప్రేమే ఉంటే నన్ను పెళ్ళి చేసుకో, నేను నీదానిని అవుతాను, అంతేకానీ ఇతరత్ర మార్గాలలో నాకు దగ్గరయ్యే ప్రయత్నాలు, అలాంటి పనులు చేయవద్దు. నీవల్ల నాకేదైనా హాని కలిగితే నేను నీ పేరు రాసిపెట్టి ఆత్మహత్య చేసుకుంటానని స్పష్టంగా చెప్పింది మాధురి. దిలీప్‌రాజు కంగారుపడి నేను ఆలోచించుకుని వారం రోజులలో చెప్తానని వెళ్ళిపోయాడు. ఇదంతా స్నేహితుడు రాజేంద్రకు చెప్పాడు. రాజేంద్ర ఒక్కటే చెప్పాడు అమ్మాయిని నువ్వు పెళ్ళి చేసుకోలేవు. ఆమె నీకు దక్కదు. ఆమె ఎవరికీ దక్కకుండా పోవాలంటే ఏం చేయాలో అదే చేయాలి అని చెప్పాడు. ఓ రోజు సాయంత్రం పూట ఇద్దరూ తప్పతాగి చీకటి పడ్తున్న వేళ వడివడిగా నడుచుకుంటూ వెళ్తున్న మాధురిమీద యాసిడ్ పోసి, వెంటనే కారులో పారిపోయారు. చుట్టుప్రక్కల వాళ్ళు చూసి పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. హాస్పటల్‌లో చేర్పించారు. ఈ రకమైన దుర్మార్గం ఎక్కడ జరగలేదని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి, మహిళాసంఘాల వాళ్ళు నిందితులను పట్టుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు. పదిహేను రోజులపాటు మృత్యువుతో పోరాడి మరణించింది మాధురి. మాధురి తాను ఇక బ్రతకలేనని డాక్టరుతో చెప్పింది, నేను మరణవాంగ్మూలం ఇవ్వాలనుకుంటున్నాను, వెంటనే మరణవాంగ్మూలం తీసుకోవడానికి మెజిస్ట్రేట్‌కు వచ్చారు. మెజిస్ట్రేట్‌కి జరిగిందంతా చెప్పింది మాధురి. తనమీద యాసిడ్ పోసింది జమీందారు, అతని స్నేహితుడు రౌడీషీటర్ రాజంద్రబాబు అని చెప్పింది. ఈ రాజేంద్ర ఎవరు ? ఏం చేస్తుంటారని మెజిస్ట్రేట్‌గారు అడిగారు. రాజేంద్ర డిగ్రీ ఫైనల్ ఇయర్ అని చెప్పింది. అతని పూర్తిపేరు తెలియదని చెప్పింది. మెజిస్ట్రేట్‌గారు అడిగారు క్లాస్‌లో అతని రూల్ నెంబర్ ఎంత అని. అతని రూల్ నెంబర్ 42 అని చెప్పింది. ఇక జమిందారు గురించి వివరాలు అడిగారు మెజిస్ట్రేట్‌గారు. జమిందారుకి తనకు మధ్య జరిగినటువంటి సంభాషణ చెప్పింది, అన్నివిధాలుగా తనని ఏడిపించిన విధానం చెప్పింది. జమిందారుకి సంబంధించిన ఇంకా కొన్ని వివరాలు మెజిస్ట్రేట్ అడిగారు అప్పటికే ఆమెకు ప్రాణం పోయింది. రాష్ట్రమంత బీభత్సకాండ జరిగింది. అసెంబ్లీ, పార్లమెంట్



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

రెండూ స్తంభించిపోయాయి. అన్నివర్గాల వారు, అన్ని కులాల వారు, అన్ని సంఘాల వారు, ప్రతిపక్షాలు, అధికారపక్ష సభ్యులు కూడా, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను దుమ్మెత్తిపోసారు. హోమ్ మంత్రి రాజీనామా చేయాలని ఊపందుకుంది. విధిలేని పరిస్థితిలో హోమ్ మంత్రి సదాశివరావు రాజీనామా చేశారు. ప్రత్యేకమైన దర్యాప్తు బృందాన్ని సీనియర్ పోలీస్ ఆఫీసర్ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. మాధురి తండ్రి సర్వేశ్వరరావు దు:ఖం అంతాఇంతా కాదు. తన దు:ఖాన్ని, బాధని ఇంకుగా మార్చి, పెన్నుతో అనేకరకాలుగా వ్యాసాలు వ్రాశాడు. అది ప్రజలలో మరింత నాటుకుపోయింది, చాలామంది మనోవేదనకు గురయ్యారు. మాధురి జాతకంలో నీచబడనటువంటి రవి మహర్ధశ నడుస్తోంది. రవి ఉపకేతు అనే ఉపగ్రహంతో కలిసి ఉన్నాడు. బిందుప్రస్తార అష్టకవర్గులో కేవలం ఒక్క బిందువు మాత్రమే కలిగి ఉన్నాడు. ఒక గ్రహానికి ఒకే బిందువు వస్తే ఆ గ్రహం అత్యంత బలహీనంగా ఉందని, ఆ గ్రహదశ పూర్తికాదని జ్యోతిష్యశాస్త్ర ప్రామాణిక. కొత్తగా వచ్చిన హోమ్‌మంత్రి ప్రతాప్‌ని దిలీప్‌రాజు ఎంతో ఖరీదుతో కొనేశాడు. ఒకటేమాట చెప్పాడు హోమ్‌మంత్రితో మీకు ఎంత కావాలో చెప్పండి, మీరు అడిగినదానికి రెట్టింపు ఇస్తాను అన్నాడు. రెట్టింపు ఇచ్చాడు. కేసు విచారణ జరుగుతుంది. అమ్మాయి మాధురి మరణవాంగ్మూలంలో చెప్పిన వివరాలనుబట్టి రాజేంద్రని కోర్టులో హాజరుపరిచారు. రాజేంద్ర రిమాండ్‌లో ఉన్నాడు. బెయిల్ కూడా రాలేదు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమిందారు దిలీప్‌రాజుకి సంబంధించిన విషయాలన్నీ ఏకరువుపెట్టాడు. డిఫెన్స్ లాయర్ దిలీప్‌రాజు అడ్వకేటు శ్రీనివాసరావు చాలా తెలివిగలవాడు. ఏ కేసునైనా తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు చేయడంలో సిద్ధహస్తుడు. కేసు గెలిస్తే దిలీప్‌రాజు అంతులేని ధనం ఇస్తాడు అని తెలుసు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ (అనగా ప్రభుత్వతరుపున న్యాయవాది). మూడు రోజులపాటు జిల్లా కోర్టులో కేసు మొదటినుండి చివరిదాకా అనేకరకాల విషయాలను సోదాహరణంగా వివరించాడు. కోర్టుహాలు మొత్తం జనంతో కిక్కిరిసి పోయింది. ఇక నాలుగవరోజున దిలీప్‌రాజు తరుపున న్యాయవాది శ్రీనివాసరావు తన వాదనలను వినిపించాడు. పబ్లిక్‌ప్రాసిక్యూటర్ చెప్పినదంతా కూడా ఒక డిటెక్టివ్ స్టోరీ అని, పాత డిటెక్టివ్ పుస్తకానికి అట్టవేసి దానిమీద కేసు నెంబర్ వ్రాసి ఇచ్చారని ఇందులో ఏ ఒక్కటి కూడా నా క్లయింట్‌కు వర్తించవని స్పష్టంగా చెప్పాడు. మాధవి చనిపోయిన మాట వాస్తవమే, అరాచకానికి గురైన మాట వాస్తవమే, ప్రజలలో సున్నితభావాలు ఉన్నమాట వాస్తవమే, ఆమెకు న్యాయం జరగాలని, అందరూ కోరుకుంటున్నారు, నేనూ కోరుకుంటున్నాను. ఒకరికి శిక్షవేసేటువంటి పరిస్థితిలో ఒక అమాయకుడిని బలి చేయకూడదు. నా క్లయింట్ దిలీప్‌రాజు అమాయకుడు, గౌరవనీయ కుటుంబంలో పుట్టాడు, ఎంతోమందికి దానధర్మాలు చేసే మనసు కలిగినటువంటి మంచి మనిషి. అతనికి ఈ కేసుకి ఎలాంటి సంబంధం లేదు. మాధురి మరణవాంగ్మూలంలో జమిందారు అని చెప్పినమాట వాస్తవమే, జమిందారు దిలీప్‌రాజు అని చెప్పలేదు. జమిందారు అనే పదం ఉపయోగించి దిలీప్‌రాజుని ఎలా శిక్షిస్తారు. ఈ రాష్ట్రంలో వందలాదిమంది జమిందార్లు ఉన్నారు. నా క్లయింట్ పేరు చెప్పలేదు కాబట్టి ఇది ఉద్దేశపూర్వకంగా నా క్లయింట్ మీద బురద చల్లడమే అని చెప్పాడు. దిలీప్‌రాజు జాకంలో ఉచ్ఛస్థితిలో ఉన్న చంద్రమహర్ధశ నడుస్తోంది. రాజేంద్ర జాతకంలో కేతు మహర్ధశ నడుస్తోంది. నా క్లయింట్‌ని అరెస్ట్ చేయడానికి కూడా సరైన ఆధారాలు లేవని శ్రీనివాసరావు గట్టిగా తన వాదనలు వినిపించాడు. జిల్లాకోర్టు రాజేంద్రకు శిక్షవేసింది, దిలీప్‌రాజు పేరు మరణవాంగ్మూల సమయంలో, మాధురి ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో లేదు కనుక అతడిని నిర్ధోషిగా భావించి, విడుదల చేస్తున్నామని కోర్టు చెప్పింది. పైకోర్టుకు వెళ్ళడానికి వీలులేకుండా హోమ్‌మంత్రి ప్రతాప్ తన పరపతిని ఉపయోగించాడు. ఆ రోజు ఆదివారం అమావాస్య, దిలీప్‌రాజు మేడమీద తప్పతాగి ఏదేదో మాట్లాడుతున్నాడు. అర్ధరాత్రి సమయం పన్నెండుగంటలు దాటింది. మాధురి ఆత్మ దిలీప్‌రాజుని ఆవహించింది, దాంతో దిలీప్‌రాజు మేడమీద నుండి కిందకు దూకాడు. కిందపడకుండానే ప్రాణంపోయింది, తుణాతుణకలు అయిపోయాడు. జైల్లోబావి దగ్గర నీళ్ళుపోసుకుంటున్న రాజేంద్రని మాధురి ఆత్మ ఆవహించింది. రాజేంద్ర బావిలో దూకి చనిపోయాడు. స్త్రీలపై అత్యాచారాలు మహాపాపమే కాదు, మహా ప్రమాదం కూడా. ఈ దిలీప్‌రాజు చనిపోయిన నెలలోపే హోమ్‌మంత్రి కార్ యాక్సిడెంట్‌లో చనిపోయాడు.

జాతకాలు – జీవితాలు

## ఏలిననాటి శని ప్రభావం

రామారావు గారు మహాలక్ష్మీదేవి దంపతులు. వీళ్ళిద్దరూ డాక్టర్లే. వాళ్ళు ఉంటున్నటువంటి ఊరే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్‌గా రామారావుగారు ఖ్యాతి గడించారు. మొండికిపడిన ఏ రోగమైనా సరే ఆయన ట్రీట్‌మెంట్ ప్రారంభిస్తే చాలు నయమైపోతుంది. వాళ్ళకు ఇద్దరు సంతానం. పెద్దవాడు మురళీక్రిష్ణ, రెండవ సంతానం అమ్మాయి పేరు పల్లవి. వీళ్ళ ఇంట్లోనే రాంబాబు ఔట్ హౌస్‌లో ఉంటున్నాడు. అమ్మాయి పల్లవి మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతుంది. రాంబాబు కూడా మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. రాంబాబుకి చిన్నప్పుడే కాలుకి పెద్ద దెబ్బ తగిలింది. విధిలేని పరిస్థితిలో ఆ కాలు తొలగించాల్సి వచ్చింది. కర్రపట్టుకుని నడుస్తుంటాడు. టూవీలర్, ఫోర్ వీలర్ బాగా నడిపిస్తాడు. డ్రైవింగ్ చేసేటప్పుడు జైపూర్ కాలుని ఉపయోగిస్తాడు. రోజులు ఇలా గడుస్తూ ఉన్నాయి. మురళీక్రిష్ణకు పెళ్ళి సంబంధం కుదిరింది. ఆ అమ్మాయి పేరు రాధిక. ఆమెకు అమెరికాలో మంచి ఉద్యోగం ఉంది. స్థిరచరాస్తులు ఉన్నాయి. వాళ్ళ అమ్మానాన్న తెలుగువారే అయినప్పటికీ చాలాకాలంగా అక్కడే సెటిల్ట్ అయ్యారు. రాధికకు అమెరికా పౌరసత్వం ఉంది. మురళీక్రిష్ణ పెళ్ళి చేయడానికి ఇండియా రావడానికి పరిస్థితులు వీలుపడలేదు. అమెరికాలోనే పెళ్ళి చేయాలని నిర్ణయించారు. రాధిక, మురళీక్రిష్ణ ఇద్దరూ అమెరికాలో డాక్టర్లే. విధిలేని పరిస్థితిలో పెళ్ళికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది రామారావుకి, మహాలక్ష్మికి. అమెరికాలో పెళ్ళి చూసుకుని అటునుంచి ఆస్ట్రేలియా వెళ్ళి పదిహేను రోజులపాటు మెడికల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి ఉంది. ఆ కాన్ఫరెన్స్‌లో ఇచ్చే సర్టిఫికెట్ చాలా ముఖ్యమైనది. ఆ సర్టిఫికెట్ ఉంటే వీళ్ళు ఎక్కడైనా ప్రాక్టీస్ చేసుకోవచ్చు, ఏ దేశమైనా వెళ్ళవచ్చు. అందరం కలిసి అమెరికాలో స్థిరపడాలి అన్నభావనతో ఉన్నవాళ్ళు కనుక మెడికల్ కాన్ఫరెన్స్‌కి వెళ్ళాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. అమెరికాలో పెళ్ళి చూసుకుని, అక్కడి నుండి ఆస్ట్రేలియా వెళ్ళాలని ప్లాన్ చేసుకున్నారు. ఇది ఎంతలో ఎంత తక్కువగా వేసుకున్నా ఈ ప్రయాణం ఒక నెలరోజులు పడుతుంది. అమ్మాయి పల్లవిని తీసుకువెళ్ళే అవకాశం లేదు. ఆ అమ్మాయికి పరీక్షలు, ప్రాక్టికల్స్ ఉన్నాయి. అమ్మాయిని వదిలేసి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమ్మాయి పల్లవికి కూడా పాస్‌పోర్ట్, వీసా ఉన్నాయి. అమ్మాయిని జాగ్రత్తగా చూసుకోమని రాంబాబుకి చెప్పి, పదేపదే జాగ్రత్తలు చెప్పి అమెరికా వెళ్ళిపోయారు రామారావుగారు, మహాలక్ష్మీగారు. వీళ్ళు ఎప్పుడైతే



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఫ్లైట్ ఎక్కి అమెరికా వెళ్ళారో, రాంబాబు మనసులో క్రిమినల్ ఆలోచనలు మొదలయ్యాయి. పల్లవితో మర్యాదగా మాట్లాడుతూనే ఊహాజనితమైన విషయాలు చెప్పి పెద్ద మేధావిగా ముద్రపడ్డాడు. ఆ అమ్మాయి చిన్నపిల్ల, ఇరవై సంవత్సరాలు ఉంటాయి. మామయ్య చెప్పిన విషయాలు కరక్టే అని భావించింది. అలా ఒక పదిరోజులు రకరకాల నాటకాలు ఆడి పల్లవిని పెళ్ళికి ఒప్పించాడు. పల్లవి జాతకంలో నీచస్థితిలో ఉన్న గురుమహర్దశ నడుస్తోంది. రాంబాబు జాతకంలో ఉచ్ఛస్థితిలో శుక్రమహర్దశ నడుస్తోంది. రామారావు, మహాలక్ష్మీగారి జాతకంలో ఏలిననాటి శని నడుస్తోంది. ఇద్దరూ ఒకరోజు రిజిష్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. ఈ కార్యక్రమం చాలా గోప్యంగా జరిగింది. సాక్షి సంతకాలు రాంబాబు స్నేహితులే పెట్టారు. మనం ఇక్కడే ఉంటే ప్రమాదం మనం కూడా వెంటనే అమెరికా వెళ్ళి ఉద్యోగం చేసుకుంటూ చదువుకుందాము. ఒకవేళ అక్కడ మెడిసిన్ చదవడానికి అవకాశం లేకపోతే ఒక సంవత్సరం కష్టపడి కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో ఎంటరైతే ఇద్దరం హాయిగా బ్రతకగలుగుతామని ఆ అమ్మాయిని నమ్మించాడు. తన దగ్గర ఉన్న డబ్బులు, విలువైన వస్తువులను రెండు సూట్‌కేసులలో సర్దేశాడు. పల్లవి కూడా మారు తాళాలతో బీరువాలు తెరిచి, అందులో ఉన్న డబ్బులు, నగలు, వజ్రాలు ఇవన్నీ మూడు సూట్‌కేసులో సర్దుకుని ఇద్దరూ కలిసి అమెరికా వెళ్ళారు. రాంబాబుకి కూడా అమెరికా వీసా ఉంది. ఇక వీళ్ళు ఎక్కడ ఉన్నారో, ఎక్కడ ఉద్యోగాలు చేస్తున్నారో అనే విషయాలు ఎవరికీ తెలియవు. తల్లిదండ్రి ఆస్ట్రేలియా నుండి ఇండియా చేరుకున్నారు. జరిగిన విషయాలన్నీ తెలుసుకుని కుప్పకూలిపోయారు. పల్లవి రాసిన ఉత్తరం చదివారు. నేను రాంబాబుతో వెళ్ళిపోతున్నాను, మేమిద్దరం పెళ్ళిచేసుకున్నాము, మా గురించి వెతికే ప్రయత్నాలు చేయవద్దు అని క్లుప్తంగా రాసిన లేఖ చదువుకున్నారు. చుట్టుప్రక్కల వాళ్ళు చెప్పినదాని ప్రకారం రాంబాబు అమ్మాయిని ట్రాప్ చేసాడని నిశ్చయమైంది. ఆ మరుసటి రోజు రాంబాబు బంధువులు వచ్చారు, జరిగిన దానికి విచారం వ్యక్తం చేశారు. వాళ్ళను మందలించి తీసుకురావడం, అమెరికాలో వీళ్ళ అడ్రస్ వెతకడం పెద్ద సమస్య కాదు. వీళ్ళిద్దరి జుట్టు పట్టుకుని ఇండియా లాక్కురావచ్చు అని చెబుతూనే ఇలా చేయడం కూడా పెద్దగా ఉపయోగం కూడా ఉండదు. వాళ్ళు పెళ్ళికి ముందే చాలా దూరం వెళ్ళిపోయారని చావు కబురు చల్లగా చెప్పారు రాంబాబు బంధువులు. చేతలు కాలాక ఆకులు పట్టుకోవడం అనవసరమని రామారావు దంపతులు నిశ్చయించుకున్నారు. గ్రహగతులు బాగాలేనప్పుడు ఇలాంటివే సంభవిస్తాయని గతంలో సిద్ధాంతి గారు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి రామారావు దంపతులకు.

జాతకాలు – జీవితాలు

## ఏలిననాటి శని ప్రభావం

రామ్మూర్తిగారు తాయారమ్మ దంపతులు. రామ్మూర్తి గారు ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తారు. ఆయన భార్య తాయారమ్మ మున్సిపల్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తుంది. పెళ్ళై ఆరు సంవత్సరాలైంది, పిల్లలు లేరు. ఒకరోజు వాళ్ళ ఇంటి ముందు టెలిఫోన్ తీగలను కనెక్షన్ ఇవ్వడానికి ఆ రోడ్డు మొత్తం తవ్వుతున్నారు. తవ్వకాలు చేస్తున్నటువంటి కూలి దంపతులిద్దరూ రామ్మూర్తిగారి ఇంట్లో మంచినీళ్ళు అడిగేవాళ్ళు. వాళ్ళ అనుమతితో పంపునీళ్ళు కూడా వాడుకునేవాళ్ళు. ఆ కూలిదంపతులకు ఒకపిల్లవాడు కూడా ఉన్నాడు, పేరు అరవింద్. ఈ కూలిదంపతులకు అనగా వెంకట్‌రెడ్డి, సుజాతమ్మలకు అన్నము, పచ్చళ్ళు ఇచ్చేవారు. నాలుగు రోజులుగు గడిచాక వాళ్ళు బాగా సన్నిహితులయ్యారు. రామ్మూర్తిగారి ఇంట్లో కాలువలు బాగుచేశారు. ఇంకుడుగుంతలు తవ్వారు. మట్టిదిబ్బలు తీసేసారు. ఇలా ఒకవారం కొనసాగింది. ఒకరోజు అర్ధరాత్రిపూట రామ్మూర్తిగారు దంపతులు ఉలిక్కిపడి లేచారు. వెంకట్‌రెడ్డి, అతని భార్య పోట్లాడుకోవడం, వాళ్ళ గుడిసెలో నుండి స్పష్టంగా వినబడింది. వాళ్ళకు ఏమి గొడవలో ఏమో అని పడుకున్నారు. ఇలా వారం పాటు భార్యాభర్తలు ఘర్షణపడ్తున్నారు. ఒకరోజు సాయంత్రంపూట వాళ్ళ అబ్బాయి అరవింద్‌ని పిలిచి, చాక్లెట్ ఇచ్చి, ఏమిట్రా మీ అమ్మానాన్న గొడవపడ్తున్నారని ఆరాతీశారు. అసలు విషయం ఆ అబ్బాయి చెప్పాడు. పదిహేను రోజుల క్రితం తవ్వకాలు చేస్తున్నప్పుడు సాయంత్రంపూట నాలుగు బంగారు కడ్డీలు దొరికాయని, వాటిని అమ్మి వ్యాపారం చేద్దామని మా నాన్న, నగలు చేయించుకుంటానని మా అమ్మా కొట్లాడుకుంటున్నారని చెప్పాడు. రామ్మూర్తి గారి దంపతులకు మొత్తం విషయం అర్థమైంది. మరుసటి రోజు వెంకట్‌రెడ్డి, సుజాతమ్మలను పిలిచి ఆ బంగారు కడ్డీలు నీ దగ్గర ఉంటే, నీకు చాలా ప్రమాదం. నువ్వు ఏదో ఒక రేటుకి మాకే ఇచ్చేసెయ్ అని గట్టిగా అడిగారు. సరే రకరకాలుగా బేరసారాలు సాగాయి. చివరికి ఇంట్లో ఉన్నటువంటి రెండు గొలుసులు, యాభైవేల రూపాయల రొక్కం (డబ్బులు) తీసుకుని, వెంకట్‌రెడ్డి దంపతులు ఆ నాలుగు బంగారు కడ్డీలను వీళ్ళకు ఇచ్చేశారు. రెండు రోజులలో తవ్వకాలు పూర్తయ్యాయి. రామ్మూర్తి దంపతుల ఆనందానికి అవధులు లేవు. ఈ తవ్వకాలు పూర్తి కాగానే కూలీలు అందరూ వెళ్ళిపోయారు. వాళ్ళతో పాటు వీళ్ళు కూడా వెళ్ళిపోయారు. ఒకవారం రోజులు గడిచాక వాళ్ళకు బాగా తెలిసినటువంటి బంగారు నగల కొట్లో ఈ కడ్డీలను చూపించారు. ఇవి మార్కెట్ విలువ ఎంత అవుతాయి. నగల రూపంలోకి మార్చుకుంటే ఏడు వారాల నగలు వస్తాయా ? అని అడిగారు. వీళ్ళు సాయంత్రానికి మీరు వస్తే ఈ విషయాలన్నీ మీకు చెప్పగలుగుతాము అన్నారు. రామ్మూర్తి గారు దంపతులు ఇంటికి వెళ్లి, సాయంత్రం మళ్ళీ వచ్చారు. ఆ షాప్ ఓనర్ నటరాజ్ రామ్మూర్తి గారికి మంచి మిత్రుడు. రామ్మూర్తిగారిని చూస్తునే పెద్దగా నవ్వుతూనే ఉన్నాడు. పీచుమిఠాయి కావాలంటే నేను పంపించి ఉండేవాడిని కదా ఇంటికి, మీరు ఇంత శ్రమ తీసుకోవడం దేనికి అని నవ్వాడు. ఏమిటయ్యా ? నీ నవ్వులు ఏమిటి ? పీచు మిఠాయి ఏమిటి ? అని అయోమయంగా మాట్లాడాడు రామ్మూర్తి. రామ్మూర్తి మొహం చూసిన తర్వాత నటరాజ్‌కి అర్థమైంది. ఇతనికి అసలు విషయం తెలియదని. రామ్మూర్తి గారు మీరు తెచ్చినవి బంగారపు కడ్డీలు కావు, ఇత్తడి కడ్డీలు. వాటి మొత్తం విలువ ఐదువందల రూపాయలకంటే ఎక్కువ కాదు. అవి తీసుకునే పీచుమిఠాయి ఇవ్వగలుగుతాము కానీ డబ్బులు ఎవరూ ఇవ్వలేరు. అయిన పీచమిఠాయి కోసం మీరు ఇంతదూరం రావాలా ? నేనే పంపించేవాడిని కదా అని మరోసారి అన్నాడు. అని వాళ్ళిచ్చిన కడ్డీలు చూపించాడు. లోపలకు తీసుకువెళ్ళి వివరంగా చెప్పి కరగదీసినవి కూడా చూపించాడు. దాంతో రామ్మూర్తికి జరిగిన మోసం అర్థమైంది. అక్కడే కూలబడ్డాడు. నటరాజ్ మొహం మీద నీళ్ళుకొట్టి రామ్మూర్తిని లేపి, కూర్చోబెట్టి ఒక కూల్‌డ్రింగ్ తాగించి, ఆటోపిలిచి, వాళ్ళ ఇంటి దగ్గర దింపమని అడ్రస్ ఇచ్చాడు. రామ్మూర్తిగారు, వాళ్ళ భార్య ఆటోలో కూర్చున్నారు. నటరాజ్ గారు రెండు కేజీల పీచుమిఠాయిని పొట్లం కట్టిన ప్యాకెట్‌ని రామ్మూర్తిగారి చేతిలో ఉంచాడు. ఆటో ఇంటి దిశగా వేగంగా వెళ్తుంది. ఈ రామ్మూర్తిగారి జాతకంలో నీచస్థితిలో ఉ

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

న్నటువంటి శని మహర్ధశ నడుస్తోంది. ఆయన భార్య జాతకంలో ఏలిననాటి శని నడుస్తోంది. ఇద్దరి జాతకాలలోనూ కాలసర్పదోషం ఉంది. ఈ కారణంగా ఎంతో విలువ చేసే రెండు గొలుసులను, యాభైవేల రూపాయల రుక్కాన్ని పోగొట్టుకుని చివరికి రెండు కేజీల పీచుమిఠాయి దక్కింది అని ఎంతగానో బాధపడ్డాడు. ఇది ఎంతోకాలం క్రితం జరిగిన సంఘటన. అప్పట్లో యాభైవేలంటే ఇప్పుడు ఐదులక్షలతో సమానం.

జాతకాలు – జీవితాలు

## నీచస్థితిలో ఉన్న చంద్రుడి యొక్క ఫలితాలు

సౌజన్య డిగ్రీ వరకు చదువుకుంది. చాలా అందంగా ఉంటుంది. ఇంగ్లీష్, తెలుగు, హిందీ మూడు భాషలు చక్కగా మాట్లాడుతుంది. వీళ్ళది సామాన్య మధ్యతరగతి కుటుంబం. వాళ్ళ నాన్నగారు కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. తల్లి మున్సిపల్ టీచర్. వాళ్ళకు ఏకైక సంతానం సౌజన్య. కొద్దోగొప్పో ఆస్తులు కూడా ఉన్నాయి. అమ్మాయిని గారాబంగా చూసుకున్నారు. ఉన్నంతలో అన్ని సౌకర్యాలు ఏర్పరిచారు. సౌజన్యకు తల్లిదండ్రుల మాట వేదవాక్యం. కాలం ఒక్కరీతిగా ఉంటే అది కాలమే కాదు. కాలగతిన అనేక విషయాలు ఉత్థానపథనాలు. సంభవిస్తూ ఉంటాయి. రాజే కింకరుడు అవుతాడు. కింకరుడే రాజు అవుతాడు. ఈ రకమైన మార్పుకి కాలమే కారణం. కాలచక్రాన్ని అనుసరించే శుభాశుభ సంబంధమైన విషయాలు, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు, రోగిష్టిమారి జీవితం, చేతిలో పైసా లేకపోవడం, అనారోగ్యం, బంధువిద్వేషం, జనవిద్వేషం, పెళ్ళికాక పోవడం, ఉద్యోగంలో పురోగతి లేకపోవడం, ఇలా అనేకరకాలైన సన్మానాలకు,శిక్షలకు, ఉరిశిక్షలకు, ఒకటేమిటి అంతా కాలగమనాన్ని అనుసరించి నడవవలసిందే. అన్ని సమస్యలకు పరిష్కారం కాలమే నిర్ణయిస్తుంది, ఇది తిరుగులేని సత్యం. సౌజన్య డిగ్రీ పూర్తయిన తర్వాత డిటిపి నేర్చుకుందామని ఇన్‌స్టిట్యూట్‌లో చేరింది. సౌజన్య జాతకంలో రవి ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. లగ్నం సింహలగ్నం. తనతోపాటు డిటిపి నేర్చుకుంటున్న దుర్గాప్రసాద్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయమే పెరిగి పెద్దదై వివాహం వరకు వచ్చింది. దుర్గాప్రసాద్ మంచి తెలివైనటువంటి యువకుడు. ఇద్దరు అనుకున్న మాట ప్రకారం పెళ్ళి విషయం సౌజన్య ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పింది. తర్వాత దుర్గాప్రసాద్ కులగోత్రాలు చెప్పింది. తల్లిదండ్రి ససేమిరా అన్నారు. వాడిని పెళ్ళిచేసుకునే దానికన్నా నవ్వు చావు, స్నానంచేసి ఒక ఏడ్పు ఏడ్చి ఊరుకుంటాము, ఇటువంటి దిక్కుమాలిన పెళ్ళి చేసి, కుటుంబపరువు పోగొట్టుకోలేము అని, ఎవరి జీవితమైనా సరే కుటుంబప్రతిష్ఠ తర్వాతనే అని గట్టిగా మందలించారు. డిటిపికి వెళ్ళడానికి మాన్పించారు. సెల్‌ఫోన్ లాక్కున్నారు. దీనికి పరిష్కారం పెళ్ళి ఒక్కటేనని తల్లిదండ్రి నిర్ణయించుకున్నారు. విస్తృతంగా సంబంధాలు చూశారు. వాళ్ళ కులంలో అంతమాత్రం చదువుకుని, అందంగా ఉండే స్త్రీలు చాలా అరుదు. ఈ అమ్మాయిని చేసుకోవడానికి నేషనల్ ఎగ్జామ్స్‌లో నెగ్గి, ఒక జిల్లా అధికారిగా పనిచేస్తున్న వ్యక్తితో తల్లిదండ్రులు సంబంధం నిశ్చయించారు. వాళ్ళు కోటీశ్వరులు. పైగా చేతిలో అధికారముంది. జిల్లా మొత్తానికి రాజులాంటి వాడు. అందరూ బ్రహ్మాండంగా ఉంది సంబంధం, పెళ్ళి చేసేయమని చెప్పారు. వీళ్ళకు సంబంధించిన కొంతమంది శ్రేయోభిలాషులు, అమ్మాయి, అబ్బాయి ఇద్దరి జాతకాలు సిద్ధాంతిగారికి చూపించమని సలహా ఇచ్చారు. అన్నీ కుదిరిన తర్వాత, నచ్చిన తర్వాత ఇంకా సిద్ధాంతి గారు దేనికి ? ఇటువంటి సలహాలు ఇవ్వకండి అని కాస్త మొరటుగానే సమాధానం చెప్పారు సౌజన్య తల్లిదండ్రులు. పెళ్ళి అట్టహాసంగా జరిగింది. ఎంతోమంది జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ఆ రాష్ట్రముఖ్యమంత్రి గారు కూడా పెళ్ళికి హాజరయ్యారు, వధూవరులను ఆశీర్వదించారు. సౌజన్యకు పెళ్ళి ప్రజెంటేషన్‌లే కోటికి పైగా వచ్చాయి. మంచిరోజు చూసి, సౌజన్యను కాపురానికి పంపించారు. ఆ ఇల్లు ఒక బ్రహ్మాండమైన భవంతి. అడుగడుగునా సెక్యూరిటి, సౌజన్య భర్త రాజ్‌కుమార్ ఆ జిల్లాలో కీలకమైనటువంటి పదవిలో ఉన్నాడు. చాలా తెలివిగలవాడు. నేషనల్‌వైడ్ కాంపిటేషన్‌లో రెండవస్థానాన్ని దక్కించుకున్నాడు. కాపురానికి వచ్చినప్పటి నుండి సౌజన్యకు మనశాంతి లేదు. ఉన్నది మహాభవంతి అయినా ఏమీ తోచుబడి కావడం లేదు. రాజ్‌కుమార్ ఉదయం ఎనిమిద గంటలకు ఆఫీస్‌కి వెళ్తాడు, మధ్యాహ్నం లంచ్ క్యారియర్, పనివాళ్ళే వంటి చేస్తారు, పనివాళ్ళే క్యారేజ్ తీసుకువెళ్తారు. రాజ్‌కుమార్ ఏ అర్ధరాత్రికో వచ్చి పడుకునేవాడు. ఆ సమయంలో సౌజన్య మంచి నిద్రలో ఉండేది. ఏదో సినిమాలో పెళ్ళిలాగా తప్ప, భార్యాభర్తలు మధ్య అన్యోన్యం, అనురాగం ఎక్కడా కనబడట్లేదు. ఇద్దరు కలిసి ఒక సినిమాకు వెళ్ళింది లేదు, షికారుకి వెళ్ళింది లేదు, పుణ్యక్షేత్రానికి వెళ్ళింది లేదు, పోనీ ఊళ్ళో ఉన్నటువంటి గుడికైనా వెళ్ళివస్తే మనశాంతి లభిస్తుంది, అది కూడా సెక్యూరిటి ప్రాబ్లమ్స్ వల్ల మీరు ఒంటరిగా వెళ్ళడానికి వీలులేదని సిబ్బంది చెప్పారు. సౌజన్య నాకు ఇంట్లో ఏమీ తోచడం లేదు, బయటకు వెళ్ళాలని గట్టిగా చెప్పింది. ఇంట్లోనే మినీ సినిమా థియేటర్ ఏర్పాటు చేశారు, రెండు రోజులలో. రాజ్‌కుమార్ సౌజన్యకు చెప్పాడు నీకు తోచకపోతే టీవీ చూడు, లేకపోతే సినిమాచూడు. నీ ఫ్రెండ్స్‌తో ఫోన్‌లో మాట్లాడుకో, నీకు ఏది కావాలంటే అది తెప్పించుకుని తిను, ఎన్ని చీరలు కావాలో, ఎన్ని ఆభరణాలు కావాలో అవన్నీ బీరువా నిండుగా ఉన్నాయి. నీ ఇష్టం వచ్చిన అలంకరణ చేసుకో, జీవితాన్ని ఎంజాయ్ చెయ్యి అన్నాడు. సౌజన్య పుట్టినరోజున యాభై లక్షలు ఖరీదు చేసి వజ్రాల హారం బహుమతిగా ఇచ్చాడు. భార్యాభర్తల మధ్య సంసారం లేదు, ఈ నేపథ్యంలో తల్లిదండ్రులకు కబురుపెట్టి, వాళ్ళకు ఉన్న విషయం చెప్పింది. వాళ్ళు అల్లుడిని అడిగారు, ఏమిటి బాబు ఈ పరిస్థితి అని. అదేమి పెద్ద ప్రాబ్లమ్ కాదు, చిన్న ఆపరేషన్ చేస్తే సరిపోతుంది, ఈ వారం ఆపరేషన్ చేయిస్తాను, మీరేమి దిగులుపడకండి అమ్మాయిని బాగా చూసుకుంటాను, త్వరలో మీకు మనువడిని కూడా ఇస్తాను అని చెప్పి వాళ్ళను పంపించేసాడు. రాజ్‌కుమార్ జాతకంలో కుజ మహర్ధశ నడుస్తోంది. కుజుడితో కేతువు కూడా కలిసి ఉన్నాడు. తర్వాత సౌజన్యతో చాలా ఘర్షణపడ్డాడు. బెడ్‌రూమ్ విషయాలు బయటకు చెప్పొచ్చ ? నువ్వు నా పరువు తీయాలని అనుకుంటున్నావు, అందుకే ఇంతపనికి సాహసించావు, మా అమ్మానాన్నకు కూడా తెలియనటువంటి విషయాన్ని మీ అమ్మానాన్న ముందు పెట్టావు, ఇక వాళ్ళ దగ్గర నాకేమి విలువ ఉంటుంది అని కోపంలో నాలుగు బాదాడు. ఆ నాలుగు దెబ్బలకే సౌజన్య పైప్రాణం పైనే పోయింది. రాజ్‌కుమార్ అధికారబుద్ధి, క్రిమినల్ మైండ్ బయటపడ్డాయి. సౌజన్యను లేడిస్ రిక్రియేషన్ క్లబ్బులో చేర్పించాలని బావించాడు. అది కూడా మామూలు రీక్రియేషన్ క్లబ్బు, ప్రజలకు సేవ చేసేది కాకుండా దిక్కుమాలిన పనులు చేసేటువంటి ఒక దొంగ ముసుగు వేసుకున్న క్లబ్బు అది. నీకు ఇంట్లో ఏమీ తోచడం లేదు కదా సౌజన్య, క్లబ్బులో నీకు మెంబర్‌షిప్



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

తీసుకున్నాను, నువ్వు రోజూ భోజనం చేసి, పడుకుని, నాలుగు గంటలకు లేచి, స్నానంచేసి, నీకిష్టమైన చీరలు, నగలు అలంకరించుకుని క్లబ్బుకు వెళ్ళి చక్కగా ఎంజాయ్ చెయ్యి అని చెప్పాడు. సౌజన్య జాతకంలో రవిమహర్ధశ పూర్తయ్యి చంద్రమహర్ధశ ప్రారంభమైంది. చంద్రుడు సింహలగ్నానికి వ్యయాధిపతి. ఇంద్రచాపు అనే ఉపగ్రహంతో కలిసి ఉన్నాడు. ఇన్నాళ్ళకు నా మనసు గ్రహించాడు, నా భర్త అనే ఉద్దేశ్యంతో క్లబ్బులో చేరింది. క్లబ్బులో క్రీడా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి ఆపరేషన్‌లు, దివ్యాంగులైన స్త్రీలకు సహాయం చేయడం, వితంతువులకు ఆర్థిక సహాయం మొదలైన కార్యక్రమాలు చక్కగా జరగటం, వాటిలో ఉత్సాహంగా సౌజన్య పాల్గొనడం, సౌజన్యకు మనశాంతి, మనోధైర్యం కలగడం సంభవించాయి. ఈ నేపథ్యంలో క్లబ్బు వార్షికోత్సవమని దానికోసం ఒక, సామనీర్ వేద్దామని, ఆ వచ్చిన డబ్బులతో కొంతమంది పేద మహిళలకు ఆర్థిక సహాయం చేసి, వాళ్ళ జీవితాలను నిలబెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇక క్లబ్బు అసలు రంగు బయటపడింది. ఈ సావనీర్ దావ్వరా మనకు పదికోట్లు రావాలి, అందులో సౌజన్య వంతుగా నాలుగు కోట్లు కలెక్ట్ చేయాలి అని షరతు పెట్టారు. ముందుగా టార్గెట్ ఫినిష్ చేసినవారికి గోల్డ్‌మెడల్‌తో సత్కారం చేయాలని కూడా నిర్ణయించారు. అందరికి తలా రెండు రషీదు పుస్తకాలు, సావనీర్ టారీఫ్ ఇచ్చారు. సౌజన్యకు ఏమీ పాలుపోలేదు. నాలుగు కోట్లరూపాయల డబ్బులు సినిమాలో తప్ప బయట చూడలేదు. వాళ్ళు మాట్లాడుతున్నప్పుడు ఇది నా వల్ల కాదని చెప్పలేకపోయాను, ఈగో అడ్డం వచ్చింది. ఇప్పుడు ఏం చేయాలని దీర్ఘంగా ఆలోచిస్తుంది. ఆ రోజు రాజ్‌కుమార్ తొందరగానే ఇంటికి వచ్చాడు సుమారు రాత్రి పదిగంటలకు. సౌజన్య అన్యమనస్కంగా ఉంది. భోజనం చేయలేదు. భర్తకు అన్నం వడ్డిస్తుంది. విషయమంతా ఒక్క క్షణంలో గ్రహించాడు రాజ్‌కుమార్. నువ్వు భోజనం చేసావా ? అని అడిగాడు. లేదు అని చెప్పింది సౌజన్య. కూర్చో ఇద్దరం కలిసి భోజనం చేద్దామని అన్నాడు. ఇద్దరూ కలిసి భోజనం చేసారు చాలా కాలం తర్వాత. రాజ్‌కుమార్ సౌజన్యని ఏమిటి దీర్ఘంగా ఆలోచిస్తున్నావు, సమస్య ఏమిటని అడిగాడు. చాలాసేపు ఏమీ మాట్లాడలేదు సౌజన్య. దగ్గరగా వచ్చి భుజం తట్టి చెప్పు సౌజన్య ఏమిటి నీ సమస్య ? నాతో కాకపోతే ఎవరితో చెప్పుకుంటావు అన్నాడు రాజ్‌కుమార్. క్లబ్బులో జరిగిన విషయమంతా చెప్పింది. అంతా విని రవికుమార్ పగలబడి నవ్వాడు. ఇంత చిన్న విషయానికి ఇంతసేపు ఆలోచిస్తావా ? ఈ నాలుగు కోట్లు కలెక్ట్ చేయడానికి నెలరోజులు పడుతుందా ? అనవసరమైన ఆలోచను చేయడం మానెయ్యి, హ్యాపిగా పడుకో అని ఆ రషీదులు, సావనీర్ తీసుకున్నాడు. ఆ మరుసటి రోజు సాయంకాలానికి నాలుగు కోట్ల రూపాయలకు చెక్కులు వచ్చాయి. చెక్కులు, రషీదు బుక్కులు, మిగిలినవి ఇచ్చేశాడు. ఆ నాలుగుకోట్లు నలుగురే ఇచ్చారు. ఆ నలుగురు రాష్ట్రంలోనే అత్యధిక ధనవంతులు. గతంలో వాళ్ళకు ఎంతో మేలుచేసాడు రాజ్‌కుమార్. సౌజన్య సంతోషంగా ఆ చెక్కులు, రషీదు బుక్కులు క్లబ్బులో ఇచ్చేసింది, అందరూ ఆశ్చర్యపోయారు, చప్పట్లు కొట్టారు, గోల్డ్‌మెడల్ ఇచ్చి సన్మానం చేశారు. క్లబ్బు జనరల్ సెక్రెటరీగా అందరూ కలిసి నియమించారు. క్లబ్బుతో అనుబంధం ఎక్కువైంది సౌజన్యకి. ఆ నేపథ్యంలో రొటీన్ జీవితానికి విసుగుచెంది క్లబ్ మెంబర్స్‌తో కలిసి బీర్ తాగడం ప్రారంభించింది. అలా రెండు నెలలు గడిచాక హాట్ డ్రింక్స్ తీసుకోవడం ప్రారంభించింది. రాత్రి బాగా లేట్ అయితే క్లబ్బులోనే పడుకునేది. రాజ్‌కుమార్‌కి అన్నివిషయాలు తెలుసు. అతనికి కావలసింది సమాజం దృష్టిలో ఒక భార్య. అంతవరకే ఆలోచనా పరిధి. సౌజన్య అలవాట్ల గురించి ఇంటలిజెన్స్ రిపోర్ట్ వచ్చింది,సంతోషపడ్డాడు, ఇక నాజోలికి రాకుండా ఉంటుంది కదా అని. కొన్నాళ్ళకు ఆ హాట్‌డ్రింక్స్ కూడా సౌజన్యకు సరిపోవడం లేదు. డ్రగ్స్‌కి అలవాటు పడింది. పొద్దటి నుండి రాత్రి వరకు క్లబ్బులోనే కాలక్షేపం. ఇంట్లో ఉన్న డబ్బులు, నగలు అమ్మేసింది, అందరికీపెద్ద పెద్ద పార్టీలు ఇచ్చింది. సౌజన్య పేరు చెప్తే ఆ జిల్లాలో కాని పని లేదు. అంత పలుకుబడి సంపాదించింది. డ్రగ్స్ తీసుకోవడం ఎక్కువైంది. అనారోగ్యం పూర్తిగా వచ్చేసింది, రాజ్‌కుమార్ సౌజన్య విషయంలో చాలా బాధపడినట్లు నటించాడు. నా జీవితం బాగుండాలి కాబట్టి ఇద్దరం విడాకులు తీసుకుందాము, నీకు ఏదైనా అయితే నా జీవితం మోడుబారిపోతుంది. మ్యూచువల్ డైవర్స్ తీసుకున్నా, నువ్వు ఆరోగ్యంగా ఉన్నంతకాలం నేను వేరే పెళ్ళి గురించి ఆలోచించను, నీ ఆరోగ్యం గురించే శ్రద్ధ వహిస్తాను అని విడాకులు తీసుకున్నాడు. రోజురోజుకు డ్రగ్స్ ఎక్కువ కావడం సౌజన్య చావుకి దగ్గర కావడం గమనించాడు రాజ్‌కుమార్. డాక్టర్లు కూడా రహస్యంగా సౌజన్య ఎక్కువకాలం బ్రతకదని చెప్పేశారు. సౌజన్య వాళ్ళ అమ్మానాన్నకు ఫోన్ చేసి విషయమంతా చెప్పాడు రాజ్‌కుమార్. వాళ్ళు వచ్చి సౌజన్యను తీసుకుని వెళ్ళిపోయారు. సౌజన్యను తీసుకువెళ్ళడానికి కనీసం కారు కూడా ఏర్పాటు చేయలేదు, వందల కార్లు తన అధీనంలో ఉన్నప్పటికీ. రైల్లోనే అమ్మాయిని తీసుకుని వాళ్ళ ఊరికి బయలుదేరి వెళ్ళారు.

## కౌముది

ఇది మహావిష్ణువు చేతిలో ఉన్న గద మాదిరి ఉంటుంది. వైష్ణవాగమన పద్ధతిలో సుదర్శన హోమం చేసి, సంప్రాతాజ్యం చేసి, ఈ కౌముదిని తయారు చేస్తారు. దీనిని మెడలో ధరించడం వల్ల వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వైవాహిక సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాల విషయంలో "కౌముది"ని ధరించడం వల్ల అలాంటి దోషాలు పోయి, వివాహం జరుగుతుంది. వైవాహిక జీవితంలో ఉన్నటువంటి ఇబ్బందులు నశించిపోతాయి. అన్యోన్య దాంపత్యం ఏర్పడుతుంది. మొత్తం మీద దీనిని ధరించడం వల్ల వైవాహిక విద్యాసంబంధిత, ఉద్యోగ సంబంధిత విషయాలు అద్భుతంగా సానుకూలపడతాయి. వంశం అభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్య, ఆర్థికస్థితిగతులు మొదలైనవన్నీ లాభిస్తాయి.


ఫోన్ ద్వారా జాతకం

మీ జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు, వివాహ పొంతనలు శ్రీమతి ములుగు శివజ్యోతి గారు (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) ఫోన్‌ద్వారా తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ప్రదేశం ఉంటే సరిపోతుంది.

వివరాలకు ఫోన్ నెం : 84669 32223/ 2224/ 2225, 77318 81113, 90141 26121

ఫోన్ ద్వారా జాతకం




For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జాతకాలు – జీవితాలు

## శుక్రుడితో కలిసిన ధూమ్రకేతు ప్రభావం

మల్లేష్ విద్యావంతుడు. అభ్యుదయ భావాలు కలిగినవాడు, నిగర్వి. ఒక జాతీయ పార్టీలో జిల్లా కన్వీనర్‌గా పనిచేస్తున్నాడు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్ళడం, సందర్భం వచ్చినప్పుడల్లా ప్రభుత్వాన్ని ఇరకాట పెట్టడం, ఉద్యమాలు రాస్తారోకోలు, రైల్‌రోకోలు, నిరాహార దీక్షలు, ఇలాంటివన్నీ చాలా పట్టుదలగా చేసేవాడు. అతనికి ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషలజలో కూడా మంచి ప్రావీణ్యం ఉంది. ఈసారి లోక్‌సభ ఎన్నికలు వచ్చినప్పుడు ఇతనే ఆ జాతీయ పార్టీ తరుపున అభ్యర్థి అవుతాడు. ఎలక్షన్‌లకు ఆరు నెలలు ముందుగానే జిల్లా నాయకులు అందరూ కలిసి లోక్‌సభ అభ్యర్థిగా ఇతడినే ఖరారు చేయని అధిష్టానానికి చెప్పారు. అధిష్ఠానం కూడా ఒప్పుకోవడంతో మంచి వ్యూహరచనతో పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో ఒక పద్ధతి ప్రకారం ప్రచారం చేసుకుంటూ వెళ్తున్నాడు. జిల్లా నాయకులంతా ఇతని వెంటనే ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిని ప్రకటించింది. అతను చాలా బలవంతుడు. కానీ మల్లేష్ దూకుడు ముందు ఇతనికున్నా మంచి పేరు ఇవన్నీ కలిసొచ్చే అంశాలుగా మారాయి. ఎక్కడ మీటింగ్ పెట్టినా తండోపతండాలుగా జనం వచ్చేవాళ్ళు. చివరికి వైరిపార్టీకి అనుకూలంగా ఉన్న నియోజకవర్గాలలో కూడా ఇతని మీటింగ్‌కి భారీ ఎత్తున ప్రజలు వచ్చారు. ఎన్నికల షెడ్యూలు వచ్చేసింది. అన్ని పార్టీల ప్రచారం పతాకస్థాయికి చేరుకుంది. మల్లేష్ గెలుపు దాదాపుగా కాయమని అందరూ నిశ్చయించుకున్నారు. ఎంత మెజార్టీ వస్తుందన్నది చర్చ కానీ, అతని గెలుపు గురించి ఎవ్వరికీ ఎలాంటి సందేహం లేదు. ఇక నామినేషన్ దాఖలు చేయాల్సిన సమయం దగ్గరపడింది. అన్ని కాగితాలు, సర్టిఫికెట్‌లు అఫిడెవిట్‌లు నామినేషన్‌కు కావల్సినటువంటి అన్నికూడా మూడు సెట్లు సిద్ధంగా ఉంచుకున్నాడు. ఇక నామినేషన్ వేయాలి. ఏ రోజు నామినేషన్ వేస్తే బాగుంటుందో సిద్ధాంతి గారిని అడిగి తెలుసుకుందామని ముఖ్యులైన అనుచరులతో కలిసి సిద్ధాంతి గారి దగ్గరకు వెళ్ళాడు. సిద్ధాంతి గారు ముహూర్తం పెట్టడానికి జాతకం అడిగారు. జాతకం లేదంటే అతని పుట్టిన వివరాల ప్రకారం అప్పటికప్పుడే జాతకం వేయించారు. జాతకం పరిశీలించి సిద్ధాంతి గారు నాయనా నేను ముహూర్తం పెట్టలేను ఏమీ అనుకోవద్దు, ఇంకా ఎవరినైనా సంప్రదించండి అని స్పష్టంగా చెప్పారు. మీరు ఇలా మాట్లాడడానికి గల కారణమేమిటో చెప్పాలని గట్టిగా పట్టుబట్టాడు మల్లేష్. మేము ఎంతో ఆశపెట్టుకుని మీ దగ్గరకు వస్తే మీరు మాట్లాడే మాట ఇదేనా అని కూడా అన్నాడు. దాంతో సిద్ధాంతి గారు చెప్పారు. నీ జాతకంలో శుక్రమహర్ధశ నడుస్తోంది. శుక్రుడు అన్నివిధాలుగా యోగకారకుడే. కానీ ఇప్పుడు నడుస్తోంది శుక్ర మహర్ధశలో రవి అంతర్ధశ నడుస్తోంది. రవి నీచలో ఉన్నాడు. అయినప్పటికీ దానికి శాంతిక్రతువులు చేస్తే సరిపోతుంది. కానీ నీ జాతకంలో శుక్రుడితో ధూమ్రకేతువు అనే ఉపగ్రహం కలిసి ఉంది. ఈ కారణం చేత ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదు. అందుకే ముహూర్తం పెట్టనని సిద్ధాంతి గారు చెప్పారు. ఆయనతో వాదించి ఉపయోగం లేదని మరొక సిద్ధాంతిని కలిసి ముహూర్తం పెట్టించి, నామినేషన్ వేశాడు. ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇక ప్రచారానికి మూడు రోజులే గడువుంది. ఆ రోజు బ్రహ్మాండమైనటువంటి బహిరంగ సభ. జాతీయ పార్టీ అధ్యక్షుల ఎన్నికల ప్రచారం. జాతీయ పార్టీ అధ్యక్షుడికి ఎంతో మంచి పేరు ఉంది. ఈ ఎన్నికల్లో ఆయన ప్రధానమంత్రి అవుతారని అన్ని ప్రచారసాధనాలు విసుగు, విరామం లేకుండా చెప్తున్నాయి. వేదిక మీద జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లేష్‌ని పరిచయం చేశారు. ఇలాంటి యువకులు రాజకీయాలలోకి రావాలని అప్పుడే రాజకీయాలలో నూతనమైన చైతన్యం వస్తుందని చెప్పారు. మీరు మల్లేష్‌ని గెలిపించండి, నేను మల్లేష్‌ని కేంద్రమంత్రిని చేస్తాను, నా కేబినేట్‌లో అతనుంటాడు అని ప్రకటించాడు. జాతీయ పార్టీ అధ్యక్షులు మరొకచోట ఎన్నికల ప్రచారానికి వెళ్ళారు. ముఖ్యమైనటువంటి జిల్లా నాయకులందరూ, జిల్లా ఉపాధ్యక్షుడు సీతయ్య ఇంట్లో సమావేశమయ్యారు. అందరూ పాలిపోయిన మొహాలతో కూర్చున్నారు. ఎవ్వరిలో ఉత్సాహం లేదు. పూర్తిస్థాయిలో మద్యం సేవిస్తున్నారు. సీతయ్య చెప్పాడు, ఏడుకొండలు మల్లేష్ కేంద్రమంత్రి అయితే మన బ్రతుకు బస్టాండే, ఎలాగైనా సరే వీడు గెలవకుండా చూడాలి, అదేమాట అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎలా ఓడించాలో ప్రణాళిక రచిస్తున్నారు. మల్లేష్ సామాజికవర్గం ఓట్లు అక్కడ తక్కువ. మల్లేష్ ప్రత్యర్థికి చెందిన సామాజిక వర్గం ఓట్లు ఎక్కువ. సీతయ్య ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి దుష్టచతుష్టయం ఎన్నికలలో సాధారణంగా చేసే ఫార్మాల్టీస్ చేయలేదు. అందరినీ విసుక్కోవడం, డబ్బులు ఇవ్వకపోవడం, తాగుడికి, భోజనాలకు డబ్బులు ఇవ్వకపోవడం ఇలా ఎన్నెన్నోరకాలైన విషయాలున్నాయి ఓటర్లను ప్రభావితం చేసేవి. అవేమీ లేకుండా చేశారు దుష్టచతుష్టయం. ఇక చివరికి అధిష్ఠానం పంపించినటువంటి డబ్బులతో ఓటర్లకి ఒక్కొక్క ఓటుకి కనీసం వెయ్యి రూపాయలు ఇవ్వాలి. డబ్బులు మొత్తం బీరువాలో సర్దేశారు. ఎవ్వరికీ ఒక్క నయా పైసా కూడా ఇవ్వలేదు. అధిష్ఠానం పంపించిన డబ్బులలో కొంతభాగం మల్లేష్ ప్రత్యర్థి శ్రీహరికి ఇచ్చారు. మేము డబ్బులు పంచట్లేదు, నువ్వు డబ్బులు పంచు, అందరూ నీకే ఓటేస్తారు అని ఓ సలహా కూడా ఇచ్చారు. అందరూ కులప్రాతిపదికన కుమ్మక్కయ్యారు. మన సామాజికవర్గానికి చెందిన శ్రీహరిని గెలిపించుకోవాలి, మల్లేష్ గెలిస్తే మనకేమీ వస్తుంది, వీడు ఒకసారి కేంద్రమంత్రి అయ్యాడంటే మన సామాజిక వర్గానికి రాజకీయంగా ఒక్క పదవి రాదు అని ఎక్కడికక్కడ ఫోన్‌లు చేసి, తిరిగి ప్రచారం చేసేశారు. మూడు నాలుగు చోట్ల కులసమావేశాలు పెట్టి మన కులానికి మల్లేష్ గెలిస్తే చాలా దెబ్బ, కాబట్టి మన సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికి ఓట్లు వేద్దామని నిర్ణయించుకున్నారు. మొత్తంమీద పోలింగ్ రెండు రోజులు ఉందనగా అందరికీ వీళ్ళ మెసేజ్ వెళ్ళిపోయింది. మల్లేష్ పక్కన తిరిగేవాళ్ళు కూడా శ్రీహరికే ఓట్లు వేశారు. శ్రీహరికి సామాజిక వర్గం ఓట్లన్ని శ్రీహరికే పడ్డాయి. కొనుగోలు చేసిన ఓట్లు కూడాను, తొంబైశాతం శ్రీహరికే పడ్డాయి. మల్లేష్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు, మందు ఇవ్వలేదని, డబ్బులు ఇవ్వలేదని. వాళ్ళు కూడా వ్యతిరేకం చేశారు. పోలింగ్ అయిపోయింది, అందరూ టైట్ ఫైట్ అని భావిస్తున్నారు. పోల్ సర్వేలు కూడా నెక్ టు నెక్ ఫైట్ అని చెప్పాయి. ఇక కౌంటింగ్ రోజు రానే వచ్చింది. కౌంటింగ్‌లో మొదటి రెండు రౌండ్లు మల్లేష్ ఆధిక్యంతో ఉన్నాడు. చివరి దాకా లెక్కించేసరికి శ్రీహరి ఎనభై ఐదు వేల ఓట్ల మెజార్టీతో గెలిచాడు. కేంద్రమంత్రిని చేస్తానన్న అధ్యక్షుడి మాట, శుక్రుడితో కలిసిన ధూమ్రకేతు ఈ రకమైనటువంటి పరాజయానికి కారణమయ్యాయి.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జాతకాలు - జీవితాలు

## కుజ మహర్దశ ప్రభావం

మాధవరావు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి. రిటైర్డ్ అయిన తర్వాత స్వంత ఊళ్ళో ఉండి వ్యవసాయం చేసుకుంటున్నాడు. వాళ్ళ పూర్వికుల వల్ల వచ్చినటువంటి ఇరవై ఐదు ఎకరాల మాగాని, ఐదెకరాల మామిడి తోటను సాగు చేసుకుంటూ ఒక ప్రశాంతమైన వాతావరణంలో క్రమశిక్షణగా జీవిస్తున్నాడు. భార్యాబిడ్డలు పట్టణంలోనే ఉన్నారు. పిల్లల చదువు ఇంకా పూర్తికాలేదు. సజావుగా దొర్లిపోతున్న కాలం ఎప్పుడ సజావుగా ఉండదు. మధ్యమధ్యలో ఒడిదుడుకులు సాధారణంగా వస్తుంటాయి. **మాధవరావు జాతకంలో చంద్రుడు నీచభంగరాజయోగంలో ఉన్నాడు. అదే దశ నడుస్తోంది.** మాధవరావుకి ఒక చెప్పలేనటువంటి ఇబ్బంది ఏర్పడింది. మామిడి తోటలో కాయలు బాగా కాస్తున్నాయి. దిగుబడి బాగుంది. ఈ మామిడికాయ చెట్లకు ప్రతిరోజూ రాళ్ళు పడుతున్నాయి. ఆ చుట్టుప్రక్కల ఉన్న పిల్లజెల్లా, పెద్దవాళు అందరూ రాళ్ళేసి చెట్లను కొట్టడం, గోడదూకి తోటలోకి వచ్చి మామిడికాయ తీసుకుని పోవడం, అడ్డుకున్న కూలీలను నాలుగు పీకటం పరిపాటిగా తయారైంది. మాధవరావు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నా ఏ రకమైన మంచిఫలితాలు రావడం లేదు. పూర్తిగా విసిగిపోయి ఈ రాళ్ళదెబ్బల తాటికి తట్టుకోలేక పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చాడు. పోలీస్ స్టేషన్‌లో పని కాకపోగా, అవమానాల పాలయ్యాడు. మేము కేసులన్నీ పక్కనపెట్టి మీ తోటకు కాపలా కాయాలా ? నీకంటికి మేము ఎలా కనబడుతున్నాము, మామిడి చెట్ల మీద రాళ్ళు పడడం చాలా సహజమైన విషయం. ఇవన్నీ చిన్నపిల్లల చేష్టలకిందే పరిగణించాలని కానీ హత్యనేరం క్రింద కేసు నమోదు చేయలేము కదా. ప్రభుత్వ ఉద్యోగం చేసిన నువ్వు ఏమాత్రం కామన్‌సెన్స్ లేకుండా మాట్లాడుతున్నావు. పైగా దిక్కుమాలిన కంప్లైంట్ ఒకటి రాసి ఇస్తావా ? ఇది మా వాళ్ళ అయ్యే పనికాదు, నీకు దిక్కున్న చోట చెప్పుకో దాంతో మాధవరావు పూర్తిగా మనోబలాన్ని కోల్పోయాడు. మామిడి చెట్లకు వేసిన రాళ్ళు ఇంట్లోకి కూడా వచ్చి పడ్తున్నాయి. ఇక చివరికి మామిడి చెట్లు మొత్తం కొట్టేసి, అది కూడా వరిచేను క్రింద మారుద్దామని నిర్ణయించుకున్నాడు. ఇది జరిగినటువంటి ఒకవారం తర్వాత తోటలో కూర్చొని ఉంటే ఒక బైరాగి వచ్చాడు. అయ్యా జ్యోతిష్యం చెబుతాను. మీకు ఉన్న సమస్యలకు, మీ కష్టాలకు తగిన నివారణోపాయాలు చెబుతాను. ఒక ఐదు రూపాయలు ఇస్తే చాలు అన్నాడు. జేబులో ఐదు రూపాయలు తీసి ఇచ్చాడు, మాధవరావు. బైరాగి చేయి చూసి బాల్యం నుండి జరిగిన అన్ని సంఘటనలు చెప్పాడు. ప్రస్తుతం ఉన్న సమస్య కూడా చెప్పాడు. దాంతో మాధవరావుకి ఆ బైరాగి మీద విశేషమైన గౌరవం ఏర్పడింది. తనతోపాటే భోజనానికి పిలిచాడు. ఇద్దరూ భోజనం చేస్తూ లోకాభిరామాయణం మాట్లాడుకుంటూ ఉన్నారు. భోజనం అయిన తర్వాత ఈ మామిడి చెట్ల వల్ల కలుగుతున్న మానసిక వ్యధ గురించి, పోలీస్ స్టేషన్‌లో జరిగిన అవమానం గురించి ఊరి పెద్దలు కూడా ఈ అక్రమాన్ని ఖండించకపోవడం, ఇలా అన్ని విషయాలు చెప్పాడు. బైరాగి పదినిమిషాల పాటు దీర్ఘంగా ఆలోచన చేశాడు. తర్వాత దానికి పరిష్కారమార్గం ఒక్కటే ఉందని చెప్పి, ఆ పరిష్కారమార్గాన్ని మాధవరావుకి చెప్పాడు. ఇదంతా పూర్తయ్యే వరకు నువ్విక్కడే ఉండాలని బైరాగిని కోరాడు మాధవరావు. సరేనన్నాడు బైరాగి. ఒక పదిరోజులు గడిచాక రాత్రిపూట మామిడి చెట్టుపైన తెల్లగుడ్డలు కట్టుకున్న ఒకస్త్రీ, జుట్టు విరబోసుకుని వచ్చేపోయేవాళ్ళని పిలుస్తుంది కీచు గొంతుతో. దాంతో చాలామంది భయపడి పరుగెత్తారు. కాస్త గుండెధైర్యం ఉన్నవాళ్ళు పరీక్షించి చూశారు. ప్రతిరోజూ అర్ధరాత్రి పూట చెట్టుకొమ్మల్లోకి దెయ్యం రావడం, అందరినీ పిలవడం జరుగుతూ ఉంది. కొద్దిపాటి ధైర్యం ఉన్నవాళ్ళు కూడా వెన్నులో చలిపుట్టి, కనిపించిన దిక్కుకల్లా పరుగెత్తారు. ఊరు పెద్దలు కూడా దీనిగురించి కొంచెం ఆలోచన చేశారు. ఇంకో వారం తర్వాత మరో చెట్టుమీద తెల్లవస్త్రలు కట్టుకొని, జుట్టు విరబోసుకుని, వచ్చేపోయేవాళ్ళను పిలుస్తోంది మరో దెయ్యం. చుట్టుప్రక్కల ఊళ్ళలో కూడా ఇదే పెద్ద టాపిక్ అయ్యింది. పగలు పూట కూడా మామిడితోట పక్కనున్న రోడ్డు నుండి వెళ్ళే వాళ్ళుకూడా తక్కువయ్యారు. రెండు సినిమాహాల్స్ కి సంబంధించిన కలెక్షన్స్ పూర్తిగా డౌన్ అయ్యాయి. సెకండ్ షో కి జనమే రావడం లేదు. ఇలా ఊరంతా దెయ్యాల ఫీవర్‌లో ఉంది. ఒకరోజున పదిమంది కుర్రాళ్ళను తీసుకుని, ఊరిపెద్దలు కర్రలతో తోటవైపు బయలుదేరారు, అప్పుడు సమయం అర్ధరాత్రి 12.05 ని॥లు. ఎక్కడ దెయ్యమని చూస్తున్నారు, రెండు దెయ్యాలు కనబడ్డాయి. కిచకిచ నవ్వుతున్నాయి. పొడవైనటువంటి గోళ్ళతో ఉన్న చేతులతో రమ్మని పిలుస్తున్నాయి. అంతటితో చాలనట్లు ఊరిపెద్దల మీదకి, ఆ వచ్చినవాళ్ళ మీదికి మామిడి కాయలు విసిరేస్తున్నాయి. రెండు దెయ్యాలు విపరీతమైన వేగంతో చెడామడా విసురుతున్న మామిడికాయలతో ఆ ప్రాంతమంతా భయకంపితమైంది. ఊరుపెద్దలు, వచ్చినటువంటి కుర్రాళ్ళు పొలాలకు అడ్డంపడి పరుగెత్తారు. ఇక మామిడితోట ప్రాంతంలోకి కానీ, మామిడితోటకి వెళ్ళే రోడ్డుమీదకు కానీ జనం, పిల్లలు రావడం మానేశారు. రాత్రి పదిగంటలకే ఇంట్లో తలుపేసుకుని పిల్లలను దగ్గర పడుకోబెట్టుకొని భయంభయంగా ఉన్నారు. మామిడితోట పరిసర ప్రాంతాలకు కనీసం ఒక్కరంటే ఒక్కరు రావడం మానేశారు. చుట్టూ తిరిగి వేరే రోడ్డున వెళ్తున్నారు. అది దెయ్యాల మామిడితోటగా పేరుపడింది. మొత్తంమీద మామిడితోటను కాపాడడానికి మాధవరావుకి ఇచ్చిన మాట తప్పకుండా బైరాగి ఈ నాటకమంతా ఆడించాడు. మాధవరావు సమస్య పరిష్కారమైంది. బైరాగికి పెద్దమొత్తంలో డబ్బులు ఇచ్చాడు. మాధవరావు ప్రశాంతంగా పడుకుంటున్నాడు, చక్కగా వ్యవసాయం చేసుకుంటున్నాడు. దాంతో పోలీసులకు కూడా పరోక్షంగా సిగ్గుపోయింది. పోలీస్ బీట్ కూడా మామిడితోట వైపుకి రావడం లేదు. మాధవరావు జాతకంలో కుజ మహర్ధశలో రావడంతో ఈ సమస్య పరిష్కారమైంది.

జాతకాలు - జీవితాలు

## గుళిక - దూమ్రకేతు ఉపగ్రహ ఫలితాలు

సుబ్బారాయుడు మెడికల్ రిప్రజంటేటివ్, మూడు జిల్లాలకు సంబంధించిన కంపెనీ విషయాలు, సేల్స్ ప్రమోషన్ ఇవన్నీ ఒక్కడే చూసేవాడు. నెలలో కనీసం పదిరోజుల నుండి పదిహేను రోజుల వరకు ఊళ్ళు తిరగడానికి అద్దెకారులో వెళ్ళేవాడు. ఈ అద్దెకార్లకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉందని, హెడ్ ఆఫీస్ సిఇఓ మోహన్‌రావు కంపెనీ తరఫున కారు కొని సుబ్బారాయుడికి ఇచ్చాడు. సుబ్బారాయుడు నిజాయితీపరుడు. కష్టపడి పనిచేస్తాడు. కంపెనీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాడు. కంపెనీకి కూడా

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

మంచిఫలితాలు, సేల్స్ రెట్టింపు కావడం జరిగింది. ఈ సుబ్బారాయుడికి ఒక బలహీనత ఉంది. అయిందానికి, కానిదానికి సెల్‌ఫోన్ దగ్గర పెట్టుకొని గంటలు గంటలు మాట్లాడడం. మూడు సెల్‌ఫోన్‌లు మేంటేన్ చేసేవాడు. సుబ్బారాయుడి జాతకంలో రవిమహర్దశ నడుస్తోంది. రవి దూమ్రకేతు, గుళికా అను ఉపగ్రహాలతో కలిసి ఉన్నాడు. దీని వల్ల రవి దశ ప్రారంభమైనప్పటి నుండి ఏదో ఒక రకమైన అనారోగ్యం, ఆర్థికనష్టం, తగాదాలు, వివాదాలు, నరఘోష, బంధువులతో శత్రుత్వం, ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం లేకపోవడం, అప్పులు ఎక్కువ కావడం, ఇలాంటివన్నీ జరుగుతున్నాయి. ఓ రోజు ఉదయం క్యాంప్‌కి బయలుదేరాడు, విజయవాడ నుండి ఒంగోలుకి వెళ్తున్నాడు. ఈ సెల్‌ఫోన్‌ల పిచ్చి ఎంతగా ఉన్నా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడేవాడు కాదు. మరి ముఖ్యమైన ఫోన్ అయితే కారు పక్కకు తీసి, మాట్లాడేవాడు. ఆ రోజు ఒంట్లో పెద్దగా ఓపిక లేదు. క్యాంప్‌కి వెళ్ళవలసింది ముఖ్యమైన పని. డ్రైవర్ రాలేదు. అందుకని సెల్ఫ్ డ్రైవింగ్ తప్పలేదు. చిలకలూరిపేట దాటిన తర్వాత మార్టూరు దగ్గర ముఖ్యమైన ఫోన్‌కాల్ వచ్చింది. అది హెడ్ ఆఫీస్ నుండి. కారు పక్కన ఆపి, ఫోన్‌కాల్‌కు ఆన్సర్ చేస్తున్నాడు. ఐదు నిమిషాల తర్వాత ఆగి ఉన్న సుబ్బారాయుడి కారుని వెనక నుండి లారీ ఢీకొట్టింది. లారీ డ్రైవర్ పూర్తిస్థాయిలో తాగి ఉన్నాడు. సుబ్బారాయుడి కారు పక్కనే ఉన్న చెట్టుకి కొట్టుకుని రెండు ముక్కలైంది. కార్‌లో మంటలు వ్యాపించాయి. చుట్టుప్రక్కల వాళ్ళందరూ గుమిగూడి సుబ్బారాయుడిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు, ఇంతలో పోలీస్‌లు, ఫైర్‌ఇంజన్ రావడం జరిగింది. అతికష్టం మీద మంటలు ఆర్పి, సుబ్బారాయుడిని బయటకు తీశారు. హుటాహుటిన చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సుబ్బారాయుడి శరీరం 90% కాలిపోయింది. డాక్టర్‌లు ప్రాణం లేదని చెప్పారు. గ్రహదశలు బాగాలేకపోతే మనం సక్రమంగా ఉన్నా మరొకరి తప్పిదం వల్ల ఘాతుకాలు సంభవించే అవకాశం స్పష్టంగా ఉంది.

2) అవంతి యం.బి.బి.యస్ పాసైంది. హైదరాబాద్‌లో పేరుమోసిన ఒక మెడికల్ కాలేజీలో పి.జి. చేస్తుంది. రోజు హన్మకొండ నుండి హైదరాబాద్ రావడం, వెళ్ళడం జరుగుతుంది. ఒకరోజు మామూలుగానే హన్మకొండ నుండి హైదరాబాద్ బయలుదేరింది. ఎప్పుడు టిఫిన్‌చేసి, కాఫీ తాగి, ప్రయాణం అయ్యేది అవంతి. ఆ రోజు కొంచెం లేట్ అవ్వడం వల్ల టిఫిన్ తినకుండా, కాఫీ మాత్రమే తాగి బయలుదేరింది. హైదరాబాద్‌కి ఒక పాతిక కిలోమీటర్ల దూరంలో ఉండగా కడుపులో కాఫీ తిప్పి, వాంటింగ్ సెన్సేషన్‌గా మారింది. ఇక తప్పని పరిస్థితిలో బస్సు కిటికి వెనకకు తోసి, తయ బయటకు పెట్టి వాంతి చేసుకుంటుంది. తర్వాత మళ్ళీ సీట్లో కూర్చొని, తనతో తెచ్చుకున్న మంచినీళ్ళు తాగి, ప్రయాణం చేస్తుంది. మళ్ళీ తీవ్రమైన వాంటింగ్ సెన్సేషన్ వచ్చింది. మళ్ళీ కిటికి డోర్ తెరిచి, తల బయటకు పెట్టి వాంతి చేసుకుంటుంది. అటుగా వస్తున్న టిప్పర్ అవంతి తలను కొట్టేసింది. తలకాయ బయట రోడ్‌మీద పడింది, మొండెం సీట్లో పడింది. ప్రాణం పోయిందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అవంతి జాతకంలో కుజుడితో కలిసిన మాంది ఈ రకమైన దుర్యోగాన్ని కుజుడి ద్వారా సంప్రాప్తం చేసాడు. ఉపగ్రహాలు స్వతంత్రించి మంచి,చెడులకు కారణం కాకపోయినా ఆ రకమైన ఫలితాలను ఇవ్వలేకపోయినా తాము కలిసి ఉన్నటువంటి గ్రహం ద్వారా తాము అనుకున్న ఫలితాలను ఇప్పిస్తాయి. అన్ని గ్రహాలకు ఈ సూత్రం వర్తిస్తుంది. ఉపగ్రహాల ఫలితంతో సంబంధం లేనివాడు, స్వతంత్రమైన ఫలితాలను మాత్రమే ఇచ్చేటివాడు శనిభగవానుడు ఒక్కడే. అంతరిక్షంలో కనబడే మృగవ్యాదరుద్రుడు ఏకాదశ రుద్రుడులలో ఒకడు. ఈ మృగవ్యాదరుద్రుడు జన్మచక్రాన్ని అనుసరించి, గోచారాన్ని అనుసరించి, శుభాశుభా ఫలితాలను ఇవ్వగలిగిన శక్తికలిగినవాడు. ఈ రుద్రుడి ఫలితాలు ఏ విధంగా ఉంటాయో వీరశైవ రుద్రాధ్యాయం" అనే పుస్తకంలో స్పష్టంగా వివరించడం జరిగింది. ఇది ప్రస్తుతం ప్రింటింగ్‌లో లేదు. పురాతన గ్రంథంలో చేతివ్రాతతో వ్రాసి, గ్రంథస్తం చేయడం జరిగింది. కొన్నిరకాల అంశాలు, కొన్ని విషయాలు, కొన్ని సూత్రాలు, తాళపత్ర గంథాలలో కూడా నిక్షిప్తం చేయబడినవి. కనుక జాతకచక్రం పరిశీలించినప్పుడు మృగవ్యాదరుద్రుడు సంచారాన్ని అనుసరించి ఫలితాలు చెబితే జ్యోతిష్యశాస్త్ర ఫలితాలలో మరింత స్పష్టత వస్తుంది.

జాతకాలు – జీవితాలు

రఘురామ్ సునీత ఇద్దరూ భార్యాభర్తలు. ఇద్దరు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. వాళ్ళకి ఆరు సం॥రాల అబ్బాయి ఉన్నాడు. అబ్బాయి పేరు వేణు. జీవితం సజావుగా సాగిపోతుంది. ఓ రోజు వీకెండ్ సందర్భంగా ఎప్పుడు వెళ్ళినట్టే టూరిజం స్పాట్‌కి వెళ్ళారు. పొద్దటి నుండి మధ్యాహ్నం వరకు అన్నిరకాల కార్యక్రమాలలో పాల్గొన్నారు. సాయంత్రం స్విమ్మింగ్‌పూల్‌లో ఈతలు కొడ్తున్నారు. సునీత, వేణు స్విమ్మింగ్ పూల్ బయట ఉన్నారు. రఘురామ్ స్విమ్మింగ్ చేస్తున్నాడు. స్విమ్మింగ్ అయిపోయాక బయటకు వచ్చి ఒళ్ళు తుడుచుకుంటున్నాడు. ఇంతలో వేణు స్విమ్మింగ్‌పూల్‌లో దిగి ఆడుతున్నాడు. క్షణం క్షణం గడిచేటప్పటికీ స్విమ్మింగ్‌పూల్‌లో గొంతులోతు నీళ్ళవరకు వెళ్ళాడు. యథాలాపంగా రఘురామ్ స్విమ్మింగ్‌పూల్‌లో ఉన్నటువంటి వేణుని చూశాడు, షాక్ కొట్టినట్టైంది, అదిరిపోయాడు, భయపడిపోయాడు. ఒక ఊపులో స్విమ్మింగ్‌పూల్‌లోకి దూకి, వెణుని రెక్క బట్టుకుని పైకి తీసుకువచ్చాడు. ఆవేశంలో వేణుని నాలుగైదు దెబ్బలు కొట్టాడు, స్విమ్మింగ్‌పూల్‌లోకి ఎందుకు దిగావు అని ? భార్య సునీతను కూడా తిట్టాడు. పిల్లవాడు ఎటుపోతున్నాడో చూస్కో అక్కర్లేదా ? ఏం చేస్తున్నావు అని. దాంతో సునీతకు కోపం, అవమానం రెండు కలగాబులగంగా వచ్చయి. నాకేం తెలుసు వీడు ఇలా చేస్తాడని అని గట్టిగా అరిచింది. సునీత కూడా పిల్లవాడిని నాలుగు దెబ్బలు కొట్టింది. పిల్లవాడు గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. ఒక గంట తర్వాత మామూలు స్థితికి వచ్చాడు. పిల్లవాడికి కావల్సినవన్ని కొనిపెట్టి, గారాబం చేసి, అలా నీళ్ళలోకి వెళ్లకూడదు నాయనా అని మెల్లిగా చెప్పి, ఇంటికి చేరారు. పిల్లవాని కొట్టే పరిస్థితి వచ్చినందుకు రఘురామ్ ఎంతో బాధపడ్డాడు. సునీత కూడా బాధపడి కన్నీళ్ళు పెట్టుకుంది. యథా ప్రకారం మరుసటి రోజు పిల్లవాడు స్కూల్‌కి వెళ్ళాడు. టీచర్ అడిగింది, చెంపల మీద ఆ దెబ్బలు ఏమిటి ? అని. వేణు జరిగింది చెప్పాడు. టీచర్ చొక్కా విప్పదీసి చూసింది. వీపుమీద దెబ్బలు స్పష్టంగా కనబడుతున్నాయి. చిన్నపిల్లవాడు లేత చర్మం, దెబ్బలు బాగా కందినట్లుగా కనబడ్డాయి. టీచర్ వెంటనే పోలీస్ కంప్లైంట్ ఇచ్చింది. పోలీసులు వచ్చి విచారణ చేశారు. ఆ దేశంలో పిల్లలను కొట్టడం పెద్ద నేరం. రఘురామ్, సునీత ఇచ్చిన వివరణ పోలీసులకు నచ్చలేదు. కోర్టుముందుకు హాజరుపరిచారు. జడ్జీ గారు విషయమంతా విని రఘురామ్‌కి సునీతకు మూడు సం॥రాలు జైలుశిక్ష విధించారు. మాంది, దూమ్రకేతు అను ఉపగ్రహాల వల్ల ఈ దుర్యోగం కలిగింది. బంధువులందరూ లబోదిబమని మొత్తుకున్నారు, పిల్లవాడిని వాళ్ళ సంరక్షణలో ఉంచుకున్నారు. పై కోర్టుకు వెళ్లినా ఫలితం లేకుండా పోయింది. క్షమాభిక్ష కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కఠినమైనటువంటి ఉపగ్రహ గ్రహస్థితి ఇలాంటి విధివ్రాతకు కారణమయ్యాయి.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

జాతకాలు - జీవితాలు

## ఉపగ్రహాలు ఇచ్చే దుర్యోగాలు

గంగారామ్ కోటీశ్వరుడు. యం.ఎల్.ఏ గా ఉన్నాడు. నాలుగు సార్లు ఎం.ఎల్.ఏగా గెలిచనటువంటి రాజకీయ చరిత్ర ఆయనది. ఎప్పుడు గెలిచినా పార్టీ అధికారంలోకి రాలేకపోవడం, ఈయన ప్రతిపక్షానికే పరిమితం కావడం జరుగుతుంది. ఇతను పెద్ద ఫ్యాక్షన్ లీడర్. ఇతనిమీద ఎన్నో కేసులు ఉన్నాయి. ఇతనిని కలవాలంటే ఐదంచెల సెక్యూరిటిని దాటి వెళ్ళాలి. ఈయన ఇంటికి చుట్టుప్రక్కల ఇల్లేమీ ఉండవు. యాభై ఎకరాల భూమిలో మధ్యలో పెద్ద భవంతి. చుట్టూ రాతిబండలతో నిర్మించిన గోడ. అక్కడంతా తుపాకులు చేతబూని కాపలా కాసే పఠిష్టమైనటువంటి సెక్యూరిటి ఉంది. గంగారామ్ ఎంతమందిని చంపించాడో, ఎన్ని కుటుంబాలను నాశనం చేశాడో అతనికే తెలియదు. అతనొక ప్రాంతీయ పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నాడు. ప్రాంతీయ పార్టీ కార్యాలయంలో బ్రహ్మయ్య అనే అటెండర్ ఉన్నాడు. ఎప్పటినుండో అంటే దాదాపుగా చిన్నతనం నుండి బ్రహ్మయ్య కుటుంబం వాళ్ళ నీడలో కాలం వెళ్ళదీస్తుంది. ఆ రకమైన నమ్మకం ఉండబట్టి బ్రహ్మయ్య జిల్లా పార్టీ కార్యాలయానికి పి.ఆర్.ఓ గా ఉన్నాడు. అన్నిరకాల పనులు చేసేవాడు. అతనికి తీవ్రమైనటువంటి మద్యం పిచ్చి ఉంది. ఎప్పుడూ తాగి కార్యాలయంలో ఓ మూల పడుకుని ఉండేవాడు. ఫోన్‌లు వచ్చినా, ఎవరైనా కార్యాలయానికి వచ్చినా బాధ్యతగా ప్రవర్తించేవాడు. కాకపోతే ఇతను తాగి తాగి బ్రహ్మయ్యకు పొట్ట బాగా ముందుకు వచ్చింది. దాంతో అందరూ బాణకడుపు బ్రహ్మయ్య అనేవాళ్ళు. కాలం గడుస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసింది. గంగారామ్ ఎప్పటిలాగే నామినేషన్ వేయడానికి సిద్ధమవుతున్నాడు. అయితే అక్కడొక చిన్న ఇబ్బంది వచ్చింది. ఒకే పార్టీ తరుపున మరొకళ్ళు డమ్మీగా నామినేషన్ వేయాలి. ఎందుకంటే ఏ కారణం చేతనైనా పార్టీ అభ్యర్థి అంటే గంగారామ్ నామినేషన్ తిరస్కరించబడితే డమ్మి క్యాండిడేట్‌గా నామినేషన్ వేసినవాడు పార్టీ అభ్యర్థి అవుతాడు. ఈ రూలు దేశమంతా ఉన్నదే. కాకపోతే గంగారామ్‌తో కలిసి డమ్మి నామినేషన్ వేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. వాళ్ళందరికీ గంగారామ్ అంటే ఉన్నటువంటి భయం, భక్తి అలాంటివి. అందరూ కలిసి బ్రహ్మయ్యకు నెత్తిన నీళ్ళుపోసి, మత్తు దిగినతర్వాత స్నానం చేయించి, నామినేషన్ పత్రాల మీద సంతకాలు చేయించారు. బ్రహ్మయ్యకు ఇదేమీ అర్థం కావడం లేదు. అంతా అయోమయంగా ఉంది. వేసుకున్న మందు దిగిపోయింది. దాంతో కొంత కోపంగా, చికాకుగా ఉన్నాడు. కలెక్టర్ ఆఫీస్‌కి వెళ్దామని పిలిచారు. కలెక్టర్ ఆఫీస్‌కి నేను రాను, ముందు నాకొక క్వార్టర్ మందు కావాలి అన్నాడు. వాడి బొందమీద ఒక క్వార్టర్ బాటిల్ పడేయండ్రా అని ఒక చోటా నాయకుడు తిట్టాడు. తిట్టినా బ్రహ్మయ్యలో చలనం లేదు. క్వార్టర్ బాటిల్ వచ్చేంత వరకు ఉండి, అది తీసుకుని హుషారుగా కలెక్టర్ ఆఫీస్‌కి బయలుదేరి, డమ్మి క్యాండిడేట్‌గా నామినేషన్ వేశాడు. మళ్ళీ కార్యాలయానికి వచ్చి ఫుల్‌గా తాగి పడుకున్నాడు. నామినేషన్‌ల పరిశీలన, నామినేషన్‌ల స్క్రుటిని జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ ఆఖరిరోజు బ్రహ్మయ్య స్పృహలో లేనంత ఇదిగా తాగాడు. మిగతా వాళ్ళు కూడా పెద్దగా పట్టించుకోలేదు. అదేమి పెద్ద విషయం కాదన్నట్లుగా మరిచిపోయారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అధికారులు వచ్చినటువంటి నామినేషన్లను పరిశీలిస్తున్నారు. ఆ రోజు మధ్యాహ్నం సరిగ్గా పన్నెండు గంటలైంది. ఇంతలో ఒక పిడుగులాంటి వార్త. రాష్ట్రం మొత్తం అట్టుడికిపోయింది. గంగారామ్ నియోజకవర్గం ధనవరం ఆహాకారాలతో దద్దరిల్లిపోయింది. ఎక్కడ చూసినా ఆవేదన, ఎక్కడ చూసినా విధ్వంసం, రోడ్లమీద కొట్లాటలు, ఒకళ్ళమీద ఒకరు రాళ్ళు విసురుకోవడం, పోలీసులు అదుపు చేయలేకపోవడం, దుకాణాలు బస్సులు దగ్ధమవుతున్నాయి. ఆ చుట్టుప్రక్కల ఊళ్ళు అన్నీకూడా భూకంపం వచ్చినట్లు ఊగిపోతున్నాయి. ఎక్కడ చూసినా భయం, దుఖం. ఇక అసలు విషయం ఏమిటంటే గంగారామ్‌కు ఒక హత్యకేసులో హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఎన్నికల అధికారులు రిటర్నింగ్ ఆఫీసర్ గంగారామ్ నామినేషన్‌ని తిరస్కరించారు. జైలుకు వెళ్ళాల్సివస్తుందన్న భయంతో గంగారామ్ అజ్ఞాతవాసంలోకి వెళ్ళాడు. బ్రహ్మయ్య పార్టీ అభ్యర్థి అయ్యాడు. పార్టీ సింబల్ కూడా అతనికే వచ్చింది. ఇక అందరూ పార్టీ తరుపున ఎవరో ఒకరు ఉండాలి కాబట్టి ఉన్నాడు అని విధిలేని పరిస్థితిలో బ్రహ్మయ్యని గెలిపించారు. బ్రహ్మయ్య ఎం.ఎల్.ఎ అయ్యాడు. మంత్రివర్గ నిర్మాణంలో బ్రహ్మయ్య సామాన్యవర్గానికి చెందినవారెవరూ లేరు. దీవిటి పెట్టి వెతికినా ఒక్కడు కనబడలేడు, పోనీ ఎం.ఎల్.సి అభ్యర్థిని మంత్రిగా చేద్దామనుకున్నా, ఆ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి ఎవరూ లేరు. ఇక తప్పనిపరిస్థితిలో బ్రహ్మయ్యనే క్యాబినేట్‌లోకి తీసుకున్నారు. బ్రహ్మయ్య జాతకంలో ఉచ్చస్థితిలో ఉన్నటువంటి రవి మహర్దశ నడుస్తోంది. అంతకంటే మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఉపగ్రహ ఫలితాలు గంగారామ్ కొంపదీసాయి. సుప్రీమ్‌కోర్టులో కూడా గంగారామ్‌కు యావజ్జీవ కారాగార శిక్ష ఖరారైంది. జాతకంలో నవగ్రహాల ప్రభావమే కాకుండా కొన్ని ఉపగ్రహాల ఫలితం కూడా ఉంటుందని అనేక జాతకాలలో పరిశీలించడం జరిగింది.

జాతకాలు - జీవితాలు

## ద్రోణాచార్యులు

ద్రోణాచార్యుడు నిమిత్తమాత్రుడు. మహాభారతంలో చెప్పబడిన మహావీరులలో కారణజన్ములలో ఒకరు ద్రోణాచార్యులవారు. మహాపరాక్రమశాలి. అస్త్రవిద్యా దురంధరుడు. కౌరవులకు, పాండవులకు విలువిద్య నేర్పిన గురువు. ఈయన కష్టకాలంలో ఉన్నప్పుడు ద్రోణాచార్యుని శక్తిని, పరాక్రమాన్ని తెలుసుకుని, కొలువులో గౌరవమైనటువంటి గురుస్థానాన్ని ఇచ్చాడు, ధృతరాష్ట్రుడు. పాండవులకు, కౌరవులకు విలువిద్య నేర్పుతున్న సందర్భంలో ఏకలవ్యుడు ద్రోణాచార్యుల వారికి నమస్కరించి నాక్కూడా విలువిద్య నేర్పమని కోరాడు. ద్రోణాచార్యుడు అందుకు తిరస్కరించాడు. ఏకలవ్యుడు పట్టుదలతో ద్రోణాచార్యుల వారిని మనసులో నిలుపుకొని అఖండమైన విలువిద్య ధృనీకరుణిగా ఎదిగాడు. అన్నిరకాల విలువిద్య సంబంధమైన మెలుకువలు తెలుసుకున్నాడు. విలువిద్యలో సాటిలేని వీరుడిగా ఆకాశమంతా ఎత్తుకు ఎదిగాడు. ఒక సందర్భంలో ద్రోణాచార్యుల వారు కౌరవులు, పాండవులు ఏకలవ్యుని పరాక్రమం చూసి, విలువిద్య కౌశలం చూసి ఆశ్చర్యపోయారు. మనసులోనే ద్రోణాచార్యుల వారిని ప్రతిష్ఠించుకుని విలువిద్య నేర్చుకున్నాను కావున నేను గురుదక్షిణ ఇవ్వాలని భావిస్తున్నాను అని ఏకలవ్యుడు బావించాడు. అదే విషయాన్ని ద్రోణాచార్యుల వారికి వినయంగా తెలియజేశాడు. గురుదక్షిణగా కుడిచేతి బొటనవేలిని అడిగారు ద్రోణాచార్యులు. క్షణం కూడా ఆలోచించకుండా బొటనవేలిని కోసి గురుదక్షిణగా సమర్పించాడు ఏకలవ్యుడు. ఈ నేపథ్యంలో తెలిసినవాళ్ళు, తెలియనివాళ్ళు ద్రోణాచార్యుల వారిని అనేకరకాలుగా విమర్శించారు. విలువిద్యనేర్పడానికి కానీ అన్య కులస్థులు విలువిద్య నేర్చుకోవడానికి కానీ, వీలులేదని మహారాజు

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ధృతరాష్ట్రుల వారి ఆజ్ఞ. ఆయన ఆజ్ఞ మేరకే ద్రోణాచార్యులవారు నడుచుకున్నారు. చివరికి కురుక్షేత్ర మహాసంగ్రామంలో యుద్ధం చేయడానికి ఇష్టం లేకపోయినా ద్రోణాచార్యుల వారు పాండవుల మీద బాణాల వర్షం కురిపించాడు. కేవలం మహారాజైన ధృతరాష్ట్రుని ఆజ్ఞను పాటించాడు తప్పా, స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం కానీ, స్వతంత్రంగా ప్రవర్తించడం కానీ ద్రోణాచార్యులతో సహా మిగిలినవాళ్ళకు కూడా స్వేచ్ఛ లేదు. రాజాజ్ఞను పాటించి తీరవలసిందే. ఇష్టం లేకపోయినా భీష్ముడు కురుక్షేత్ర మహాసంగ్రామంలో తన ప్రతాపాన్ని చూపించాడు. అందరూ ద్రోణాచార్యుల వారిని విమర్శిస్తుంటారు. ఆయన ఉద్దేశ్యపూర్వకంగా ఏకలవ్యుని నిర్వీర్యం చేయలేదు. ఇది మహారాజైన ధృతరాష్ట్రుల వారి ఆజ్ఞ. రాజాజ్ఞని అనుసరించి ద్రోణాచార్యుడు ప్రవర్తించాడు. చెప్పిందల్లా చేశాడు. చివరికి తన ప్రియ శిష్యుడైన అర్జున కుమారుని కొడుకు అభిమన్యుని చావుకు కూడా చాలావరకు ద్రోణాచార్యుల వారే కారణమయ్యారు. ఆనాటి పరిస్థితులు, ఆనాటి రాజాజ్ఞలు ఆ విధంగా ఉండేవి. అన్ని విషయాలు తెలుసుకుని, మన మహర్షులు చెప్పిన మంచి విషయాలలో కొన్నైనా మనం పాటిస్తే మన జీవితం చరితార్థం అవుతుంది.

జాతకాలు – జీవితాలు

## ఉచ్ఛస్థితిలో ఉన్న చంద్ర మహర్దశ

రజనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుంది. ఆమె చాలా అందంగా ఉంటుంది. తల్లిదండ్రులు ఇద్దరూ చిన్నప్పుడే పుష్కరస్నానాలకు వెళ్ళి చనిపోయారు. అప్పటి నుండి తాతాయ్య పరందామయ్య, అమ్మమ్మ అనసూయమ్మ పెంచి పెద్దచేశారు. గారాబంగా పెంచుకున్నారు. రజనీ మంచి తెలివిగల విద్యార్థిని. విద్యార్థిలో బాగా ఎక్కివచ్చింది. ఆమె జాతకంలో రవి నీచస్థితిలో ఉన్నాడు. తాతయ్య అమ్మమ్మ పెళ్ళి సంబంధం చూసి, పెళ్ళిచేశారు. పెళ్ళికుమారుడు రమేష్. అతను కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. రజనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నాగపూర్‌లోనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. అపార్ట్‌మెంట్ అద్దెకు తీసుకున్నారు. ఒక నెలరోజులపాటు కాపురం బాగానే నడిచింది. తర్వాత రమేష్ రోజు తాగి రావడం, రజనీని కొట్టడం చేస్తున్నాడు. వృద్ధులైన తాతయ్యకి, అమ్మమ్మకి ఈ విషయాలు చెప్పి వాళ్ళను బాధపెట్టడం ఇష్టం లేక తాను చాలా సంతోషంగా ఉన్నానని చెప్పేది రజని. పోనుపోను రమేష్ తాగడం, స్నేహితులను కూడా ఇంటికి పిలిచి పేకాడటం, తాగటం నిత్యకృత్యమైపోయింది. సెలవులు పెట్టడం, ఆఫీస్‌కు తాగి రావడం, ఇలా చేస్తున్న రమేష్‌ని కంపెనీ వాళ్ళు ఉద్యోగంలో నుండి తీసేశారు. అప్పటి నుండి రజని దగ్గర డబ్బులు తీసుకోవడం, తాగడం, డబ్బులు ఇవ్వకపోతే రజనిని విచక్షణారహితంగా కొట్టడం చేసేవాడు. ఇంట్లో ఉన్న బంగారపు వస్తువులన్నీ అయిపోయాయి, రమేష్ అమ్మేశాడు, తాగేశాడు. కర్రతీసుకుని, బెల్ట్ తీసుకుని రజనీని తీవ్రంగా హింసిస్తున్నాడు. రజని ఆఫీస్‌లో కొలీగ్ శ్రీనివాస్ . శ్రీనివాస్ రజనీకి బాగా దగ్గరయ్యాడు. రజనీ పడుతున్న కష్టాలు, జీవితం నడుస్తున్న తీరు అన్ని శ్రీనివాస్‌కు చెప్పింది. ఒకరోజు రజనీకి విపరీతమైన జ్వరం వచ్చింది. వారంపాటు మెడికల్ లీవ్ పెట్టింది. ఏమైందోనని శ్రీనివాస్ కంగారుపడి రజనీ ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత మరుసటి రోజు డాక్టర్‌ని తీసుకువచ్చాడు. డాక్టర్ ఇంజక్షన్ చేసి, టాబ్లెట్స్ ఇచ్చాడు. పదిరోజుల తర్వాత కోలుకుంది రజని. ఇదంతా గమనించిన రమేష్ ఆఫీస్‌కు వచ్చి శ్రీనివాస్‌ని ఇష్టం వచ్చినట్లుగా తిట్టి, నాలుగు దెబ్బలు కొట్టి వెళ్ళాడు. మా ఇంటి చాయలోకి వస్తే నీ ప్రాణం తీస్తానని వార్నింగ్ ఇచ్చాడు. రజనీ, శ్రీనివాస్ ఒక నిర్ణయానికి వచ్చారు. వాళ్ళ ఊరు వెళ్ళి తాతయ్య, అమ్మమ్మకు జరిగిన విషయాలన్నీ చెప్పారు. రమేష్‌తో విడాకులు తీసుకుని శ్రీనివాస్‌ని పెళ్ళి చేసుకుంటానని చెప్పింది. తాతయ్య, అమ్మమ్మలు సంతోషంగా ఒప్పుకున్నారు. ఎక్కడున్నా నువ్వు సంతోషంగా ఉంటే మాకు అదే చాలు అన్నారు. రమేష్‌తో డైవర్స్ తీసుకుంది. నిరాడంబరంగా శ్రీనివాస్‌తో వివాహం జరిగిపోయింది. రమేష్ మీ ఇద్దరు ఎలా కాపురం చేస్తారో, మీ ఇద్దరు ఎలా సంతోషంగా ఉంటారో చూస్తానని బెదిరించి వెళ్ళాడు. శ్రీనివాస్, రజని స్కూటర్ మీద వెళ్తుంటే చిల్లరపోరగాళ్ళతో రాళ్ళు వేయించేవాడు. రాత్రిపూట కుళ్ళిపోయిన కోడిగుడ్లు, కుళ్ళిపోయిన టమాటాలు వాళ్ళ అపార్ట్‌మెంట్ మీద వేయించేవాడు. సినిమాకు వెళ్ళి వదిలి పెట్టడం లేదు. పక్క సీట్లలలో రౌడీలను, కేడీలను కూర్చోబెట్టి వీళ్ళను నానాహింస పెట్టేవాడు. ఆ న్యూసెన్స్ తట్టుకోలేక సినిమా చూడకుండానే ఇంటికి వచ్చిన రోజులు అనేకం. వీళ్ళిద్దరి గురించి పాంప్లెట్స్ వేయడం., వీళ్ళిద్దరి ఫోటోలు వేసి, పట్టించిన వారికి పదిలక్షలు, ఆచూకి తెలిపిన వారికి ఐదులక్షల, వేలాది పాంప్లెట్స్ ప్రింట్ చేయించి, ఊరు ఊరంతా పంపిణి చేసేవాడు. ప్రతివాళ్ళు వీళ్ళిద్దరూ స్కూటర్ మీద వెళ్తుంటే వింతగా చూస్తున్నారు. వాళ్ళు ఎందుకు వింతగా చూస్తున్నారో వీళ్ళకు అర్థం కావడం లేదు. రెండు రోజులు గడిచక అసలు విషయం తెలిసింది. ఇకి లాభం లేదు. ఊరు నుండి వెళ్ళి ఎక్కడోచోట ఉద్యోగం చేసుకుని బ్రతుకుదామని నిర్ణయించుకున్నారు. శ్రీనివాస్ జాతకంలో బుధ మహర్దశ, రజనీ జాతకంలో నీచస్థితిలో ఉన్న రవి మహర్దశ నడుస్తోంది. వీళ్ళిద్దరినీ ఎలాగైనా చంపాలని రమేష్ నిశ్చయించుకున్నాడు. జీపుతో స్కూటర్‌ని గుద్ది చంపాలని ప్లాన్ చేసుకున్నాడు. రమేష్ జాతకంలో గురు మహర్దశ అయిపోయి శని మహర్దశ ప్రారంభమైంది. రజనీ శ్రీనివాస్ స్కూటర్ మీద చాలా వేగంగా వెళు తున్నారు. వెనకనే నలుగురు స్నేహితులతో తప్పతాగి జీపు నడుపుతున్నాడు రమేష్. స్కూటర్ చాలా సమీపంగా వచ్చింది జీపు. ఇక కొద్దినిమిషాల్లో జీపు స్కూటర్‌ని గుద్దే దారిలో వస్తుంది. రమేష్ పట్టుదలగా వేగంగా నడపుతున్నాడు జీపు. జీపు స్కూటర్‌ని గుద్దే సమయంలో ఎదురుగండా వస్తున్న ఆర్.టి.సి. బస్సును చూసి శ్రీనివాస్ స్కూటర్‌ని బాగా పక్కకు తీశాడు. ఎందుకంటే ఆర్.టి.సి బస్సు చాలా వేగంగా వస్తుంది. ఈ స్కూటర్‌ని గుద్దే సమయంలో జీపుకు ఆర్,టి.సి. బస్సు అడ్డం వచ్చింది. బస్సు కూడా వేగంగానే వస్తుంది. ఆర్.టి.సి. బస్సు వచ్చి క్షణాల్లో జీపును గుద్దుకుంది. జీపు నాలుగు పల్టీలు కొట్టి పక్కనే ఉన్న గోతిలోపడింది. క్షణాల్లో జనం పోగయ్యారు. కోలాహలం, గందరగోళం పోలీసులు వచ్చారు. జీపులో ఉన్న వాళ్ళందరినీ బయటకు తీశారు. ఒక్కరూ కూడా బ్రతికిలేరు,.. రమేష్‌తో సహా మిగిలిన వాళ్ళందరూ చనిపోయారు. మహాదేవుడు సమన్యాయాన్ని ఇస్తాడని జ్యోతిష్యశాస్త్రంలో రచించిన విషయం మనందరికీ తెలిసింది. రజిని శ్రీనివాస్‌తో బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంనీరగ్ పనిచేస్తూ సౌఖ్యంగా ఉంది. రజనీ జాతకంలో నీచస్థితిలో ఉన్న రవి మహర్దశ పోయి, ఉచ్ఛస్థితిలో ఉన్న చంద్రమహర్దశ ప్రారంభమైంది. శ్రీనివాస్ జాతకంలో బుధ మహర్దశ చాలా బలంగా ఉంది. ఏ పరిస్థితులు ఎలా ఉన్నా గ్రహగతులను అనుసరించే ఫలితాలు వస్తాయన్న విషయం మరోసారి రుజువైంది.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## నహుష భ్రష్టత

నహుషుడు కఠోరమైనటువంటి తపస్సు చేశాడు. ఆ తపస్సుకు ఫలితంగా బ్రహ్మదేవుడు నహుషుడిని ఇంద్రుడిగా నియమిస్తాడు. నహుషుడు ఇంద్రపదవి స్వీకరిస్తాడు. ఇంద్రపదవితో పాటు అంతకుముందున్న ఇంద్రుడి భార్య నాకేచెందాలని పట్టుబట్టాడు. మహర్షులు, పెద్దలు అందరూ చెప్పారు. ఇది మంచిపని కాదు, ఈ రకమైనటువంటి విపరీతమైన కోరికలు మంచికి దారితీయవు, నీ పద్ధతి మార్చుకోవాలి అని అందరూ చెప్పారు. అంతకు ముందున్న ఇంద్రుడి భార్య శచీదేవి నా స్వంతమే అని మొండిపట్టుబట్టాడు. శచీదేవి ఆందోళనకు గురైంది. శచీదేవిని నహుషుడు ఇబ్బందులపాలు చేస్తున్నాడు. నువ్వు నా స్వంతం, ఇంద్రపదవితో పాటు నిన్ను కూడా స్వీకరించే అధికారం నాకుంది అని మన్మథవ్యామోహంతో ప్రవర్తిస్తున్నాడు. ఇది ముక్కోటి దేతవలందరికీ కూడా తలనొప్పిగా పరిణమించింది. ఎంతచెప్పినా నహుషుడు వినట్లేదు. పరస్త్రీ వ్యామోహంలో ఉన్నాడు. ఆ సందర్భంగా శచీదేవి దేవతలకు గురువైనటువంటి బృహస్పతిని ఈ గండం తప్పించే మార్గం చెప్పమని వేడుకుంది. అందుకు బృహస్పతి చెప్పాడు. తల్లీ కామాతురాణాం నభయం – నలజ్జ. కామాంధకారంలో ఉన్నవాళ్ళకి సిగ్గులజ్జ వావివరుసలు ఉండవు. ఇప్పుడు నహుషుడు కూడా ఇలా ప్రవర్తిస్తున్నాడు. వ్యామోహంలో ఉన్న నహుషుడు నిన్ను వదిలిపెట్టడు. కనుక నువ్వే నహుషుడిని ఆహ్వానించు. బ్రహ్మపల్లకిపై వస్తే నిన్ను స్వీకరిస్తానని చెప్పు. బ్రహ్మపల్లకి అంటే సప్తరుషులు మోసేటువంటి పల్లకి. బృహస్పతి సలహాను అనుసరించి శచీదేవి బ్రహ్మపల్లకిపై వస్తే నిన్ను స్వీకరిస్తానని నహుషుడికి వర్తమానం పంపింది. పదవీగర్వంతో ఉన్న నహుషుడికి బ్రహ్మపల్లకిలో కూర్చునే అర్హత ఉందా ? లేదా అని కూడా ఆలోచన చేయక బ్రహ్మపల్లకిపై వస్తానని కబురుపెట్టాడు శచీదేవికి. సప్తఋషులు ఇంద్రపదవిలో ఉన్న నహుషుడి మాటను ఆమోదించవలసి వచ్చింది. సప్తఋషులు పల్లకి మోస్తుండగా నహుషుడు శచీదేవిని తొందరగా కలవాలి అనే కామోద్రేకంతో పల్లకిని మోస్తున్న ఋషులకి సర్ప సర్ప అంటూ వేదిస్తున్నాడు. ఇక్కడ సర్ప అంటే వేగంగా వెళ్ళండి వేగంగా వెళ్ళండి అని అర్థం. చేసేది లేక నహుషుడి ఆజ్ఞను గౌరవించి, పల్లకిని త్వరితగతిన మోస్తున్నారు. అదే సమయంలో సర్ప సర్ప అని కేకలు పెడుతూ రథాన్ని మోయలేక మోస్తున్న విశ్వామిత్రుడిని కాలితో ఒక తన్ను తన్ని సర్ప అన్నాడు. విశ్వామిత్రుడికి కోపం వచ్చింది. వెంటనే తథాస్తు సర్పభు అన్నాడు. నహుషుడు అప్పటికప్పుడు కొండచిలువగా మారిపోయాడు. బ్రహ్మపల్లకి నుంచి కిందపడి ఒక మహారణ్యం మధ్యలో పడ్డాడు. పదవీ పోయింది, పరువూ పోయింది, చివరికి పళ్ళు లేనటువంటి సర్పంగా మారి ఇంద్రసింహాసనం మీద కూర్చోవలసిన నహుషుడు కీకారణ్యంలో ఒంటరిగా పడిపోయాడు. పరస్త్రీ వ్యామోహం ఎన్నో అనర్థాలకు కారణమవుతుందని, ఎన్నో సంఘటనలు నిరూపించాయి. భ్రష్టత్వానికి పరాకాష్ట నహుషుడు. అందుకే ఎవరైనా దుర్మార్గుడు కష్టాలపాలైతేనో, చనిపోతేనో వాడు నహుషభ్రష్టత పట్టాడ్రా అని అంటారు మన పెద్దలు. ఏమైనా బృహస్పతి (గురువు) బృహస్పతే. ఆయన ఇదంతా ఊహించే శచీదేవికి బ్రహ్మపల్లకి మీద రమ్మనమని వ్యూహాత్మకమైన ఎత్తుగడను ఉపదేశించాడు.

## రోగిష్టి ప్రపంచం – దిక్కుమాలిన కరోన

అకాల వర్షాల వల్ల జలభీభత్సాల వల్ల రకరకాల తుఫాన్‌ల వల్ల ఎన్నోవిధాలుగా మనం నష్టపోతున్నాము. మోయలేనంత బరువు హాస్పటల్స్ బిల్స్. ఇవి చెల్లించడానికి కొంప గూడు అమ్ముకున్నవాళ్ళు చాలామంది ఉన్నారు. ఏ వర్గం వాళ్ళు కూడా సంతృప్తికరంగా లేరు. ఎవరి ఇబ్బందులు వాళ్ళకు ఉన్నాయి. ఇక బాధల గురించి, సినిమా కష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రతివాళ్ళకి సినీకరోనా కష్టాలు కర్షుడి శాపాలు. ఇలాంటివే నేటి సమాజంలోనూ, ప్రపంచంలోనూ గోచరిస్తున్నాయి. దీనికి కారణం ఏమిటంటే గోవధ ఎక్కువ కావడం, ఆవు మాంసాన్ని విదేశాలలో అమ్ముకోవడం, ఇలాంటివి కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నాయి. పశుసంపద చాలాచాలా తగ్గిపోతుంది. ఈ రకమైనటువంటి ఆవురక్తంతో తడిసిపోయిన ఈ భూమిమీద దేవతలు నివసించరు. రాక్షసులు, దుష్టశక్తులు మాత్రం ఈ భూమిలో పదిలంగా ఉంటాయి. సమస్త అరిష్టాలకు కారణం గోవధ. ఇలాంటి గో అపచారం వల్ల కరోనా వైరస్‌లు, ఒమిక్రాన్ వైరస్‌లు ఇలాంటివి అన్నికూడా సంప్రాప్తిస్తున్నాయి. ఎక్కడైతే గోవులు, స్త్రీలు పూజింపబడతారో, గౌరవింపబడతారో, పూజలు స్వీకరించ గలుగుతారో అక్కడ దేవతలు ఆనందంతో నృత్యం చేస్తారు. సమాజ అభివృద్ధి బాగుంటుంది. ప్రతివాళ్ళు గో సేవ చేయాలి. పరస్త్రీలను గౌరవించాలి. అదేవిధంగా సమాజ శ్రేయస్సుకు రకరకాలుగా పాటుపడేవాళ్ళకు తగిన గౌరవం, ఆర్థికసహాయం చేయూతనివ్వటం చెప్పదగినటువంటి సూచన. లయకారకుడైనటువంటి పరమేశ్వరుడు పశుపతి అనగా అన్నిరకాల పశువులకి ఆయనే అధిపతి. ఈ విషయం గుర్తుంచుకోవడం చాలా అవసరం.

## కాశ్మీర్ లోయ

మనకు ఊహ తెలిసినప్పటి నుండి కాశ్మీర్‌లో అప్రశాంతవాతావరణం నెలకొంది. ఎన్నిరకాలుగా ప్రయత్నం చేసినా కాశ్మీర్ లోయలో ప్రశాంతమైన వాతావరణమే లేదు. జమ్మూకాశ్మీర్ దురదృష్టానికి ప్రతీకలుగా ఉన్నట్లుగా పరిస్థితులు గోచరిస్తున్నాయి. దీనికి కారణం ఏమిటి ? రకరకాల వ్యక్తులు, వివిధరంగాల ప్రముఖులు, వాళ్ళకు సంబంధించిన అభిప్రాయాల్ని విశ్లేషణ తెలియజేస్తారు. ఇక జ్యోతిష్యశాస్త్రరీత్యా గమనించవలసిన అంశం ఏమిటంటే జనమేజయ మహారాజు సర్పయాగం చేశాడు. అందులో ప్రధానమైనటువంటి వేదపండితులు కాశ్మీరిపండిత్‌లే. కాశ్మీర్ నుంచి అనేక వేలమంది బ్రాహ్మణులు జనమేజయ మహారాజు ఆహ్వానం మేరకు వచ్చారు. అదేవిధంగా బీహార్ రాష్ట్రంలో ఉన్నటువంటి బ్రాహ్మణులను కూడా జనమేజయ మహారాజు ఆహ్వానం మేరకు వచ్చి సర్పయాగం చేశారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మొదలగుచోట్ల ఉన్నటువంటి బ్రాహ్మణులకు కూడా ఈ సర్పయాగం చేయడానికి జనమేజయ మహారాజు నుండి ఆహ్వానం అందింది. అయితే ప్రతికూలమైన వాతావరణపరిస్థితుల వల్ల, వానలు, వరదలు ఉప్పొంగుతున్న కారణం వల్ల వీళ్ళు వెళ్ళడానికి పరిస్థతులు అనుకూలించలేదు. ఉత్తరప్రదేశ్ నుండి ఎవరూ వెళ్ళలేదు. వాళ్ళకు ఆహ్వానాలు అందలేదు. పంజాబ్ నుండి కొంతమంది పండితులు ఈ సర్పయాగానికి వచ్చారని, ఇందులో పాల్గొన్నారని మహాభారత


For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

విశ్లేషణ చేసిన కొంతమంది పరిశోధకులు తెలియజేశారు. ఆస్తీక మహర్షి వచ్చి సర్పయాగాన్ని ఆపించాడు. మహామంత్రా నుష్ఠాపరుడైన కశ్యపుడు తక్షకుడి మాటలు విని తక్షకుడి ఇచ్చినటువంటి భూరి దక్షిణలను స్వీకరించి పరీక్షిత్ మహారాజును రక్షించడానికి తన మంత్రబలాన్ని ఉపయోగించలేదు. తక్షకుడి ద్వారా ప్రయోజనాలు పొంది వెనక్కి వెళ్ళిపోతాడు. దాంతో కశ్యపుని మీద ఎన్నోరకాలైనటువంటి విమర్శలు రావడం వేంకటేశ్వరస్వామి వారి పుష్కరిణిలో స్నానం చేసి, పాపపరిహారం చేసుకున్నాడని కొంతమంది విశ్లేషించారు. వీటిల్లో నిక్షిప్తాలు ఉన్నాయో ? ప్రక్షిప్తాలు ఉన్నాయో ? అనే విషయాలు పక్కనపెట్టి వాస్తవంగా జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే ఆస్తీక గోత్రం వాళ్ళకి కశ్యప గోత్రం గలవారికి సర్పదోషం వర్తించట్లేదు. పైగా ఆ దశలు వచ్చినప్పుడు వీళ్ళు మంచి యోగాన్ని పొందగలుగుతున్నారు. కాశ్మీరి పండితులు ఆస్తులు కోల్పోయారు, స్థిరత్వం, నివాసం కోల్పోయారు. సమస్తం కోల్పోయి ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అదేవిధంగా బీహార్‌లో పండితుల ప్రాభవం చాలా వరకు తగ్గిపోయింది. అందుకే జమ్మూకాశ్మీర్ ప్రాంతానికి ఎక్కువగా అరిష్టాలు వచ్చి పడ్తున్నాయి. ఇది తిరుగులేనటువంటి సామూహిక సర్పదోషం. కాశ్మీర్‌లో ఎప్పటికీ ప్రశాంత వాతావరణం ఏర్పడదు. ప్రశాంతమైన వాతావరణం కోసం ఎన్నిరకాల చర్యలు తీసుకున్నా దానివల్ల చెప్పుకోదగిన ప్రయోజనాలు ఉండవు.

## కొంపదీసిన ప్రోత్సాహం

చాలా సంవత్సరాల క్రితం ఒక అగ్రహారంలో వేదవ్యాసుడు అనే వేదపండితుడు ఉన్నాడు. ఈ పండితుడు ప్రతిరోజూ సాయంత్రం పూట వేదపారాయణ చేసేవాడు. వీళ్ళ ఇంటిపక్కనే ఉన్నటువంటి దంపతులు గోడమీద కూర్చొని ఈ వేదపారాయణ శ్రద్ధగా వినేవాళ్ళు. వాళ్ళు వింటున్నారన్న ఉత్సాహంతో ప్రతిరోజూ వేదపారాయణ చేసేవాడు. ఆ వేదపారాయణ అపస్వరాలతో ఉండేది. వేదం చదవడానికి అవసరమైన స్వరం కానీ, ఇతరత్ర ఉన్నటువంటి వేదప్రామాణిక విషయాలను పాటించకుండా ప్రతిరోజూ అపస్వరంతో పారాయణ చేసేవాడు. ఈ దంపతులు ఆ వేదపారాయణ బాగా వినేవాళ్ళు. వాళ్ళు రోజూ ఇదొక కార్యక్రమంగా పెట్టుకున్నారు. కొన్నాళ్ళకు వేదవ్యాసుడు కాలం చేశాడు. మరికొన్నాళ్ళకు ఆ దంపతులు కూడా కాలం చేశారు. యమభటలు ఈ వేదవ్యాసుడిని ఆ దంపతుల్ని యమధర్మరాజు ముందు ప్రవేశపెట్టారు. చిత్రగుప్తుడు చెప్పిన అన్ని విషయాలు విని, యమధర్మరాజు ఈ వేదవ్యాసుడికి ఒక సంవత్సరం నరకప్రాప్తి, ఈ దంపతులకు మూడు సంవత్సరాల నరకప్రాప్తి శిక్ష విధించాడు. చిత్రగుప్తుడు యమధర్మరాజు పొరపాటు పడ్డాడేమోనని భావించి జరిగిన విషయమంతా వివరంగా చెప్పాడు. అపస్వరంతో వేదపారాయణ చేసింది వేదవ్యాసుడనే పండితుడు, ఆ దంపతులు వేదపారాయణ చేయలేదు, వేదపారాయణ జరుగుతున్న సమయంలో అక్కడ ఉండి, విన్నారు అని స్పష్టంగా తెలియజేశాడు. దానికి సమాధానం చెబుతూ యమధర్మరాజు చిత్రగుప్త ఈ వేదవ్యాసుడు అపస్వరంతో వేదపారాయణ చేయడం చాలా తప్పు. కానీ ఇక్కడ గమనించవలసిన ప్రధానమైన విషయం ఏమిటంటే ఆ దంపతులు ఈ వేదపారాయణ విని ప్రోత్సహించారు. వాళ్ళు ప్రోత్సహించకపోతే లేక వాళ్ళు వేదపారాయణ ఆలకించకపోతే వేదవ్యాసుడు అపస్వర వేదపారాయణ చేసేవాడే కాదు. దీనికి ప్రధానమైన బాధ్యత ప్రోత్సహించినటువంటి ఈ దంపతులదే. తప్పు చేయడం కన్నా, ఆ తప్పుని సమర్థించడం, ప్రోత్సహించడం మరింత పాపం. అందుకే వాళ్ళకు మూడేళ్ళ నరకప్రాప్తి, ఈ వేదవ్యాసుడికి ఒక సంవత్సరం నరకప్రాప్తి విధించాను. నేను అన్ని విని జాగ్రత్తగా ఆలోచన చేసి, శిక్ష వేసాను అని చెప్పాడు యమధర్మరాజుల వారు.

## అర్జునుడి సందేహం

కురుక్షేత్ర మహాసంగ్రామంలో భీకరమైన పోరు జరుగుతుంది. అర్జునుడి పరాక్రమానికి ఎదురునిలిచే వాళ్ళే లేకపోయారు. మరోవైపు భీముడు శత్రుసైన్యాన్ని పచ్చడి పచ్చడి చేస్తున్నారు. అర్జునుడు బాణం వేసిన దిక్కున శత్రువర్గం చిన్నాభిన్నం అవుతున్నారు. అర్జునుడు పట్టుదలతో ప్రతీకారంతో పడినటువంటి కష్టాలన్నింటినీ నెమరు వేసుకుంటూ విజయం వైపు ప్రయాణించడానికి తన పరాక్రమాన్ని అంతా ఉపయోగిస్తున్నాడు. కృష్ణ పరమాత్మ విజయసారథిగా తన యొక్క ధర్మాన్ని సక్రమంగా అద్భుతంగా నిర్వహిస్తున్నాడు. అర్జునుడికి సంగ్రామం మొదలుపెట్టిన రోజు నుండి ఒక విషయం అర్థంకాకుండా పోయింది. తన మనసులో ఉన్న సందేహాన్ని తీరిగ్గా ఉన్నప్పుడు కృష్ణపరమాత్మతో చెప్పాడు. బావ నేను ఏ దిక్కున బాణం వేస్తే పదిమంది చనిపోవాల్సిన చోట వెయ్యిమంది చనిపోతున్నారు. బాణం వేసిన ప్రతీదిక్కు శవాల గుట్ట అవుతుంది. నా రథానికి ముందు భాగంలో పొడవాటి నీడ కనబడుతుంది. ఆ నీడలో జడలు ధరించిన నీడ కనబడుతోంది. ఆ నీడ పడుతున్నంత సేపు నా పరాక్రమానికి ఎదురు లేకుండా పోతుంది. మళ్ళీ సూర్యాస్తమయం అయి యుద్ధం ముగిసాక మళ్ళీ ఆ నీడ కనబడడం లేదు. మళ్ళీ యుద్ధం ప్రారంభం కాగానే ఆ నీడ కనబడుతోంది. ఇదేదో నా ఆలోచనలకు అర్థం కావడం లేదు. దీనికి సమాధానం నువ్వే చెప్పాలి అన్నాడు అర్జునుడు. చెప్పడానికి ఇది సందర్భం కాదు సమయం వచ్చినప్పుడు చెప్తానని కృష్ణపరమాత్మ సెలవిచ్చాడు. కురుక్షేత్ర మహాసంగ్రామం అయిపోయింది, కృష్ణపరమాత్మ కాస్త కుదుటగా కూర్చున్నప్పుడు అర్జునుడు వెళ్ళి ఈ నీడ విషయమై అడిగాడు. అర్జున అది నీడ కాదు. ప్రచండమైనటువంటి మృత్యువు. ఆ నీడలో నీకు కనబడుతున్న జడలు పరమేశ్వరుడివి. లయకారకుడైన ఈశ్వరుడు నీకు సహకరించాడు. నిన్ను ఆశీర్వదించాడు. నీవు వేసే ప్రతి బాణంలోనూ రుద్రశక్తి నిక్షిప్తమై శత్రువులను పీనుగుల పెంటగా మార్చింది. అప్రతీతమైన పరమేశ్వరుని సంకల్పం ముందు ఏదీ నిలవలేదు. ఇవన్నీ ఊహించే ఆ పరమేశ్వరుడు నీకు పాశుపతాన్ని ప్రసాదించాడు. పాశుపతమంటే తిరుగులేని అస్త్రం. వాయువేగ మనోవేగాలతో వెళ్ళి శత్రువుల్ని ఖండిస్తుంది. కనుక ఈ యుద్ధమంతా కూడా ఈశ్వర మాయ వల్ల జరిగింది. శివసంకల్పం వల్ల కౌరవులు వాళ్ళకు తోడుగా వచ్చిన సేనలు, ఒక్కడంటే ఒక్కడూ లేకుండా ప్రాణాలు విడిచారు. శివానుగ్రహం కలిగిన వాడివి నీ జన్మధన్యం అన్నాడు. అందరి అనుగ్రహానికి కారణం నువ్వే కదా అని అర్జునుడు కృష్ణుడి రెండు కాళ్ళు గట్టిగా పట్టుకుని నమస్కరించాడు.

## వీరఖడ్గము

దీనిని స్త్రీపురుషులు ఇద్దరూ ధరించవచ్చు. నరదృష్టి, బంధుఘోష, గాలి, ధూళి, మంత్రప్రయోగాలు, రాకుండా అడ్డుపడుతుంది. ఉద్యోగప్రాప్తి, ప్రమోషన్స్ కలిసివస్తాయి. అప్పుల బాధనుండి బయటపడతారు. ఈ రుద్రఖడ్గాన్ని రుద్రపాశుపతంతో సంప్రొక్షణ చేస్తారు. దీనిని ధరించడం వల్ల మీరు అనుకున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేయగలుగుతారు. నష్టపోయినటువంటి ఆస్తులను తిరిగి కొనుగోలు చేయగలుగుతారు. దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కారమవుతాయి. ఇది ధరించడం సర్వదా శుభప్రదం.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## శుభప్రదమైన కంకణాలు - శక్తివంతమైనవి

| | | |
|---|---|---|
| అష్టగణపతి పీఠం | - | వాస్తుదోషాలు నశిస్తాయి, అనవసర వివాదాలు పోతాయి. |
| స్వర్ణాకర్షణ భైరవయంత్రం | - | ఐశ్వర్యసిద్ధి, దారిద్ర్య నిర్మూలన, వ్యాపార వృద్ధికి ఉపకరించు యంత్రం **(11,21,41రోజులు పూజించాలి)** |
| శక్తి కంకణం / రూపు | - | వృత్తిలో స్థిరత్వం, మనోబలం, మనశ్శాంతి, విరోధాలు తగ్గుతాయి. విద్యారంగంలో మంచిస్థితి. |
| పాశుపత కంకణం / రూపు | - | ఉద్యోగప్రాప్తి - వివాహప్రాప్తి, విఘ్నాలు నశిస్తాయి. |
| మహాపాశుపత కంకణం / రూపు | - | శక్తివంతమైనది. త్రిశూలం ఆకారంలో ఉంటుంది. తిరుగులేని శక్తి కలిగినది అని పండితులు చెబుతారు. |
| సౌరకంకణం / రూపు | - | రవిగ్రహ దోషం పోతుంది. దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కారం అవుతాయి. |
| కుబేర కంకణం / రూపు | - | మంచి శకునం - డబ్బులు దాచేచోట, వ్యాపార ప్రదేశంలో ఉంచడం వల్ల మంచి జరుగుతుంది. దీనినే అక్షయ కంకణం అని కూడా అంటారు. |
| ఇంద్రాణి రూపు | - | రూపు మెడలో ధరించాలి. శుభప్రదం, శుక్రగ్రహ దోషం పోయి సౌఖ్యం కలుగుతుంది. స్త్రీ సంబంధిత సమస్యలు ఉపశమిస్తాయి. |
| కాలభైరవ రూపు | - | ఏలిననాటి శని నడుస్తున్నవాళ్ళు, శని మహర్దశ నడుస్తున్నవాళ్ళు మెడలో ధరించాలి, శనిదోషం పోతుంది. జనాకర్షణ ఏర్పడుతుంది. |
| మేధోదక్షిణామూర్తిరూపు | - | రూపును మెడలో ధరించాలి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది. మనశ్శాంతి ఏర్పడుతుంది. విద్యార్థినీవిద్యార్థులకు ఉత్తమమైనది. |
| సర్పదోష నివారణా కంకణం / | - | సర్పదోషాలు పోతాయి, పిల్లల అభివృద్ధి ఆస్తుల రూపు అభివృద్ధి, వివాహ సమస్యలు పోతాయి. |
| సుబ్రహ్మణ్య పాశుపత కంకణం / | - | కోర్టులలో విజయం, సంతానప్రాప్తి, వివాహప్రాప్తి, రూపు వ్యాపారంలో కలుసుబాటు కలుగుతుంది. |
| కౌముది | - | వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వంశాభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది. |
| వీరఖడ్గము | - | నరదృష్టి, బంధుఘోష, గాలి, ధూళి, మంత్ర ప్రయోగాలు రాకుండా అడ్డుపడుతుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. |
| రాహుకేతుగ్రహదోష పరిహార | - | నరఘోషను నివారించి, ఆర్థిక, ఉద్యోగ, ఆరోగ్య కంకణము / రూపు విషయాలలో మేలు కలుగజేస్తుంది. 12 రకాల సర్పదోషాల నుండి విముక్తి కలుగుతుంది. |

## వైరాగ్యం

1) సభా వైరాగ్యం - ఎవరైనా ఒక సభలో మంచి విషయాలు, ప్రవచనాలు చెబుతుంటే చాలా మంది మంత్రముగ్ధులు అవుతారు. వాళ్ళలో ఒక వైరాగ్యం కలుగుతుంది. ఎన్నో మంచి విషయాలు ఇవాళ విన్నాము, వాటిలో ఓ ఒక్కటి కూడా నేను చేయలేకపోతున్నాను, నా మనిషి జన్మకు వ్యర్థం. రేపటినుండైనా నా పద్ధతులు మార్చుకోవాలి, కొన్ని మంచి విషయాలను పాటించాలి అని గట్టిగా అనుకుంటారు. అనుకున్న విధంగానే ఒక వారం రోజులపాటు పూజా, పునస్కారాలు, దానధర్మాలు చేస్తారు. ఆధ్యాత్మిక గ్రంథపఠన చేస్తారు. ఒకవారం పోయాక ఇదంతా విసుగుగా అనిపిస్తుంది. మళ్ళీ స్నేహితులు రావడం, వాళ్ళతో కలవడం, విందులు,వినోదాలు ఇవన్నీ మామూలే. సభావైరాగ్యం ఒకవారం పాటు పనిచేసింది.

2) ప్రసూతి వైరాగ్యం అందరికీ తెలిసిందే.

3) స్మశాన వైరాగ్యం - ఎవరైనా దగ్గరివారు చనిపోతే వెళ్ళి చూడడం, అంత్యక్రియలు చూడటం, స్మశానంలో ఉన్న సమాధుల్ని చూసి ఎప్పటికైనా మనకి స్మశానానికి వచ్చే రోజు వస్తుంది కదా, మనకేం సంపూర్ణ ఆయుర్దాయం లేదు. ఈ ముదనష్టపు పొట్టని పోషించుకోవడానికి అన్యాయాలు, అక్రమాలు, లంచాలు తీసుకోవడం, దౌర్జన్యం, భూముల్ని ఆక్రమించుకోవడం, కల్తీ వస్తువులు అమ్మడం, వృత్తిఉద్యోగాలపరంగా పచ్చి అబద్ధాలు చెప్పడం, డబ్బులకోసం ఏదైనా చేయడం, క్షణిక సుఖానికి బానిసలవడం ఇవన్నీ ఎందుకు ? పోయేటప్పుడు మన వెంట ఏదీ రాదు కదా, మనం చేస్తున్న పుణ్యం మాత్రమే మనతో వస్తుంది అని ఎంతగానో బాధపడతారు. జీవితంలో మంచి పనులు చేయనందుకు విచారిస్తారు. ఇక అప్పటి నుండి మంచి మార్పు వస్తుంది. అన్నిరకాల చెడ్డపనులకు దూరంగా ఉంటారు. చెడు అలవాట్లకి దూరంగా ఉంటారు. కుటుంబ విషయాలు, ఆధ్యాత్మిక విషయాలు తప్ప, మరేది పట్టించుకోరు. ఇలా ఒక పదిహేను రోజులు గడిచాక వీళ్ళలో మళ్ళీ మార్పు వస్తుంది. మళ్ళీ యథాప్రకారం అక్రమాలు, అన్యాయాలు, తాగటం, ఇతరత్ర దుర్వ్యసనాలు అన్న షరామామూలే. మానవుడికి నిజమైన, శాశ్వతమైన వైరాగ్యం రావడం కష్టం. ఈ మూడు విధాలుగా చెప్పిన వైరాగ్యాలు తాత్కాలికమైనవే. సంపూర్ణమైనటువంటి జ్ఞానాన్ని ఇవ్వలేవు.

## శ్రీకృష్ణపరమాత్మ

శ్రీకృష్ణపరమాత్మ మహాయోగి. అస్ఖలిత బ్రహ్మచారి. మోక్షప్రదాత. చాలామంది కృష్ణపరమాత్మ ఎక్కువమంది స్త్రీలను పెళ్ళి చేసుకున్నాడని, ఈయన మహా సంసారి అని భావిస్తారు. అవకాశం లేనివాళ్ళు రకరకాల వ్యాఖ్యానాలు చేస్తారు. శ్రీకృష్ణపరమాత్మ తాను కఠోర బ్రహ్మచర్యా వ్రతం కలిగినవాడినని చెప్పకనే చెప్పాడు. స్వామివారి కిరీటంలో నెమలి పించమే ఒక సందేశం. నెమలికి సంతానం ఉంది కాని సంపర్కం లేదు. ఆడ నెమలి, మగ నెమలి కలిసి నృత్యం చేస్తాయి. అలా నృత్యం చేయటం పూర్తి అయ్యాక మగ నెమలి కంట్లో నుండి ఒక జిగురు పదార్థం కిందపడుతుంది. దానిని ఆడనెమలి మింగుతుంది. తరువాత గుడ్లు పెట్టడం జరుగుతుంది.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## సమన్యాయం

చక్రవర్తి ఫారెస్ట్ ఆఫీసర్. చాలా అహంబావి, వ్యవసనపరుడు, అవినీతి తిమింగలం. ఇతను పనిచేసే ప్రతిచోట ఆఫీస్‌లో ఉద్యోగస్తుల్ని నానా ఇబ్బందులకు గురిచేసేవాడు. డబ్బులు ఇస్తే సరేసరి లేకపోతే ఏదో ఒక చార్జి మెమో ఇచ్చేవాడు. ఆఫీస్ స్టాఫ్ అంతా కష్టపడటం, లంచంగా వచ్చిన సొమ్ము తానొక్కడే తీసుకోవడం, మిగిలిన వాళ్ళకి చిల్లర డబ్బులు కూడా విసరడు. మొత్తం నాకే కావాలని అంతా తనే తీసుకునేవాడు. చక్రవర్తి జాతకంలో ఉచ్ఛస్థితిలో ఉన్న గురుమహర్ధశ నడుస్తోంది. గురువు పాపగ్రహాలతో చూడబడుతున్నాడు. చక్రవర్తికి మణిదుర్గం అనే చోటుకి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. మణిదుర్గం ట్రాన్స్‌ఫర్ అంటే పై అధికారులకు ఎంతోకొంత సమర్పించుకోనిదే పనిజరగదు. మణిదుర్గంలో ఉన్నటువంటి అడవులు చాలా విశిష్టమైన సంపద కలిగి ఉన్నాయి. చందనం, ఎర్రచందనమే కాకుండా రకరకాల ఔషధసంబంధమైన మూలికలు ఆ అడవిలో దొరుకుతాయి. చక్రవర్తి ఇక్కడ కూడా గతంలో లాగానే ప్రవర్తిస్తున్నాడు. ఇతని వేదింపులకు తట్టుకోలేక ఇద్దరు మహిళా ఉద్యోగులు లాంగ్ లీవ్ పెట్టి వెళ్ళిపోయారు. మణిదుర్గం ప్రాంతానికి రంగురంగుల పిట్టలు ఎన్నో వచ్చేవి. వేటగాళ్ళ ద్వారా ఆ పిట్టల్ని కాల్పించి, వండించుకుని తినేవాడు. పిట్టమాంసం అంటే ఇతనికి చాలా ఇష్టం. ఆఫీస్ సూపరింటెండెంట్ సర్వేశ్వరరావు గారు చాలా పెద్దమనిషి. జీతం డబ్బులు తప్ప ఇతరత్ర ఒక్కరూపాయి కూడా సంపాదించలేదు. స్మగ్లర్లతో చక్రవర్తి మంచి సంబంధాలు కలిగి ఉన్నాడు. లక్షలకు లక్షలు తీసుకుని ఎర్రచందనం స్మగ్లింగ్‌కి పూర్తిగా సహకరించేవాడు. నెలకో రెండు నెలలకో రామస్వామి అనే బడా స్మగ్లర్ వచ్చేవాడు. అతనితో పాటు నాలుగురు ఐదుగురు వచ్చేవారు. అందరూ కలిసి ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో కూర్చోవడం, జింక మాంసమో, దుప్పి మాంసమో తినడం, పీకలవరకు తాగడం, ఇక ఆ పైనా చెండాలపు పనులు చాలా జరిగేవి. సర్వేశ్వరరావు గారికి ఆరోగ్యపరంగా ఇబ్బందులు వచ్చాయి. ఆయుర్వేదిక్ డాక్టర్ ఆనంద్‌రావు మందు ఇచ్చాడు. తేనెలో కలుపుకుని ఈ మందు వాడాలి. ఆ కారణం చేత తెలిసిన వాళ్ళ ద్వారా రెండు సీసాలు తేనె తెప్పించుకున్నాడు, ఆ డబ్బులు ఇచ్చేశాడు. ఈ విషయం ఎలా తెలిసిందో చక్రవర్తికి తెలిసింది. పీకలవరకు తాగివచ్చి సర్వేశ్వరరావుని నానా మాటలు మాట్లాడాడు. నీ బతుక్కితోడు తేనె కావాలెట్రా ? బద్మాష్, ఇష్టం వచ్చినట్లుగా తిట్టి చంపలు వాచిపోయేట్లుగా రెండు దెబ్బలు కొట్టాడు. దాంతో మనస్థాపం చెంది ఇంటికి వెళ్ళి స్పృహలేకుండా పడుకున్నాడు. భార్య సరోజినమ్మకు జరిగిందంతా చెప్పాడు. ఇలాంటి పాడు ఉద్యోగం మనకి వద్దు మానేయండని చెప్పింది. భార్య మాటలు పట్టించుకోలేదు. వారం తర్వాత మళ్ళీ ఆఫీస్‌కి వెళ్ళాడు సర్వేశ్వరరావు. వెనకటి కంటే ఫారెస్ట్ ఆఫీసర్ చక్రవర్తితో చాలా మంచిగా ఉండేవాడు. అడవిలో పుల్లలు ఏరుకునే వారి దగ్గర, ఇతరత్ర అటవీ సంపదను తీసుకువెళ్తున్న వాళ్ళద్వారా చక్రవర్తికి డబ్బులు ఇప్పించేవాడు. పట్టణంలో తనకు తెలిసినటువంటి సన్నిహితులైన మిత్రుల ద్వారా స్కాచ్ బాటిల్స్ తెప్పించి చక్రవర్తికి ఇచ్చేవాడు. దాంతో చక్రవర్తి పూర్తిగా సర్వేశ్వరరావుని నమ్మాడు. ఇది ఇలా ఉండగా సర్వేశ్వరరావు భార్య సరోజినమ్మ విశాఖపట్టణంలో ఎస్పైగా పనిచేస్తున్న తన కొడుకు శ్రీనివాసరావుకి ఇక్కడి విషయాలన్నీ చెప్పింది. శ్రీనివాస్ రావు ఒక నెలరోజులు లీవ్ పెట్టుకుని వచ్చేసాడు. సర్వేశ్వరరావు, చక్రవర్తి మధ్య సంబంధబాంధవ్యాలు బాగున్నాయి. ఆ నెల రెండో ఆదివారం రోజున వస్తున్నట్లు రామస్వామి కబురుపెట్టాడు. ఆ విషయం చక్రవర్తి ఆఫీస్‌లో కూర్చున్న సర్వేశ్వరరావు కూడా విన్నాడు. ఆఫీస్ సమయం అయ్యాక ఇంటికి చేరుకున్నాడు సర్వేశ్వరరావు. ఇంట్లోకి వచ్చేసరికి ఆశ్చర్యం, కుమారుడు శ్రీనివాస్‌రావుని చూశాడు, నువ్వెప్పుడు వచ్చావని అడిగాడు. ఆ రోజు రాత్రి భోజనం చేస్తూ తండ్రీకొడుకులు ఇద్దరూ ఒక వ్యూహాన్ని రచించారు. ప్లాన్‌లో అనుకున్నట్లు ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో అన్ని గదుల్లోనూ సి.సి. కెమెరాలు ఏర్పాటు చేశాడు శ్రీనివాస్‌రావు. ఆదివారం వచ్చింది రామస్వామి వచ్చాడు. రామస్వామి స్నేహితులు వచ్చారు. యథాప్రకారం గెస్ట్‌హౌస్‌లో కూర్చొని తాగుతున్నారు. రాత్రి పదకొండు ఆ ప్రాంతంలో గోనె సంచిలో మూటగట్టినటువంటి జింకను తీసుకువచ్చారు చక్రవర్తి అనుచరులు. జింకను చంపడం, దాని మాంసం వండటం, అందరూ మద్యం తాగుతూ దానిని తినడం ఇవన్నీ సి.సి. కెమెరాలో రికార్డు అయ్యాయి. ఏ తెల్లవారుఝూముకో వాళ్ళు పడుకున్నారు. శ్రీనివాస్‌రావు చాలా జాగ్రత్తగా సి.సి. కెమెరాలను తీసి భద్రపరిచాడు. అనుకున్నట్లుగానే ఈ చక్రవర్తి బాగోతం మొత్తం ఒక రిప్రజేంటషన్‌లాగా తయారుచేసి డి.జి.ఐజికి ఇచ్చి, అన్నివిషయాలు ఆయనతో చెప్పారు. సి.సి.కెమెరాలో అన్ని చాలా స్పష్టంగా కనబడుతున్నాయి. డిజిపి ఆదేశం మేరకు చక్రవర్తిని, అతని బృందాన్ని అరెస్ట్ చేసి, కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ విషయం పేపర్లో వచ్చింది. చాలా చోట్ల సామాజిక కార్యకర్తలు, పేట వాళు ళ్ళ అందరూ నానా గందరగోళం చేశారు. ముఖ్యమంత్రి ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. చవ్రర్తిని ఉద్యోగం నుండి డిస్మిస్ చేశారు. ఏసిబి వాళ్ళు రైడ్ చేసి సంపాదించుకున్న ఆస్తులు, బంగారం, డబ్బుని స్వాధీనం చేసుకున్నారు. చక్రవర్తికి గురుమహర్ధశ అయిపోయి, శని మహర్ధశ వచ్చింది. శని సమన్యాయానికి, నైతిక ధర్మానికి కారకుడు కనుక ఈ విధంగా పరిస్థితులు మారాయి. వన్యప్రాణి సంరక్షణ సంఘాలు హైకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్లు కూడా దాఖలు చేశారు. కేసు విచారణ పూర్తయింది. చక్రవర్తికి, అతని బృందానికి వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద పదిహేను సం॥రాలు కారాగార శిక్ష పడింది. సర్వేశ్వరరావు తనకు జరిగిన అవమానానికి బదులు తీర్చుకున్నాడు. తన తండ్రికి జరిగిన అవమానానికి తగిన ప్రతీకారం చేశాడు శ్రీనివాస్‌రావు. అన్నింటికి మించి శని చక్రవర్తి విషయంలో సమన్యాయం చేశాడు.

## సెల్‌ఫోన్

రామక్రిష్ణ శ్రీదేవి హనీమూన్‌కి వెళ్ళారు. వీళ్ళిద్దరిది ప్రేమవివాహం. వీళ్ళిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే. శ్రీదేవి జాతకంలో నీచబడ్డ చంద్రమహర్ధశలో కేతుగ్రహ అంతర్ధశ నడుస్తోంది. చంద్రుడు, కేతువు ఇద్దరూ నీచలో ఉన్నారు. పైగా చంద్రుడు రాహుగ్రస్థుడయ్యాడు. అంటే రాహువుతో కలిసి ఉన్నాడు. రామక్రిష్ణ జాతకంలో శనిమహర్ధశ నడుస్తోంది. శ్రీదేవి వాళ్ళ అన్నయ్య మోహన్‌క్రిష్ణకు ఈ పెళ్ళి నచ్చలేదు. రామక్రిష్ణనే పెళ్ళి చేసుకుంటానని శ్రీదేవి పట్టుబట్టడంతో విధిలేక సరేనన్నాడు మోహన్‌క్రిష్ణ. వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు కానీ ఇంటిపెత్తనమంతా మోహన్‌క్రిష్ణదే. మోహన్‌క్రిష్ణ స్నేహితుడు వంశీక్రిష్ణకు శ్రీదేవిని ఇచ్చి పెళ్ళిచేయాలని మోహన్‌క్రిష్ణ అనుకున్నాడు. వంశీక్రిష్ణ ఐ.పి.యస్. ఆఫీసర్. చాలా మంచివాడు. మోహన్‌క్రిష్ణకు బాగా సన్నిహితుడు. ఈ నేపథ్యంలో రామక్రిష్ణ మీద కొంతవ్యతిరేక భావన పెంచుకున్నాడు మోహన్‌క్రిష్ణ. హనీమూన్‌కి వెళ్ళినటువంటి రామక్రిష్ణ, శ్రీదేవి చాలాచోట్ల

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

పర్యటించారు. ప్రేమించ పెళ్ళిచేసుకుంటున్నామన్న ఆనందాన్ని పొందగలిగారు. ఒకరోజు ప్రముఖమైనటువంటి పర్యాటక కేంద్రానికి వెళ్ళారు. అక్కడ రకరకాల టూరిస్ట్ స్పాట్స్‌ని చూసి ఎంజాయ్ చేశారు. మధ్యాహ్నం భోజనం చేసుకుని రివర్‌వ్యూ స్పాట్‌కి వెళ్ళారు. శ్రీదేవికి విపరీతమైన సెల్ఫీపిచ్చి. రివర్స్ స్పాట్ చాలా బాగుంది. అక్కడ జనం ఎవరూ లేరు. రివర్స్ స్పాట్‌ని దగ్గరగా చూడడానికి అక్కడ స్టీల్ రాడ్స్‌తో ఒక వలయంలాగా కట్టారు. అది తక్కువ ఎత్తులో ఉంది. అంటే భూమికి మూడు అడుగుల ఎత్తులో మాత్రమే ఉంది. చూసినవరకు చూశాము కదా వెళ్ళిపోదామని అన్నాడు రామక్రిష్ణ. చలిగా ఉంది, కొద్దిగా మంచు కురుస్తుంది. ఎండగా ఉన్నప్పటికీ చలి ప్రభావమే ఎక్కువగా ఉంది. ఫోటోలు తీసుకుని వెళ్ళిపోదామని చెప్పింది శ్రీదేవి. ఇక చేసేది లేక రామక్రిష్ణ సరేనన్నాడు. నాలుగైదు రకాల సెల్ఫీలు తీసింది. స్టీల్ బ్రాడికేట్ల దగ్గర నిలబడి నది ప్రవాహాన్ని సెల్‌ఫోన్‌లో వీడియో తీస్తుంది. రామక్రిష్ణ వెళ్ళిపోదామని ఎంత గట్టిగా చెప్పినా ఈ ఫోటో ఒక్కటి ఈ ఫోటో ఒక్కటి అంటూ సెల్ఫీ పిచ్చిలో ఉండిపోయింది. బ్యారికేడ్ల దగ్గర నిలబడి బాగా వెనక్కి వంగి వీడియో తీస్తుంది. ఆ క్రమంలో కర్మగాలి వెనక్కిపడింది. ఉలిక్కిపడి రామక్రిష్ణ ముందుకు వచ్చేసరికి నదిలో పడిపోయింది. పడిపోవటం, కొట్టుకుపోవడం వెంటవెంటనే జరిగిపోయాయి. రామక్రిష్ణ అతలాకుతలమైన పోయాడు. ఆందోళన, భయం, ఏడ్పు అన్ని ఒక్కసారిగా ముంచుకొచ్చాయి. రామక్రిష్ణ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి జరిగిందంతా వివరించాడు. రిటర్న్ కంప్లైంట్ కూడా ఇచ్చాడు. దాంతో పోలీసులు రంగంలోకి దిగారు. అన్ని వార్తా పత్రికల్లో, టీవీ ఛానల్స్‌లో శ్రీదేవి మరణం గురించి, సెల్ఫీ గురించి అనేకమైన వార్తాకథనాలు ప్రసారమయ్యాయి. శవం దొరికింది, శవాన్ని పోస్ట్‌మార్టర్ చేయించారు పోలీసులు. యాక్సిడెంటల్ డెత్‌గా కేసుకట్టారు. రామక్రిష్ణ బంధువులు, శ్రీదేవి బంధువులు అందరూ వచ్చేశారు. మోహన్‌క్రిష్ణ అతని స్నేహితులు కలిసి వంశీక్రిష్ణ ఐపియస్ ఆఫీసర్‌కి జరిగిందంతా చెప్పారు. ఇప్పుడు ఏం చేయమంటావని అడిగాడు. వంశీక్రిష్ణ ఐపియస్ సూచన మేరకు శ్రీదేవిని రామక్రిష్ణ నదిలోకి తోసాడని ఆ విధంగా కంప్లైంట్ ఇవ్వమని చెప్పాడు. అదే చేశాడు మోహనక్రిష్ణ. పోలీసులు రామక్రిష్ణని అదుపులోకి తీసుకున్నారు. పత్రికల్లో, ఛానల్స్‌లో భార్యని చంపిన హంతకుడని, కిరాతకుడని, కీచకుడని, ప్రేమ వివాహాలు కొంపదీస్తాయని, ఈ రామక్రిష్ణ గతంలో కూడా ఇలాంటి పనులు చేశాడని ఉన్నవి లేనివి కల్పించి, మీడియా మొత్తం ఎండగట్టింది. ఇక రకరకాల సంఘాల గోల, రామక్రిష్ణని కఠినంగా శిక్షించాలని. దాంతో పై అధికారుల జోక్యం కూడా తప్పలేదు. రామక్రిష్ణకు దాదాపుగా మతిపోయినంత పనైంది. ఓ వైపు ప్రేమించిన శ్రీదేవి పోవటం, ఆ బాధలో ఉంటే ఈ పోలీస్ కేసులు, ఛానల్స్ ద్వారా అపఖ్యాతి ఇవన్నీ మనోవేదనకు దారితీసాయి. మహోన్‌క్రిష్ణ ఇచ్చిన కంప్లైంట్ మేరకు 302 సెక్షన్ కింద మర్డర్‌కేసు రిజిష్టర్ చేశారు పోలీసులు. రామక్రిష్ణకు ఉరిశిక్ష తప్పదని కొన్ని కథనాలు వచ్చాయి. ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల గోల తట్టుకోలేక కేసు విచారణ వేగవంతంగా చేయాలని ఆదేశించింది. రామక్రిష్ణ ఫోటో పేపర్లో పడటం, శ్రీదేవి రామక్రిష్ణ పెళ్ళి ఫోటోలు పేపర్లోనూ, టీవీల్లోనూ చూపించడం జరిగింది. ఇవన్నీ చూట సమన్, సుమలత చాలా షాక్ అయ్యారు. ఎందుకంటే వీళ్ళు టూరింగ్ స్పాట్‌లో ఫోటోలో తీయటం, సెల్ఫీ వీడియో తీసే క్రమంలో శ్రీదేవి నదిలో పడిపోవటం, ఇవన్నీ వీళ్ళు చూశారు, పైన ఉన్న హిల్ కాలనీ నుండి. అవన్నీ సెల్‌ఫోన్‌లో వీడియో తీశారు. ఎప్పుడైతే శ్రీదేవి నదిలోకి పడిపోయిందో సాక్ష్యాలని, రుజువులని మనల్ని కోర్టుచుట్టూ తిప్పుతారు అనే భావనతో, భయంతో సుమన్, సుమలత అక్కడి నుండి వడివడిగా వెళ్ళిపోయారు. ఇవన్నీ చూసినటువంటి సుమన్ ఒక నిర్దోషికి శిక్ష పడకూడదని నిశ్చయించుకున్నాడు. సుమలత కూడా సుమన్ ఉద్దేశ్యాన్ని సమర్థించింది. ఇద్దరూ వెళ్ళి డిజిఐజిని కలిసారు. తాము చూసిందంతా చెప్పి సెల్‌ఫోన్‌లో రికార్డు చేసిన వీడియోను కూడా చూపించారు. అందులో చాలా స్పష్టంగా అన్నివిషయాలు కనబడ్డాయి. రామక్రిష్ణ నూటికనూరుపాళ్ళు నిర్దోషి అని డిజిఐజి నమ్మాడు. పోలీస్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ పెట్టి ఈ వీడియో చూపించాడు. అందరూ ఆశ్చర్యపోయారు. ఈ కేసుని ఇన్వెస్టిగేట్ చేస్తున్న పోలీస్ ఆఫీసర్‌పై డిజిఐజి బాగా కోప్పడ్డాడు. నీలాంటి వాళ్ళ వల్లే డిపార్ట్‌మెంట్‌కి చెడ్డపేరు వస్తుందని వ్యాఖ్యానించాడు. ఎవిడెన్స్‌లు కోర్టుకి ప్రొడ్యూస్ చేసి, కేసు విత్‌డ్రా చేసుకున్నారు పోలీసులు. రామక్రిష్ణకు నడుస్తున్న శని మహర్దశ ఆయుర్భావాన్ని కాపాడింది. ఎందుకంటే ఆయుర్దాయానికి కారణం శని. శని ఆయుష్కారకుడు.

## దిక్కుమాలిన ప్రయాణం

కృష్ణమోహన్ కేంద్రప్రభుత్వ ఉద్యోగి. బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. అతని చదువు, పుట్టుక, వివాహం అన్నీ హైదరాబాద్‌లోనే. తల్లిదండ్రులు హైదరాబాద్‌లోనే ఉంటారు. సంక్రాంతి పండగకు రమ్మని వాళ్ళ చెల్లెలు సుగుణ గట్టిగా చెప్పింది. నాలుగు రోజులు లీవ్ పెట్టకుని హైదరాబాద్ బయలుదేరాడు. హైదరాబాద్‌కు వెళ్ళే బస్సులు కానీ, ట్రైన్‌లు కానీ కిటకిటలాడుతున్నాయి. ఎన్నివిధాలుగా ప్రయత్నించినా ఎక్కడా టికెట్స్ దొరకలేవు. ఇంతలో హైదరాబాద్ టాక్సీ హైదరాబాద్ టాక్సీ అని ఒక డ్రైవర్ అరుస్తున్నాడు. వెంటనే వెళ్ళాడు కృష్ణమోహన్. హైదరాబాద్ వెళ్ళడానికి మూడు వేలు డిమాండ్ చేశాడు డ్రైవర్. ఒక్కటే సీటు ఖాళీ ఉంది. ఆలస్యం చేస్తే అదికూడా పోతుందేమోనని మూడువేలు ఇచ్చి టాక్సీలో కూర్చున్నాడు. అది అంబాసిడర్ కారు. వెనక ముగ్గురు కూర్చున్నారు. ముందర డ్రైవర్ పక్క సీట్లో కృష్ణమోహన్ కూర్చున్నాడు. టాక్సీ స్పీడ్‌గా వెళ్తుంది. బెంగుళూరు నుండి తిరుపతి వచ్చారు. తిరుపతిలో ఇద్దరు దిగారు. ఇక వెనక సీట్లో ఉన్న వ్యక్తి, ముందు సీట్లో ఉన్న తను డ్రైవర్ మినహా ఇంకా ఎవరూ లేరు. తిరుపతి నుండి కడప వచ్చారు. కడపలో ఆ వెనుక కూర్చున్న ప్రయాణికుడు దిగిపోయాడు. డ్రైవర్ ఖాళీ అయిన సీట్లలో వేరే ప్రయాణికులను ఎక్కించుకోకుండా వెళ్తున్నాడు. కృష్ణమోహన్ డ్రైవర్‌ని అడిగాడు, కారు ఖాళీగా ఉంది కదా, ఎవరినైనా ఎక్కించుకోవచ్చు కదా అన్నాడు. దానికి డ్రైవర్ ఏదో సమాధానం చెప్పాడు, కృష్ణమోహన్ ఏమీ మాట్లాడలేదు. కృష్ణమోహన్‌కి మెల్లిగా నిద్ర ప్రారంభమైంది. డ్రైవర్ మధ్యలో దాబా దగ్గర దిగి టీ తాగాడు, కృష్ణమోహన్ ఇంకా నిద్రలోనే ఉన్నాడు. ట్యాక్సీ కర్నూలు వరకు వచ్చింది. చెక్‌పోస్ట్ దగ్గర కారుని ఆపారు. ఆ చెక్‌పోస్ట్ దాటుకుని హైదరాబాద్ నగర శివారులోకి ట్యాక్సీ వచ్చింది. సుమారుగా యాభైమంది పోలీసులు ట్యాక్సీని రౌండప్ చేశారు. ఈ హడావిడికి కృష్ణమోహన్ నిద్రలేచాడు. కారు అంతా సోదా చేశారు. డిక్కీలో రెండు సూట్‌కేసుల్లో డ్రగ్స్ పొట్లాలు కనబడ్డాయి. పోలీసులు విచారించారు. ట్యాక్సీ ఎక్కడి నుండి వస్తుంది, ఈ ట్యాక్సీ ఎవరిది ? డిక్కీలో ఉన్న సరుకు ఎవరిది ?. డ్రైవర్ ఒక్కటే చెప్పాడు, నేను కేవలం ట్యాక్సీ డ్రైవర్‌ని హైదరాబాద్‌కి బాడుగ కోసం వచ్చాను. కారుకి సంబంధించిన కాగితాలన్నీ చూపించాడు. డ్రైవింగ్ లైసెన్స్ చూపించాడు. మరి

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

డిక్కీలో ఉన్న డ్రగ్స్ మాటేమిటి ? దానికి డ్రైవర్ ఒక్కటే చెప్పాడు వాటికి నాకు ఏ సంబంధం లేదు. ట్యాక్సీలో కూర్చున్న ఆయనవే ఆ సూట్‌కేసులు, డ్రగ్స్, నేను కేవలం డ్రైవర్‌ని మాత్రమే. దాంతో పోలీస్ అధికారులు డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తిగా కృష్ణమోహన్‌ని భావించి రకరకాల ప్రశ్నలతో వేధించారు. కృష్ణమోహన్ చెప్పిన విషయాలేవీ వాళ్ళు పట్టించుకోలేదు. పోలీస్ ఆఫీసర్స్ కృష్ణమోహన్‌ని అరెస్ట్ చేసి కోర్టుముందు హాజరుపరిచారు. కోర్టు పద్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. ఇవన్నీ పత్రికల్లోనూ, టీవీల్లోనూ రావడంతో కృష్ణమోహన్‌కి చాలా చెడ్డపేరు వచ్చింది. కోర్టులో కేసుని గట్టిగా ఎదుర్కోడానికి పెద్ద లాయర్‌ని కృష్ణమోహన్ తరఫున బంధువులు ఏర్పాటు చేశారు. కృష్ణమోహన్ జాతకంలో నీచస్థితిలో ఉన్న రవి ఉపగ్రహం ధూమ్రకేతు ఈ రకమైనటువంటి పరిస్థితికి కారణమయ్యారు.

## నత్కీరుడు

అనగనగా ఒక పాండ్యరాజు. కవి పండితపోషకుడు. ఆయన కొలువులో ఒక శంఖఫలకం ఉంది. పుష్పకవిమానం లాంటిది. అర్హుడైన కవి వస్తే ఎదిగి జాగా ఇస్తుంది. ఆ శంఖఫలకం మీద కూర్చోవడం అనే గౌరవం పొందిన ఒకానొక కవీశ్వరుడున్నాడు, అతనే నత్కీరుడు. ప్రతిదినం ఎవరో ఒకరు రావడం, కవిత్వం వినిపించడం నత్కీరాది కవీశ్వరులు తర్కించి నిగ్గు తేల్చడం, అర్హుడైతే రాజసత్కారం, అనర్హుడైతే వెనుదిరిగిపోవడం, ఇది ఆ కొలువులో జరుగుతూ ఉండే కథ. ఆ రాజ్యంలో ఒకసారి కరువొచ్చింది. ఆ ఊళ్ళో ఒక శివాలయం, అందులో ఒక అర్చకుడు, కరువు తట్టుకోలేక గుడి విడిచి, ఊరు విడిచి వెళ్ళిపోదాం అనుకుంటుండగా శివుడు ప్రత్యక్షమయ్యాడు. ఒక పద్యం అల్లి పూజారికిచ్చి, "దీన్ని రాజు గారివద్దకు తీసుకెళ్ళు, ఆయన నీకు వెయ్యి మాడలిస్తాడు, నీ కరువు తీరుతుంది" అన్నాడు.

పూజారి అలాగే రాజుకొలువుకి వెళ్ళి శివుడిచ్చిన పద్యం చదివాడు.

"సిందుర రాజ గమనాథమ్మిల్ల బంధంబు సహజ గంధంబు" అనేది ఆ పద్యానికి భావం. సిందురం అంటే ఏనుగు. గజరాజ గమనం కలిగిన ఆ స్త్రీ జుట్టుముడి (ధమ్మిల్ల బంధం) సహజ సువాసనతో అలారారుతోంది అని కవితా సారాంశం. పూజారి కొలువులో నత్కీరుడు ఉన్నాడు. ఆయన అభ్యంతరం చెప్పాడు. జడకి సహజ గంధం ఉంటుంది అని వర్ణిస్తే లోకం నవ్వదా ? అన్నాడు.

తప్పిది, చెప్పరాదు, కవితా సమయంబున కొప్పుగాదు, నీ
విప్పగిదిన్ రచింప దగునే" యనవిప్రుఋ చిన్నవోయి "నా
కప్పరమేశ్వరుండు వసుధాథిపుపై రచియించి యిచ్చినా,
డొప్పును దప్పు నేనెఘుర నుత్తములార ।" యటంచు గ్రమ్మఱన్

ఓ విప్రకుమార ! ఇది తప్పు, ఇలా చెప్పరాదు. కవితా పద్ధతులకి కవిసమయానికీ ఇది ఒప్పదు. (ఒప్పుకాదు). నువ్వు ఈ పద్ధతిలో (ఈ పగిదిన్) రచించడం తగునా ?" అని గద్దించేసరికి ఆ పూజారి చిన్నబోయి "ఓ ఉత్తములారా ! ఈ పద్యాన్ని నాకు ఆ పరమేశ్వరుడు ఇచ్చాడు. ఇందులోని లప్పు తప్పు నాకు తెలియవు" అని వెనుతిరిగిపోయాడు. శివాలయానికి వచ్చి శివుడితో విషయమంతా చెప్పాడు.

తన భక్తుడికి జరిగిన అవమానాన్ని శివుడు తీర్చాలనుకున్నాడు. మానవరూపంలో ఆ పూజారిని వెంటబెట్టుకుని రాజసభకి వచ్చి అంటున్నాడు.

ఈ రాజన్యుని మీద నే గవిత సాహిత్య స్ఫురన్మాధురీ
చారు ప్రౌఢిమ జెప్పి పంప, విని, మాత్సర్యంబు వాటించి, న
త్కీరుండూరకెతప్పు పట్టెనట - ఏదీ ! లక్షణంబో యలం
కారంబో, పదబంధమో, రసమొ ? చక్కంజెప్పుడీ తప్పునన్.

ఈ రాజుగారిమీద నేను కవిత చెప్పాను. సాహిత్య సంబంధమైన ప్రకాశించే మాధుర్యంతో అందమైన (చారు) ప్రౌడిమతో చెప్పి పంపించాను. అది విని మాత్సర్యం వహించి (పాటించి) నత్కీరుడట, ఎవడో ! ఊరికే తప్పు పట్టాడట ! ఏదీ చెప్పండి, నా కవితలో చందోవ్యాకరణ లక్షణం తప్పిందా ? అలంకారంలో దోషం ఉందా ? సమాసంలో (పదబంధం) పొరపాటు జరిగిందా ? రసంలో ఔచిత్యం దెబ్బతిన్నదా ? దేనికి సంబంధించి ఏది తప్పిందో (తప్పినన్) చక్కగా (వెంటనే - నేరుగా) చెప్పండి అని శివుడు నిలదీసాడు.

నత్కీరుడు మునపటిలాగే 'కేశపాశాలకి సహజ గంధం ఎక్కడినుంచి వస్తుంది. ఇది లోక విరుద్ధం, కవి సమయ విరుద్ధం" పొమ్మన్నాడు.

అప్పుడు శివుడు 'పార్వతీదేవి పొడవైన కేశబంధం సహజ గంధంతోనే ఉంటుంది. కాబట్టి నేను రాసినది సరియే' అన్నాడు.

నత్కీరుడు 'ఆ సంగతి మాకేమి తెలుసు ? ఈ లోకంలో ఉండే కాంతలకు అది వర్తించదు' అని బదులు పలికాడు. 'లూలా మాలపు మాటలు చాలు' అన్నాడు (అంటే అర్థంపర్థంలేని మాటలు, నువ్వు అదేదో చూసి వచ్చినట్లు మాట్లాడుతున్నవేమిటి, వెళ్ళు ! అనే వెక్కిరింత.

అప్పుడు శివుడు తన నిజరూపం చూపించాడు. అయినా సరే నత్కీరుడు అవినయంగా మాట్లాడాడు.

తల చుట్టువాఱ గన్నులు
గలిగిన బద్యంబు దప్పు గాదన వశమే
వలదిచ్చుట నీ మాయా
విలసనములు పనికిరావు విడువు' మటన్నన్.

నీకు నుదుటి మీదనే కాదు తలచుట్టూరా కన్నులు ఉన్నా సరే, వాటిని కూడా చూపించినా సరే, నువ్వు రాసిన ఈ పద్యాన్ని తప్పు కాదు అనడం ఎవడి వల్లా కాదు. తప్పు తప్పే. అంచేత - వద్దు, నీ మాయా విలాసాలు, గారడీ ప్రదర్శనలూ, ఇక్కడ పనికిరావు, చూపించకు, వాటిని వదిలేసెయ్ అన్నాడు.

వెంటనే శివుడు శపించాడు. నత్కీరుడి మారు సమాధానానికి (ప్రతిభాషలన్) కోపం వచ్చి శపించాడు. నత్కీరుడి ప్రతిపాదనతో దోషం లేదు కానీ, ప్రతిభాషణలో దోషం ఉంది. అహంకారం ఉంది. సామాన్యుల అహంకారం వల్ల సమాజానికి కీడు అట్టే ఉండదు. కానీ నత్కీరుడిలాంటి మహోన్నతులకు ఇంత అహంకారం

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

ఉంటే లోకానికి కీడు కూడా మహోద్భుతంగానే ఉంటుంది. అందుకని కాబోలు తీవ్రమైన శాపమే ఇచ్చాడు. కుష్ఠువ్యాధితో తపింతువుగాక అనేసాడు.

ఇప్పటికి నత్కీరుడి కళ్ళు తెరుచుకున్నాయి. అహంకారపు పొరలు, మోహపు తెరలు విడిపోయాయి, అపరిమితంగా భయపడిపోయాడు.

ఓ స్వామీ ! ద్రోహం చేసాను క్షమించు, ఓ కృపాధామా (దయాలవాలా) శాపవిమోచన మార్గం ఏమిటో (శాపాంతంబు) తెలుపుమా నాకు – అంటూ పాదపద్మాల మీదపడ్డాడు.

శివుడు భోళా శంకరుడు. భక్తరక్షణకు కల్పవృక్షం (మందారం). వెంటనే శాంతించాడు. కైలాసాన్ని దర్శించినట్లయితే నీ కుష్ఠురోగం మానిపోతుంది. అదే శాప విమోచన. బయలుదేరు అన్నాడు. పాపం నత్కీరుడు హృదయంలో పరితపించాడు.

ఈశ్వరనివాసమైన కైలాసాన్ని ఎలా వెళ్ళి చూడటం ! ఎప్పుడూ ఎవ్వరూ వెళ్ళింది కాదు. చూసింది కాదు. కాకపోతే విన్నాం. ఉత్తర దిక్కున ఉంది అనీ, అదే శివుడికి ఆవాసమూ అనీ, పెద్దలు చెప్పగా విన్నదే కానీ, కన్నది కాదు. ఓ సదాశివా ! (ఎల్లవేళలా శుభప్రదుడా) ఏమి చెయ్యను స్వామీ ! దారిలో ఎదురయ్యే అడవులూ, కూరమృగాలూ, రాక్షసులూ, మధ్యలో జనులు ఉండని (జనహీన) ప్రదేశాలెన్నో ! దగ్గరవుతున్న కొద్దీ పెనుమంచు వానలూ, కాళ్ళకి గాయలు చేసే రాళ్ళూ రప్పలూ ఆ దారుల్లో ప్రయాణం చెయ్యడం శక్యమా ! ఎలాగ, స్వామీ.

తన చింతాక్రాంతమైన ఆలోచనా పరంపరలు అనే వర్షధారల్ని చాలించుకుని (ఉడిగి), నత్కీరుడు అనే మేఘుడు ఉత్తర దిశకు నడిచాడు. ఇక దక్షిణ దిక్కున నత్కీరుడు లేడు. వర్షాకాలం వెళ్ళిపోయి శరత్కాలం వస్తే ఎంత తెరిపిగా ఉంటుందో – అంత తెరిపిగా ఉంది దక్షిణ దేశం. దక్షిణ దిక్కున ఉన్న కవుల ముఖ పద్మాలు సంతోషంతో వికసించాయట. శరదృతువులో పంకజాలు వికాసం పొందినంత ఆనందం దక్షిణాపథ కవుల ముఖాల్లో కనబడుతోంది. నత్కీరుడు వెళ్ళిపోయాడంటే – పీడ విరగడయ్యిందిరా, భగవంతుడా అని తక్కిన కవులంతా సంతోషిచారని. ఇది ఆ కవుల మాత్సర్యాన్ని తెలియజేయడం కన్నా నత్కీరుడి అహంకారాన్ని దౌష్ట్యాన్నీ తెలియజెబుతుంది. వాళ్ళని అంతగా ఏడిపించుకుతిన్నాడన్నమాట. ఇది నత్కీరుడి సహజ లక్షణమన్నమాట. అదే దూకుడు శివుడిమీదా చూపించాడు. ఫలితం అనుభవించాడు. నానాకష్టాలు పడి వెళుతోంటే, కుమారస్వామి ప్రత్యక్షమై "శివుడు కైలాసం చూడమన్నాడే కానీ ఉత్తర దిశా కైలాసం అనలేదు కదా. అంచేత దక్షిణ కైలాసం చూచినా చాలు, కుష్ఠురోగం మానిపోతుంది అని చెబుతాడు. శ్రీకాళహస్తి దక్షిణ కైలాసం. దానిని సందర్శించి నత్కీరుడు శాపవిముక్తుడయ్యాడు. శివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. అప్పటికి నత్కీరుడి అహంకారం పటాపంచలు అయ్యింది. అప్పుడు శ్రీకాళహస్తిపుర దైవం సంతోషించి ఆ కవికి సాయుజ్యం అనుగ్రహించాడు.

## దేవుళ్ళను మార్చుట – రోజుకో దేవుడు

మంత్రకారకుడు రాహువు – మంత్రసిద్ధి కారకుడు కేతువు. వీరి స్థితి బాగా ఉన్నప్పుడే పూజా సాఫల్యం, మంత్రసిద్ధి లభిస్తుందని ముఖ్యంగా గ్రహించవలసినది.

**పిసినారి పూజలు :–**

ఇంటినిండా దేవుళ్ళ ఫోటోలు వుండడంతో చూడగానే మహాభక్తులని ఎవరైనా ఇట్టే గ్రహించగలుగుతారు. అనేక క్షేత్రాల దర్శించి అక్కడి విశేషాలు, క్షేత్ర మహిమలను అందరికీ వివరిస్తుంటారు. ఆ విధంగా పుణ్యక్షేత్రాలను చూసి తరించే అదృష్టం కలగనందుకు కొందరు బాధపడతారు. మంత్ర తంత్రాలను వేదవేదాంగాలను గురించి, మహాభారతంలోని అంశాలను గురించి, రకరకాల పుణ్యక్షేత్రాల గురించి పక్కవాళ్ళకు వివరిస్తూ, జ్ఞానసంపన్నులుగా భక్తుల వద్ద ప్రఖ్యాతి చెందుతూ ఆనందంగా కాలక్షేపం చేస్తారు. వీరికి పిసినారి తనం అధికంగా వుంటుంది. దానగుణం వుండదు. కొందరికైతే అసలు పిల్లలు కూడా ఉండరు. జ్ఞానసంపద మాత్రం సమృద్ధిగా ఉంటుంది. ఇన్నిలక్షణాలు ఉన్నా దానం చేయరు. వీళ్ళ చేతులలో దెబ్బలు, తిట్లు తినని యాచకులు వుండరు. జాతకంలో ఇదోరకమైన ప్రారబ్ధ కర్మ. ఆ కాస్త దానం, ధర్మం చేస్తే పూజా సాఫల్యం కలుగుతుంది కదా ! కొంతమంది అద్భుతమైన మంత్ర పఠనంతో దేవతలను ఆవాహన మంత్రాలతో ఆహ్వానించి సుధీర్ఘమైన పూజా కార్యక్రమాన్ని చేస్తారు. అంతా చేసి చివరకు మహానివేదన మాత్రం పెట్టరు. షోడశోపచారార్థం ధవళాక్షతాన్ సమర్పయామి అని అక్షింతలు చల్లి పంచదార నివేదన పెడతారు. మంత్ర, పూజా సాఫల్యానికి కేతువు విఘ్నం కలిగిస్తున్నాడని వీరు తెలుసుకోలేరు.


దేవాలయాలలో వేలాది రూపాయలు విరాళం ఇచ్చి అపర దానకర్ణులనిపించుకున్న వారున్నారు. వీళ్ళు అతిథులుగాని, బంధువులుగాని, స్నేహితులు గాని వస్తే అన్నం మాత్రం పెట్టరు. వీళ్ళ ఇంటికి వచ్చిన వారు భోజనానికి పిలుస్తారు అని ఎదురుచూసి నీరసం వచ్చి చివరకు దగ్గరలో ఉన్న హోటల్‌లో భోజనం చేయాల్సిందే. పిల్లలు లేని భార్యాభర్తల్ని కొందర్ని పరిశీలిస్తే ఇద్దరి మనస్తత్వాలు లకటిగా ఉన్నవాళ్ళు తటస్థిస్తారు. భర్త మనస్తత్వం కాస్త ఉదారంగా ఉంటే భార్య మనస్తత్వం అందుకు విరుద్ధంగా ఉంటుంది. కానీ ఈ కేతుగ్రహ లక్షణ జాతకులలో భార్యాభర్తల మనస్తత్వం ఇద్దరిదీ "ఒకేలా" ఉంటుంది. వాళ్ళు కోటీశ్వరులయినప్పటికీ పిల్లికి బిచ్చం పెట్టరు. అతిథి, అభాగ్యులను, యచాకులను తరిమి కొట్టడంలో భార్యాభర్తలిద్దరూ పోటీ పడుతుంటారు. ఇది కర్మ పరిపక్వానికి "కేతువు" కలిగించే విఘ్నాలలో కొన్ని సంఘటనలు ఉదాహరణలు.

**సుమంగళి పసుపు**

ఇది స్వచ్ఛమైన పసుపు. దీన్ని అన్ని శుభకార్యాలకు వినియోగించవచ్చు. నిత్యం వాడుకోవచ్చు. డూప్లికేట్ వస్తువులు ఆధ్యాత్మికరంగంలో ఒక అపశృతి. నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన, శుభప్రదమైన పసుపు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సుమంగళి పసుపును మీకు అందిస్తున్నాము. **దీనిని ఆహార పదార్థాలలో ఉపయోగించరాదు.**

## గో - పూజ

మనం చేస్తున్నటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజలు, పునస్కారాలు, దానధర్మాలు మంచి ఫలితాలను ఇస్తాయి. గోపూజ చాలా విశిష్టమైనది. సర్వదేవతలకు పూజచేసిన ఫలితం గోపూజ చేయడం వలన వస్తుంది. అనేక జన్మలుగా మనం తెలిసీతెలియక చేసిన పాపాలు కూడా గోపూజ చేయడం వల్ల తొలగిపోతాయి. ప్రతిరోజూ గోశాలకు వెళ్ళి, గోవుచుట్టూ ప్రదిక్షణలు చేసి, సుమంగళీ పసుపుతో, నాగబంధం అనే విశిష్టమైన కుంకుమతో గోవుకు అలంకరించాలి. తదుపరి దాన నివేదనగా సమర్పించాలి. అది గడ్డి కావచ్చు, గరిక కావచ్చు, అరటిపండ్లు, ఉలవలు, తవుడు ఏదైనా గోవుకు ఆహారంగా సమర్పించాలి. అదేవిధంగా ఇవి చేయడానికి కుదరని వాళ్ళు ఇంట్లోనే గోపూజ చేసుకోవచ్చు. చిన్న గో-విగ్రహం, కొంచెం లోతుగా ఉండే పల్లెంలో ఈ గో విగ్రహాన్ని ఉంచి నమస్కరించి సమంగళి పసుపుతో,నాగబంధం అనే కుంకుమతో అలంకరించాలి. తదుపరి సుమంగళీ పసుపు జలాలతో అభిషేకం చేయాలి. దీనికి మంత్రాలేవీ చదవనక్కర్లేదు. లక్ష్మీప్రమిదలలో లక్ష్మీతామర వత్తులతో కానీ లేక మామూలు వత్తులతో కానీ దీపారాధన చేయాలి. ఈ లక్ష్మీప్రమిదలు ఆవుపేడతో సుమంగళి పసుపుతో తయారు చేయబడినవి. మామూలు ప్రమిదలలో దీపారాధన చేస్తే వచ్చే ఫలితానికి లక్ష్మీప్రమిదలలో చేసేటువంటి దీపారాధనకు లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. అభిషేకం చేసిన తదుపరి ఒక అరటిపండు కానీ పటికబెల్లం కానీ ఒక ఖర్జూర పండు కానీ నివేదనగా పెట్టాలి. గోవుని అలంకరించే సమయంలో తులసీదళాలు, మారేడు దళాలు ఉపయోగించవచ్చు. దీనివల్ల మరింత యోగం కలుగుతుంది. తులసీదళాలు, మారేడు దళాలు దొరకని పక్షంలో సిద్ధగంధాన్ని ఉపయోగించాలి. తదుపరి సుమంగళి పసుపుజలాలతో చేసిన అభిషేక తీర్థాన్ని స్వీకరించాలి. శక్తి ఉన్నవాళ్ళు కొబ్బరినీళ్ళతో అభిషేకం చేయడం మంచిది. పూజానంతరం మిగిలిపోయినటువంటి తీర్థాన్ని ఎవరూ తొక్కనిచోట పోయాలి. తులసీకోటలో పోస్తే మరింత మంచి ఫలితం. ఈ విధంగా నలభై ఒక్కరోజులు కానీ, 21 రోజులు కానీ చేయాలి. కనీసం ఎనిమిది శుక్రవారాలు ఈ గోపూజ చేయటం వల్ల అనేకరకాలుగా కాలం కలిసొస్తుంది. లక్ష్మీప్రమిదలను ఉపయోగించేటప్పుడు వాటిని నీళ్ళలో ఒక్క నిమిషం ఉంచి తదుపరి అందులో దీపారాధన చేయాలి. సుగందసిద్ధగంధాక్షితలతో గోపూజ చేయటం వల్ల ఏదో ఒక రంగంలో అధికార ప్రాప్తి లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. గోపూజ మహత్తరమైన ఫలితాలకు దారితీస్తుంది, అందులో ఎటువంటి సందేహం లేదు.



॥ సర్వదేవతానుగ్రహ ప్రాప్తిరస్తు ॥

॥ అష్టైశ్వర్య ప్రాప్తిరస్తు ॥

## విశిష్ట కార్తీక మాసం

కార్తీకమాసం ఎంతో పవిత్రమైనటువంటిది. దీనికి హరిహర మాసమని పేరు. ఈ మాసమున చేసే విష్ణు పూజ, శివ పూజలు రెండూ విశేష ఫలదాయకాలు కావడమే ఇందుకు కారణం. ఈ మాసమునకు కార్తీక దామోదరుడు అధిష్ఠాన దేవత. ఈ మాసములో చేసే స్నానం, పూజ, దీపారాధన, తులసీ పూజ, విశేషించి ఉసిరిక చెట్టుకు చేసే ప్రదక్షిణలు మంచి ఫలితాలను సంప్రాప్తింప చేస్తాయి. కార్తీక మాసం నెలపొడవునా.. చన్నీటి స్నానం చేయడం వలన గ్రహ పీడలు తొలగుతాయి. ఈ నెల పొడవునా దైవ సన్నిధిలో దీపారాధన చేయడం వలన ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుంది. ఉసిరిక చెట్టుకు ప్రదక్షిణలు చేయడం వలన విష్ణుప్రీతి కలుగుతుంది. ఉదయం నుండీ సాయంత్రం వరకు ఉపవసించి శివార్చన చేసి భోజనం చేసే పద్ధతిని నక్త వ్రతమంటారు. ఈ నక్త వ్రతమును ఈ మాసమున శైవులు (శివభక్తులు) విశేషంగా ఆచరిస్తారు. ఈ మాసమున గంగాది తీర్థములలో స్నానం చేయడం, తీర్థ యాత్రలు చేయడం మహత్తర కార్యాలు. అన్నదానానికి ప్రాశస్త్యం కలిగినటువంటి మాసంగా కూడా చెప్పవచ్చును. ఈ నెలపొడవునా గోపూజ చేయడం వలన ఐశ్వర్య సంవృద్ధి కలుగుతుంది. ఈ మాసమున శివపార్వతీ కళ్యాణం చేయించడం ఎంతో పుణ్య ఫలదాయకం. అష్టమూలికా తైలం, ఓం నమ:శివాయ వత్తులు, కార్తీకదీపం, మహాతీర్థం పొడి, రాజతాంబూలం మొదలగునవి ఎంతో విశిష్టమైనవి.

## పంచమహా పాతకములు అంటే ఏమిటి ?

1. బంగారం దొంగలించడం, 2. సురాపానం, 3. బ్రహ్మహత్య, 4. గురుపత్నితో సంగమం, 5. ఈ పాపాలు చేసిన వారితో మైత్రి అనేవి పంచమహాపాతకాలు. మరొక విధానసురించి 1. బ్రహ్మహత్య, 2.భ్రూణహత్య, 3. బాలహత్య, 4. గోహత్య, 5. స్త్రీ హత్య అనేవి పంచమహాపాతకాలుగా పరిగణింప బడుతున్నాయి.

## ప్రసాదం అంటే ఏమిటి ? ప్రసాదాన్ని విక్రయించడం ధర్మమా ?

ప్రసాదం అంటే అనుగ్రహం అని అర్థం.దేవాలయాలలో దేవునికి నివేదించిన భోజ్యపదార్థాలను గూడా భక్తులకిచ్చేటప్పుడు ప్రసాదం అంటారు. సాధారణ పరిస్థితులలో అయితే ప్రసాదాలను విక్రయించడం తగదు. కాని అసాధారణ పరిస్థితులలో ధర్మాధర్మాలు కొంత మార్పుకులోను కాక తప్పదు. వేలు, లక్షల సంఖ్యలో భక్తులు గుడికివచ్చి ప్రసాదం కావాలని అదికూడా తమ బంధుమిత్రులకు పంచడానికి సైతం సరిపడేటట్లు ఎక్కువ పరిమాణంలో కావాలనీ కోరుకునేటప్పుడు, కోట్లు వెచ్చించి ఉచితంగా ప్రసాదం పంచడం సాధ్యం కానిపని. అట్టి పరిస్థితులలో భక్తుల కోరిక మేరకు చేసే ప్రసాద విక్రయం ధర్మమనే భావించాలి.

Mulugu.com శ్రీమతి ములుగు శివజ్యోతి గారి (ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి) అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 84669 32223/2224/2225, 77318 81113, 90141 26121 Mulugu.com
For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి

**ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి గారి**

ఆశ్రమంలో హోమాలు, యజ్ఞాలు,

పారాయణలు, గ్రహశాంతులు, నవగ్రహజపాలు,

అన్నిరకాల పాశుపత హోమాలు,బాలారిష్ట శాంతులు నిర్వహించబడును.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు యథావిధిగా జరుగుతాయి. సమస్యలు ఉన్నవారు జాతకాలతో సంప్రదించండి.



**84669 32223/4/5, 77318 81113, 90141 26121**


## కౌముది

ఇది మహావిష్ణువు చేతిలో ఉన్న గద మాదిరి ఉంటుంది. వైష్ణవాగమన పద్ధతిలో సుదర్శన హోమం చేసి, సంప్రోతాజ్యం చేసి, ఈ కౌముదిని తయారు చేస్తారు. ఇది దీనిని మెడలో ధరించడం వల్ల వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వైవాహిక సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాల విషయంలో "కౌముది"ని ధరించడం వల్ల అలాంటి దోషాలు పోయి, వివాహం జరుగుతుంది. వైవాహిక జీవితంలో ఉన్నటువంటి ఇబ్బందులు నశించిపోతాయి. అన్యోన్య దాంపత్యం ఏర్పడుతుంది. మొత్తం మీద దీనిని ధరించడం వల్ల వైవాహిక విద్యాసంబంధిత, ఉద్యోగ సంబంధిత విషయాలు అద్భుతంగా సానుకూలపడతాయి. వంశం అభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్య, ఆర్థికస్థితిగతులు మొదలైనవన్నీ లాభిస్తాయి.

## రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం/రూపు

ఎనిమిది దిక్కుల నుండి వచ్చే నరఘోషను నివారించి, ఆర్థిక, ఉద్యోగ, ఆరోగ్య విషయాలలో మేలు కలుగజేస్తుంది. అన్యోన్య దాంపత్యంతో కూడిన సుఖసంతోషాలను ఈ కంకణం ద్వారా సంప్రాప్తమవుతాయి. సమస్తమైనటువంటి సవ్య, అపసవ్య కాలసర్పదోషములు అనువంశిక సర్పదోషము, మొత్తం 12 రకాల కాలసర్పదోషాల నుండి నుండి విముక్తి కావటం జరుగుతుంది. విద్యా విదేశీసంబంధమైన వ్యవహారాలలో, వైద్యవిద్య, సాంకేతిక విద్యలో మీకు ఎదురయ్యే ఆటంకాలను తొలిగించి విజయవంతమైన బాటలో నడిపిస్తుంది. ఇది ధరించిన ప్రతి ఒక్కరిని ఇది మహాకవచం లాగా కాపాడుతుంది. ఇది ధరించడం చాలామంచిది. వివరాలకు సంప్రదించండి – శ్రీ శైవపీఠం, అడ్రస్ 4/760, డి.వి. స్ట్రీట్, శ్రీకాళహస్తి, పిన్ 517644, సెల్ – 94945 43443, కె. కుమారస్వామి. 9440927795

శంభోమహాదేవ

## స్త్రీ ధనాన్ని ఆశించరాదు.... ఎందుకనీ?

పరుల ధనాన్ని ఆశించటం మహాపాపం. స్త్రీ ధనాన్ని అపహరిస్తే ఆ పాపం మామూలు పాపం కన్నా పదిరెట్లు ఎక్కువ అగును. స్త్రీలు మగవారివలె భోగులు కాదు. వారి ధనాన్ని సంతానం కోసమూ, కుటుంబం కోసమూ, దైవకార్యాల కోసమే ఖర్చు చేస్తారు. అట్టి ధనాన్ని అపహరించటమూ, ఋణం తీసుకొని తిరిగి ఇవ్వకపోవడం పాపాలన్నింటిలో కెల్లా మహాపాపము.

## పిల్లలు పుట్టని వారిని రావిచెట్టుకు ఎందుకు ప్రదక్షిణలు చేయమంటారు?

పిల్లలు కలగనివారిని రావిచెట్టుకు ప్రదక్షిణలూ, తీర్థయాత్రలూ చెయ్యమంటారు. తీర్థయాత్రలు చెయ్యటం ద్వారా అలసిపోతారు. దానికి తోడు ప్రశాంతత లభిస్తుంది. మానవ సహజమైన ఆర్థిక బాధలూ, వ్యాపార వ్యవహారాల గూర్చి పెద్దగా పట్టించుకోకపోవటం వల్ల మనసు తేలికపడుతుంది. తర్వాత ఇద్దరూ ఎక్కువసార్లు ఏకమవ్వడం వల్ల సంతానం కలిగే అవకాశం ఎక్కువ. అలాగే రావిచెట్టుకు ప్రదక్షిణలు చెయ్యటం ద్వారా సంతానం కలగకపోవడానికి కారణమైన దోషాలని రావిచెట్టు గాలి తొలగిస్తుంది.

## సహపంక్తి భోజనాలందు అందరూ ఒకేసారి లేవాలని ఎందుకు చెబుతారు?

సహపంక్తి భోజనానికి కూర్చున్న అందరివీ ఒకే జీవన ప్రమాణములు అయి ఉండవు. మంచీ, చెడు అలవాట్లతో రకరకాల వాళ్ళు ఉంటారు. వారి వారి శరీరాల్లో విద్యుత్ వారివారి శరీరపు శక్తి ప్రకారం పనిచేస్తుంది. సహపంక్తిలో కూర్చున్నప్పుడు దాదాపు శరీరపు భాగాల విద్యుత్ నియంత్రణ ఒకే రకంగా ఉంటుంది. శక్తిహీనుడైన వ్యక్తి ముందుగా లేచాడనుకుందాం. అతడు శక్తిహీనుడైతే మిగతావారి శక్తి ఎంతో కొంత లాగేసుకుంటాడు. అయినా ఆహారమూ, నిద్రా, సంభోగము మూడింటికి అడ్డు అవసరం.

## వివాహ వేడుకల్లో స్నాతకము ఎందుకు చేస్తారు?

దీనినే సమావర్తనము అనికూడా అంటారు. బ్రహ్మచర్య కాలంలో ధర్మవిధులను సకాలంలో చేయకుండా అనగా, భోజన విధులూ, స్నానమూ, జందెము ధరించకపోవుటా, ఇత్యాది వాటితో పాటు జూదమూ, మద్యమూ, పరస్త్రీతో సంభాషణలూ, అసభ్య గీతాలను వినుటా, ఇటువంటి ఎన్నోవాటి ద్వారా దోషములు కలుగుతాయి. అట్టివన్నీ పోవడానికి చేసేదే స్నాతకము. తెలిసీ తెలియక చేసిన అన్నిదోషములూ ఈ స్నాతకము ద్వారా సమసిపోతాయి.



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro